## సాధారణ సర్వ సభ్య సమావేశపు నోటీసు

విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశము, ఎజెండాలో పొందుపరచిన అంశములను చర్చించుటకుగాను ది: 27-10-2005 గురువారము ఉదయము గం.10.30ని॥లకు విజయవాడ నగరపాలక సంస్థ సభా హాలు నందు జరుగును. కావున సభ్యులందరు హాజరు కాగోరుచున్నాను.

నగరపాలక సంస్థ కార్యాలయము, సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ, తేది:19-10-2005. విజయవాడ నగరపాలక సంస్థ.

ఎ జెం డా

1/74 - విజయవాడ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని 122వ సెక్షన్ ననుసరించి వార్డు మెంబర్లచే వేయబడిన ప్రశ్నలు

2/75 - పే-రివిజన్ కమీషన్ సిఫార్సులను అనుసరించి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వము వారిచే మంజూరు చేయబడిన రివైజ్డ్ పే-స్కేల్సు, డియర్‌నెస్ అలవెన్సు, సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సులకు సంబంధించిన ఈ క్రింది ప్రభుత్వ ఉత్తర్వులను కౌన్సిల్ వారికి ఆమోదము కొరకు ఉంచడమైనది.

1) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారిచే వారి జి.ఓ.(పి) నెం.213, ది.27-08-2005 నందు వేతనముల స్కేళ్ళు 1-7-2003 నుండి రివైజ్ చేసినారు. ది.1-4-2005 నుండి 'మానిటరీ బెనిఫిట్' మంజూరుచేస్తూ ది.1-4-2005 నుండి ది.31-7-2005 వరకు చెల్లించవలసిన బకాయిలు ఉద్యోగి పి.యఫ్.అక్కౌంటు నందు జమచేయవలెననియూ, ది.1-8-2005 నుండి నగదు రూపేణా చెల్లించ వలయునని ఉత్తర్వులు జారీ చేసినారు.

2) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంట్ వారిచే జి.ఓ.(పి) నెం.214, ది.30-8-2005 నందు ది.1-1-2005 నుండి 7.536% కరువు భత్యము మంజూరు చేసినారు. ది.1-4-2005 నుండి మానిటరీ బెనిఫిట్ మంజూరు చేస్తూ ది.1-4-2005 నుండి ది.31-7-2005 వరకు చెల్లించవలసిన బకాయిలు ఉద్యోగి పి.యఫ్.అక్కౌంటు నందు జమ చేయవలెననియూ, ది.1-8-2005 నుండి నగదు రూపేణా చెల్లించవలయునని ఉత్తర్వులు జారీ చేసినారు.

3) ఫైనాన్స్ అండ్ ప్లానింగ్ డిపార్టుమెంటు వారిచే వారి జి.ఓ.(పి) నెం.215, ది.30-8-2005 నందు సిటీ కాంపెన్‌సేటరీ అలవెన్సును ది.1-07-2003 నుండి రివైజ్ చేసినారు. ది.1-4-2005 నుండి మానిటరీ బెనిఫిట్ మంజూరు చేస్తూ ది.1-4-2005 నుండి ది.31-7-2005 వరకు చెల్లించవలసిన బకాయిలు ఉద్యోగి పి.యఫ్. అకౌంటు నందు జమచేయవలెననియూ, ది.1-8-2005 నుండి నగదు రూపేణా చెల్లించవలయునని ఉత్తర్వులు జారీ చేసినారు.

పై ప్రభుత్వ ఉత్తుర్వులను అమలు పరచుటకుగానూ మరియు ఆమోదము కొరకు కౌన్సిల్ వారి ముందుంచిన ఆఫీసు సూచనను చదవడమైనది. (ఆర్.సి.సి1-47020/2005).

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

3/76 - విజయవాడ నగరపాలక సంస్థలో హెడ్ వాటర్ వర్క్సు, అండర్ గ్రౌండ్ డ్రైనేజి, వెహికిల్‌డిపో, వీధి దీపాల విభాగాలను ప్రయివేటీకరించేందుకు టెండర్లు పిలవడం సమంజసం కాదు. అత్యవసర విభాగాలైన అందునా నగర ప్రజానీకం మొత్తానికి త్రాగు నీటిని అందించాల్సిన అత్యవసర, ప్రధాన విభాగమైన హెడ్ వాటర్ వర్క్సుతో కలిపి మిగిలిన మూడు విభాగాల్ని ప్రయివేటీకరించడం ప్రజలకు మేలు చేయకపోగా కీడు చేస్తాయన్నది, అనుభవంలో తెలుసుకొన్నవే, కళ్యాణ మండపాలు, పార్కుల ప్రయివేటీకరణ అనంతరం వచ్చిన అనుభవం చూస్తే ఏ విధంగా ఉందో అర్థం చేసుకోవడానికి దోహదపడుతుంది. సేవా విభాగాలుగా వుండాల్సిన వాటిని వ్యాపార దృష్టితో చూడటమంటే ప్రజలకు వివిధ రూపాల్లో సేవలందించాల్సిన బాధ్యత నుండి తప్పించుకొవడమే కాగలదు. కావున పైన పేర్కొన్న విభాగాల్ని ప్రయివేటీకరించే చర్యలను ఉపసంహరించాల్సిందిగానూ, అందు నిమిత్తం పేర్కొన్న టెండర్లను రద్దు పర్చాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

4/77- ఇంటింటికీ తిరిగి చెత్త సేకరించేందుకు, అందునిమిత్తం చెత్తబుట్టల్ని గతంలోలాగా యిచ్చేందుకు నగరపాలక సంస్థ తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

5/78- క్రిష్ణలంక ప్రాంతంలో అండర్ గ్రౌండు డ్రైనేజిని ఏర్పాటు చేసేందుకు డి.పి.ఎస్. నిర్మాణం ప్రారంభించారు. ప్రారంభమైతే జరిగిందిగానీ పనులు నత్తనడకన సాగుతాన్నాయి. కొద్ది రోజులుగా పనులు కూడా సాగడం లేదు. యుద్ధప్రాతిపదికన తక్షణం పనులు చేపట్టి వేగవంతం అయ్యేలా తగు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

6/79- క్రిష్ణలంక కర్మలషెడ్ లేనందువలన 22, 23 డివిజన్ల ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. నల్లగేటు డౌనులోవున్న శాతవాహన పార్కుల (బందరు కాల్వ ఒడ్డు) నిర్మించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

7/80- క్రిష్ణలంక రణదీవెనగర్‌లో ప్రభుత్వ జి.వో. ప్రకారం రూ.1200/-లకే మంచినీటి కనెక్షన్‌లు ఇవ్వాల్సిందిగా కోరుతూ రెండుసార్లు స్థానిక ప్రజలు మెమోరాండములు అందజేసినా ఏ విధమైన చర్యలు చేపట్టలేదు. రక్షిత మంచినీటి కోసం ఆ ప్రాంతవాసులు ముందుకొచ్చినా జాప్యం చేయడం సమంజసంకాదనీ, వెంటనే ఆ ప్రాంతనివాసులైన పేద ప్రజలకు జి.వో.ప్రకారంరూ.1200/-లకే మంచినీటి కనెక్షన్ ఇప్పించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

8/81- 23వ డివిజనులో కరెంట్ స్థంభాలు కూలిపోవడానికి సిద్ధంగావున్నవి. పై నున్న కనెక్షన్లవలన కొద్దిగా నిలకడగా వుండి గాలి వీస్తే ఊగుతున్నవి. కల్పనా ప్రింట్స్‌రోడ్డు చివర 13/54, 13/55 నెంబర్ల కరెంట్‌పోల్స్ రెంటిని తక్షణం మార్చి క్రొత్తవి వేయడం ద్వారా ప్రమాదస్థితి నుండి ఆ ప్రాంతవాసులకు రక్షణ కల్పించాల్సిందిగా, అందు నిమిత్తం తగు చర్యలు చేపట్టాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

9/82- కరెంటుపోల్స్ లేక ఆ ప్రాంతవాసులు చీకట్లో మగ్గాల్సి వస్తోంది. రణదీవెనగర్ ప్రాంతంలో పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తుంటారు. ఆ ప్రాంతంలో కరెంటుపోల్స్ లేకపోవడంతో నానా అగచాట్లకు లోనౌతున్నారు. 41-1/14-142, 41-1/14-229, 41-1/14-241, 41-1/14-269 డోరు నెంబర్లు గల ఇండ్ల ఏరియాలో నాలుగు చోట్ల కరెంట్‌పోల్స్ వేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

<u>శ్రీ బి.హెచ్.ఎస్.వి.జానారెడ్డి, 56వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-</u>

10/83 - 56వ డివిజనులో ఉన్న వాంబే కాలనీలో ఇళ్ళ నిర్మాణంలో నాణ్యత లోపించిన కారణంగా శ్లాబ్‌లు, గోడలు వర్షానికి కారి తీవ్ర అసౌకర్యంగా ఉన్నది. అలాగే మురుగు దొడ్లు కృంగిపోయి నిరుపయోగముగా ఉన్నవి. ముఖ్యంగా ఇరువురు ఇళ్లకు కలిపి ఒక బావిని ఇవ్వడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నవి. ముఖ్యంగా ఆడ వారు తీవ్ర యిబ్బందులకు గురి అవుచున్నారు. కావున, ప్రతి ఇంటికి ప్లాస్టరింగ్ మరియు దొడ్లు బాగు చేయించుకొనుటకు రూ.10,000/-లు కేటాయించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

11/84- 2005-06 ఆర్థిక సంవత్సరంలో వివిధ వార్డులలో కార్పోరేటర్లు సూచించిన పనులు చేపట్టుటకు 59 వార్డులకు విడివిడిగా ప్రత్యేకమైన బడ్జెట్ కేటాయించవలసిందిగా కోరడమైనది.

12/85- నగరంలోని వివిధ ప్రాంతలలో పబ్లిక్ కుళాయిల తొలగింపును నిలుపుదల చేయవలసిందిగాను, ఇప్పటికే తొలగించిన ప్రాంతలలో తిరిగి పునరుద్ధించవలసినదిగా కోరడమైనది.

13/86- పేద ప్రజలు అధికంగా నివిసిస్తున్నా డివిజన్‌లలో ప్రతి డివిజన్‌కు అదనంగా ఐదు పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేయవలసిందిగాను, 2005 డిసెంబరు నెలాఖరులోపుగా కుళాయిలు ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదించడమైనది.

14/87-బుడమేరు వరద వలన దెబ్బతిన్న రోడ్లను తక్షణమే అభివృద్ధి చేయుటకు తగు చర్యలు తీసుకొనవలసిందిగా ప్రతిపాదించడమైనది.

15/88- బుడమేరు వరద ముంపు నివారణకు డైవర్షన్ స్కీము అమలుకు, కరకట్ట పునర్నిర్మాణానికి తగు చర్యలు తీసుకోవలసిందిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరడమైనది.

16/89- సింగ్‌నగర్, పాయకాపురంలో (53,54,55,56,57,58,59 డివిజన్లు) భూగర్భ డ్రైనేజి సౌకర్యం కల్పించుటకు అవసరమైన ప్రాజెక్టు రిపోర్టును తయారుచేసి మూడు నెలలోగా (2006 జనవరి) కౌన్సిల్ ముందుంచవలసిందిగా ప్రతిపాదించడమైనది.

17/90- నగరంలోని వివిధ ప్రాంతాలలో దెబ్బతిన్న హ్యాండ్ బోర్ల స్థానంలో క్రొత్త హ్యాండ్ బోరింగ్ పంపులను రెండు నెలలోగా (2005 డిసెంబర్) ఏర్పాటు చేయవలసిందిగా కోరడమైనది.

శ్రీ ఎరుబోతు రమణరావు, 52వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

18/91- న్యూ రాజరాజేశ్వరిపేట, 52వ డివిజన్‌నందు కృష్ణలంక పద్మావతి ఘాట్ నుండి తొలగించిన షుమారు 550 కుటుంబాల వారిని న్యూ రాజరాజేశ్వరిపేటకు తరలించి 18 నెలలు అయి, ఇంత వరకు వారికి స్థలం కేటాయించలేదు. వారికి పక్కా గృహ నిర్మాణం లేక వారు వర్షకాలం అయినందున చాలా ఇబ్బందికి గురి అవుచున్నారు. కావున ఆ కుటుంబాల వారికి వెంటనే 40 గజాల స్థలములో విడి విడిగా ఇల్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

19/92- 52వ డివిజన్, న్యూ రాజరాజేశ్వరిపేటనందు జి.యస్.రాజు రోడ్డు నుండి తరలించిన ప్రాంత ఏరియాకి డ్రైయిన్‌లు, రోడ్డు లేక చాలా భాదపడుతున్నారు. కావున అధికారులు వెంటనే రోడ్ల డ్రైయిన్ నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

20/93- 52వ డివిజన్, నందమూరి నగర్‌నందు సూమారు 25 సంవత్సరముల నుండి నివాసము వుంటున్నారు. ఆ కుటుంబాలవారికి ప్రభుత్వము ఇంత వరకు పట్టాలు మంజూరు చేయలేదు, కార్పోరేషన్ వారు సింగ్‌నగర్ ప్రాంత ప్రజలకు రిజిస్ట్రేషన్‌చేసే విధముగా నందమూరినగర్ ప్రాంతవాసులకు పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

21/94- 52వ డివిజన్, న్యూ రాజరాజేశ్వరిపేట నందు 20, 30, 40, 50, 60 అడుగల రోడ్డులకు బి.టి., సి.సి., రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోరాడ రామ్మోహనరావు , 24వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

22/95- 24వ డివిజన్ నందు ఎలక్ట్రికల్ క్రిమిటోరియం చిమ్నీ నుండి దట్టమైన పొగలతోపాటు దుమ్ము, దూళి వెలువడి స్థానిక నివాస గృహాల్పై వెదజల్లుచున్నది. దీనివలన స్థానిక ప్రజలు ఇబ్బందులు పడి తీవ్ర ఆనారోగ్యంనకు గురి అవుచున్నారు. కావున క్రిమిటోరియం చిమ్నీ నుండి దుమ్ము ధూళి స్థానిక నివాస గృహాల్పై వెదజల్లి పడకుండా వెంటనే తగిన నివారణా చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

23/96- 24వ డివిజన్‌లో ఎక్కువ భాగం మురికివాడలు. నిరుపేద ప్రజానీకం నివసిస్తున్నారు. ఎస్.టి., ఎస్.సి., బి.సి., వర్గాలకి చెందిన వివిధ చేతి వృత్తులపై ఆధారపడి జీవనం సాగించే ప్రజానీకం ఎక్కువగా ఉన్నారు. డివిజన్‌లో కమ్యూనిటీ హాలు లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున జిమ్ బిల్డింగ్ పై కమ్యూనిటీ హాలు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

24/97- 24వ డివిజన్ భ్రమరాంబపురం కోటయ్యగారి ఇంటి ముందు ఉన్న చాలా చిన్న (అడ్డ సందు) రోడ్డు పాడైనది. స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సిమెంట్ రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

25/98- 24వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలోని సైడు డ్రైయిన్లు పాడైనవి. వాటిని రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. అలాగే కల్వర్టులపై పాడైన సిమెంట్ బిళ్ళలు తొలగించి వాటి స్థానములో క్రొత్తవి సిమెంట్ స్లాబు బిళ్ళలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

26/99- 24వ డివిజన్‌లో వివిధ ప్రాంతలలో మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వలన మంచినీటికి తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కావున స్థానిక ప్రజల అవసరరీత్యా 24వ డివిజన్‌కి 10 డీప్-బోర్లు మరియు 10 పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

27/100- 24వ డివిజన్‌లో పాడైన బోరింగ్ పంపులు మరియు పబ్లిక్ కుళాయిలు రిపేర్లు చేయవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

28/101- 36వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ నుండి ఆబోతు అప్పన్న పాకలు మద్య ప్రాంతంలో ఉన్న 2 పాఠశాలలు, ఒక హైస్కూలు, 3 మసీదులు, 2 చర్చిలు వివిధ వ్యాపార కూడలి ప్రాంతాలు వర్షం నీటికి జలమయమవుచున్నవి. వర్షం నీరు నివాస గృహాలలోనికి కూడా ప్రవేశించి నిల్వ ఉండి జనజీవనం స్థంబించిపోవుచున్నది. 32, 34 డివిజన్లలోని ఆంజనేయవాగు సెంటరు నుండి 37వ డివిజన్, 35వ డివిజన్ల జోడు బొమ్మల సెంటర్ నుండి గొల్లపాలెంగట్టు కొండ ప్రాంతం వర్షంనీరు అలాగే 36వ డివిజన్ పించిపేట కొండ ప్రాంతము నుండి వచ్చే వర్షం నీరు మొత్తం నైజాంగేటు సెంటర్‌నుండి కంసాలిపేట వైపు వేళ్ళే అవుట్‌ఫాల్ డ్రైయిన్ రైల్వే ట్రాక్ క్రింద సక్రమంగా మురుగు నీరు పారుదల లేకపోవడం వలన పై తెల్పిన ప్రాంతం మొత్తం జలమయమై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున 36వ డివిజన్ గాంధీ బొమ్మ సెంటర్ నుండి నైజాంగేటు సెంటర్, ఆబోతు అప్పన్న పాకల ప్రాంతం వరకు వర్షం

నీరు సిల్వ లేకుండా సక్రమంగా పారుదల అగుటకు తగిన చర్యలు యుద్ధ ప్రాతిపదికన చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

29/102- 36వ డివిజన్ పించేపేట, ప్రైజరుపేట, ఆబోతు అప్పన్న పాకల, నైజాంగేటు సెంటర్ తదితర ప్రాంతాలలో కరెంట్‌లో ఓల్టేజి సమస్య తీవ్రంగా వుండి కరెంట్ తరచుపోవడం జరుగుచున్నది. ఇక్కడ ఎక్కువ భాగం కొండ ప్రాంతం అవ్వడం వలన స్థానిక ప్రజలు వృద్ధులు తీవ్ర ఇబ్బందులతో ప్రమాదాలకు గురి అవుచున్నారు. కరెంట్ లేక పోవడం వలన దొంగతనాలు ఎక్కువగా జరుగుచూ ప్రజలు భయాందోళనలకు గురి అవుచున్నారు.

కావున 36వ డివిజన్‌లో ఉన్న కరెంట్‌లో ఓల్టేజి సమస్య పరిష్కారంనకు వెంటనే తగిన ట్రాన్స్‌ఫారములు ఏర్పాటు చేయాలని సమస్య పరిష్కరించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

30/103- 36వ డివిజన్ నందు మంచినీరు సక్రమంగా సరఫరాకాక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. డివిజన్ ఎక్కువ భాగం కొండ ప్రాంతం అవ్వడం స్థానిక ప్రజలు మునిసిపల్ ఎంప్లాయిస్ అవ్వడం వలన మంచినీరు సరఫరాలో అవరోధాలు ఏర్పడం వలన తీవ్ర ఇబ్బందులు పడుచున్నారు. కొండ దిగువ ప్రాంతంలో కూడా వాటర్ సమస్య తీవ్రంగా వున్నది. కావున వెంటనే 5 డీప్-బోర్లు మరియు 10 పబ్లిక్ ట్యాపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

31/104- నగరములోని వివిధ ప్రాంతాలలో మంచినీటి సరఫరా తగినంతగాలేక, ఇళ్ళ కనెక్షన్లకు నీరు అందక ఇబ్బంది పడుతున్నందున మంచినీటి సరఫరా వ్యవస్థ మెరుగుదలకు, పంపిణీ లైన్ల మార్పిడి, విస్తిరణకు తగు ప్రణాళికను రెండు నెలలలోపు రూపొందించి కౌన్సిల్ ముందుంచవలసిందిగా ప్రతిపాదించడమైనది.

32/105- పాయకాపురం, ఉర్మిళా సుబ్బారావు నగర్‌లలో, నగరపాలక సంస్థ కేటాయించిన ప్లాటుదారులకు రిజిస్ట్రేషన్ చేసి పట్టాలు గతంలో నిర్ణయించిన రేట్లకే ఇచ్చుటకు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే తగు ఆదేశాలు ఇవ్వవలసిందిగా కోరడమైనది.

33/106- 55వ డివిజన్‌లో క్రొత్తగా పది హ్యాండ్ బోర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవలసిందిగా కోరడమైనది.

34/107- అజిత్‌సింగ్ నగర్, పాయకాపురం ప్రాంతాలలో వివిధ రోడ్లలో తరచూ నీరు నిలిచి ప్రజలకు అసౌకర్యముగా ఉంటున్నందున డ్రైనేజి వ్యవస్థ మెరుగుదలకు ప్రణాళికను రూపొందించి రెండు నెలల్లోగా కౌన్సిల్ ముందుంచవలసిందిగా కోరడమైనది.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు, శ్రీమతి కాజ సరోజ,19వ వార్డు,</u>
<u>శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మరియు</u>
<u>శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గార్ల ప్రతిపాదనలు:-</u>

35/108- విజయవాడ నగరపాలక సంస్థ వివిధ డివిజన్ల నందు మహిళలు పేదరికం వలన వారి కుటుంబాలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. మహిళలు గతంలో వివిధ మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలు వలన శిక్షణ పొందేవారు. కాని మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలు నిలుపుదల చేయడం వలన అనేక మంది కుటుంబాలు ఆర్థికంగా ఇబ్బందులు నివారణకై నగరంలోని 59

డివిజన్లలో అవసరమైన ప్రాంతాలలో తప్పకుండా మహిళా కుట్టు శిక్షణా కేంద్రాలు ఏర్పాటు చేయాలని, మరియు కుట్టు శిక్షణా టీచర్లను నియమించవలసినదిగా ప్రతిపాదించుచున్నాము.

36/109- విజయవాడ నగరములో వివిధ మురికివాడల ప్రజలు కడు నిరుపేదలుగా ఉన్నారు. వారికి అందుబాటులో బాల్వాడీ కేంద్రాలు నిర్వహణ లేకపోవడం వలన అనేక ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. కావున నగరములోని 59 డివిజన్లలో వెంటనే బాల్వాడీ కేంద్రాలు పున: ప్రారంభించాలని మరియు ఆయా కేంద్రాలకు అవసరమైన టీచర్లు, ఆయాలను వెంటనే నియమించాలని ప్రతిపాదించుచున్నాము.

శ్రీమతి మురిపాల సత్యవతి, **58**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**37/110**- విజయవాడ నగరం నందు వున్న బుడమేరు ఇటీవల పడిన వర్షాలకు పొంగిపొర్లటం వలన **58**వ డివిజన్‌లోని వివిధ రోడ్లు పూర్తిగా పాడైనవి. స్థానిక ప్రజలు రోడ్లపై ప్రయాణించుటకు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొను చున్నారు. కావున, **58**వ డివిజన్‌లో పాడైన రోడ్లను వెంటనే రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, **23**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**38/111**- కృష్ణలంక **23**వ డివిజన్‌లో వున్న ఎ.పి.ఎస్.ఆర్.ఎం. హైస్కూలులో ''వాకింగ్ ట్రాక్'' నెల కొల్పడం ద్వారా ఆ ప్రాంతవాసులకు వేకువ ఝామున 'వాకింగ్' చేసుకొనే అవకాశం కల్పించాల్సింగానూ, స్కూల్ గ్రౌండ్‌ను అభివృద్ధిపర్చవల్సిందిగాను కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**39/112**- వాటర్ మెయిన్ లైన్ లీకేజి అయి (హైస్కూలు ఆవరణలో) డివిజన్‌లో వాటర్ సప్లయికి తరచూ ఆటంకం కలుగుతుంది. రెండు చోట్ల లీకేజి అవ్వడం వలన నీరు వృధాగా పోతూ ఆ ప్రాంతవాసులకు మాత్రం అందుబాటులో 'నీరు'ండటం లేదు. వెంటనే శాశ్వత ప్రాతిపదికన 'లీకేజి'లకు మరమ్మత్తులు చేపట్టేందుకు తగు చర్యలు తీసుకోవాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**40/113**- అంబేద్కర్ - రాఘవయ్య పార్కుల నిర్వహణ చాలా లోపభూయిష్టముగా వుంది. 'వినోద స్థలం' 'ఉద్యానవనం' అన్న పదాలకు అర్థం లేకుండానూ, సందర్శకుల సంఖ్య నానాటికీ తగ్గిపోతూ 'బీడు భూమి' ని తలపిస్తున్నట్లుంది. తక్షణం ఈ పార్కుల నిర్వహణపై ప్రత్యేక శ్రద్ధతో నిర్వహణ మెరుగుపర్చేందుకు తగు చర్యలు చేపట్టవల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**41/114**- **23**వ డివిజన్‌లో మంచినీటి సమస్య నివారణకు **12** డీప్-బోర్లు వేసేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కె. శ్రీదేవి, **59**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**42/115**- **59**వ డివిజన్ ఎన్.యస్.సి., బోస్ నగర్ నందు డ్రైనేజి పంపింగ్ హౌస్ వున్నది. అందలి మోటార్లు కెపాసిటీ చాలా తక్కువగా ఉండుట వలన డివిజన్‌చుట్టు ప్రక్కల డివిజన్ల నుండి వచ్చే వర్షపు నీరు వెంటనే పంపింగ్ చేయలేకపోవడం వలన బర్మా కాలనీ, ఎన్.యస్.సి., బోస్ నగర్‌లో చాలా ప్రాంతం జలమయమౌచున్నది. దాని వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. అలాగే వర్షము ప్రారంభం కాగానే కరెంటు ఆగిపోవడం వలన ఇంజన్ మోటార్లు పనిచేయడం లేదు. కావున, **59**వ డివిజన్ నందు ఉన్న డ్రైనేజి పంపింగ్ స్టేషన్ నందు వెంటనే **40** హెచ్.పి. మోటారు పంపింగ్ ఇంజన్ ఏర్పాటు చేయాలని, అలాగే కరెంటుతో నిమిత్తం లేకుండా పనిచేయుటకు అవసరమైన జనరేటర్‌ని కూడా వెంటనే ఏర్పాటు చేయాలని తగిన చర్యలు యుద్ధప్రాతిపదికన చేపట్టాలని ప్రతిపాదించుచున్నాను.

**43/116**- బుడమేరుకు వర్షా కాలం వరదలు వలన **59** డివిజన్‌లలో వివిధ కాలనీలు జలమయమైనవి. అందువలన రోడ్లు పాడై స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే డివిజన్‌లో పాడైపోయిన రోడ్లులకు యుద్ధ ప్రాతిపదికన తగిన రిపేర్లు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**44/117**- నగరంలో ప్రతి ఇంటి నుండి చెత్తా, చెదారాన్ని ప్రోగుచేస్తునందుకుగాను ప్రతి కుటుంబం నుండి షుమారు **10** రూపాయలు నగరపాలక సంస్థ వసూలు చేస్తున్నట్లు తెలుస్తున్నది. ఈ రకమైన విధానానికి అధికారులు స్వస్తి పలకాలని, గతంలోలాగా ఈ విధానాన్ని వుంచి ప్రజలకు అసౌకర్యం కల్పించ వద్దని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**45/118**- కృష్ణా బ్యారేజీ రిపేర్ల నిమిత్తం రాకపోకలను గత కొద్ది నెలలుగా నిలిపివేయడం జరిగినది. బ్యారేజ్ బాగు చేసినా గాని ట్రాఫిక్‌ను వదలడం లేదు. దీని వలన ప్రజలు ఇబ్బందులు పడుచున్నారు. కృష్ణా బ్యారేజ్‌పై లైట్ వెహికల్స్‌ను అనుమతించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**46/119**- నగరంలో వరద ముంపుకు గురియైన కుటుంబాల వారికి ఆర్థిక, వస్తు సహాయం అందరికి అందేలా చూడాలని ప్రతిపాదించడమైనది.

**47/120**- ఈ మధ్య కాలంలో నగరంలో కురిసిన వర్షాలు, తుఫాను తదనంతరం వరదల వల్ల నగరం అతలాకుతలం అయినది. నగరంలోని రోడ్లు, డ్రైన్స్ దెబ్బతిన్నాయి. కావున, వాటిని యుద్ధ ప్రాతిపదికన బాగుచేయుటకుగాను **5** కోట్లు ధన సహాయాన్ని రాష్ట్ర ప్రభుత్వం అందించాలని, నగరాన్ని బాగుచేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ ప్రతిపాదించడమైనది.

**48/121**- మన నగరపాలక సంస్థలోని **59** డివిజన్లలో ది.**24-09-2005**, **30-9-2005**న జరిగిన ఎన్నికలలో, ఓటర్ల జాబితా తప్పులతడికగా వున్నది. దీని వలన ప్రజలు, తీవ్ర ఇబ్బందులకు గురిఅయినారు. ఓటు హక్కును వినియోగించుకోలేక పోయినారు. కావున డివిజన్ల హద్దులు నిర్ణయించి, ఆ హద్దుల మధ్య వున్న ఓటర్లను గుర్తించి క్రొత్త జాబితాను తయారు చేయించవలసినదిగాను, తప్పుల ఓటర్ల జాబితా తయారు చేసిన వారిపై చర్య తీసుకొనవలసినదిగాను కోరుచూ ప్రతిపాదించడమైనది.

**49/122**- నగరంలోని సత్యన్నారాయణపురం తదితర ప్రాంతాలలో మంచినీరు సమృద్ధిగా నగరపాలక సంస్థ వారు అందించకపోయినా, మీటర్లు బిగించవలెనని అధికారులు బలవంతం చేయడం సరికాదని తక్షణమే మీటర్లు బిగించే విధానానికి స్వస్తి చెప్పాలని ప్రతిపాదించడమైనది.

**50/123**- మన నగరంలో షుమారు **48** శానిటరీ డివిజన్లు వున్నట్లు తెలియుచున్నది. కాని **59** కార్పొరేషన్ డివిజన్లు వుండగా **48** మంది శానిటరీ ఇన్‌స్పెక్టర్లు, **59** డివిజన్లలో పనిచేయవలసి వున్నది. ఎలక్షన్ డివిజన్ల ప్రాతిపదికన శానిటరీ ఇన్‌స్పెక్టర్లను నియమించి చక్కటి వాతావరణాన్ని కాపాడేందుకు చూడాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ బి.హెచ్.ఎస్.వి. జానారెడ్డి, 56వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**51/124**- **56**వ డివిజన్‌లో వున్న వాంబే కాలనీ యందు ఇళ్ళు కేటాయించిన లబ్దిదారులకు ఇచ్చిన గుర్తింపు కార్డులు కొంత మందికే ఇచ్చియున్నారు. మరికొంత మందికి ఇవ్వవలసియున్నది. దీని వలన ఇంటికి పన్ను వేసే సందర్భములో కార్పొరేషన్ వారు ఈ యొక్క కార్డును అడుగుచున్నారు. అలాగే గృహమునకు వాటర్ కనెక్షన్ తీసుకోవాలన్నా ఇంటి పన్ను అవసరం వున్నది. కావున వెంటనే మిగిలిన లబ్దిదారులకు కూడా వెంటనే గుర్తింపు కార్డులను మంజూరు చేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

**52/125**- **56**వ డివిజన్‌లో ప్రశాంతి నగర్ నందు రోడ్లు అస్తవ్యస్తంగా వున్నవి. తీవ్ర అసౌకర్యంగా వున్నది. ప్రశాంతినగర్ మెయిన్ రోడ్డుని బి.టి. రోడ్డుగా **3, 4** క్రాస్ రోడ్లని '**30** అడుగులు సి.సి.రోడ్డు' గా మరియు డ్రైయిన్‌లని త్వరితగతిగా పూర్తి చేయవలెనని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కునుకు రాజశేఖర్, 42వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

53/126-42వ డివిజన్ నందు జి.యస్.రాజు రోడ్డు ఏలూరు కాలువ ఒడ్డున సీతన్నపేట నందు గల ధోబిఖానాకు నీటి సదుపాయము లేదు. కావున దోభిఖానాకు నీటి సదుపాయమును కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

54/127-విజయవాడ నగర పరిధిలో వర్షాల కారణంగా రోడ్లపై ఏర్పడిన గుంటలను తక్షణం పూడ్చి ప్యాచ్ వర్క్ వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

55/128-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 59 డివిజన్లలో ప్రతి డివిజనులో అదనంగా అవసరం వున్న చోట్ల స్థానిక కార్పొరేటర్ సూచించిన ప్రదేశములో రెండు పబ్లిక్ కుళాయిలను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

56/129-విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలోని 59 డివిజన్లలో స్థానిక కార్పొరేటర్ సూచించిన ప్రదేశాలలో అవసరమున్నచోట రెండు (2) యస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సామంతపూడి నరసరాజు, 46వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

57/130-46వ డివిజన్ నందలి న్యూ శ్రీ నగర్, టీచర్స్ కాలనీ, అంబేద్కర్ కాలనీల యందు పదవీ విరమణ చేసిన ఉద్యోగులు, ఉపాధ్యాయులు, గతంలో కో-ఆపరేటివ్ సొసైటీలుగా ఏర్పడి సీలింగ్‌లో వున్న భూములను సొసైటీల ద్వారా కొనుగోలు చేసి సొంత గృహాలు నిర్మించుకొనుటకు అనువుగా ప్లాటులు విభజించుకొని సొసైటీల మెంబర్లకు నివేశన స్థలాలు కేటాయించుకొనుట జరిగినది. సదరు కేటాయింపబడిన స్థలాల యందు 20 సంవత్సరాల క్రితమే ఎవరి స్తోమత కొద్దీ వారు ఇళ్ళు నిర్మాణము చేసుకొని నివసించుచున్నారు. ఆనాటి నుండి ఈనాటి వరకు ఆస్తి పన్ను, ఇత్యాది పన్నులు క్రమం తప్పకుండా చెల్లించుచున్నారు. పైన పేర్కొన్న ప్రాంతాలలో మంచినీటి సరఫరా, భూగర్భ మురుగు నీటి పారుదల, వీధి దీపాలు, రోడ్లు, డ్రైన్స్ నిర్మాణం 1990వ సంవత్సరములోనే స్థానికుల విరాళములతో కార్పొరేషన్ ద్వారా ఏర్పాటు చేయుట జరిగినది. ఇటీవల కాలంలో రాష్ట్ర ప్రభుత్వం గత కొన్ని సంవత్సరాలుగా సీలింగ్ భూములలో నివాసముంటుంటున్న ఈ తరహా ప్రాంతాలను గుర్తించి, వారి వద్ద నుండి కొంత రుసుము వసూలుచేసి సదరు స్థలాలను నివాసముంటున్న వారి పేరుపై రిజిస్ట్రేషన్‌చేసి క్రమబద్దీకరించుట జరిగినది. వారందరికీ చట్టపరంగా వారి స్థలాలపై హక్కు కల్పించుట జరిగింది. 1990-95 మధ్య కాలంలో రాష్ట్ర ప్రభుత్వం బి.ఆర్.యస్. స్కీము ప్రవేశపెట్టి అమలుపరుచుట జరిగింది. సదరు స్కీము నందు చ॥ మీ॥కు కొంత రుసుం నిర్ణయించుట జరిగింది. అదే విధముగా ఈ ప్రాంతంలో 20 సంవత్సరాల క్రితం నిర్మించుకున్న అనధికార కట్టడాలను క్రమబద్దీకరించుటకు ఆనాడు బి.ఆర్.యస్. స్కీములను వర్తింపజేసిన రుసుమునే నేటికి కూడా వర్తింపచేసి, సదరు వ్యక్తి గత నిర్మాణాలను క్రమబద్దీకరించుటకు చర్యలు తీసుకోవలసినదిగాను, తద్వారా కార్పొరేషన్‌కు కూడా ఆదాయం సమకూరుతుంది, గనుక తక్షణం చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

58/131- శ్రీ నగర్, సత్యన్నారాయణపురం, లక్ష్మీ నగర్, మధురా నగర్, ప్రాంతాలకు మంచినీటి సరఫరా మెరుగుపర్చుటకు శ్రీ నగర్ అల్లూరి సీతారామ రాజు రోడ్డు ప్రక్కన నిర్మించిన మంచినీటి రిజర్వాయరు పరిసరాలు అపరిశుభ్రముగా వుండి అత్యంత ప్రమాదకరముగా వున్నవి. సదరు రిజర్వాయరు నిర్మాణమునకు సంబంధించి కార్పొరేషన్‌కు సంబంధించిన స్థలం గాక కొంత రైల్వే డిపార్టుమెంట్ స్థలమును కూడా లీజు ప్రాతిపదికన తీసుకొనుట జరిగినది. ప్రస్తుతం రిజర్వాయరు పరిసరాలలో ఖాళీగా వున్న రైల్వే డిపార్టుమెంట్ వారి స్థలమును కూడా లీజు పద్ధతిపై తీసుకొని, రిజర్వాయరు చుట్టూ ప్రహరీ గోడ నిర్మించి, మిగిలిన స్థలములో పచ్చదనం పెంపొందించి, శ్రీనగర్ సెంటర్‌లో ట్రాఫిక్ ఐలాండ్ నిర్మించి, బస్ టెర్మినల్ ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకోవలసిన అవసరము వున్నది. శ్రీ నగర్, లక్ష్మీ నగర్ వాసులు ప్రస్తుతం బస్సు కొరకు సుదూర ప్రాంతాలకు వెళ్ళవలసి వస్తున్నది. గవర్నమెంట్ ప్రెస్ వరకు మాత్రమే వస్తున్న సిటీ బస్సులను శ్రీ నగర్ సెంటర్ వరకు నడుపుటకు సంబంధిత అధికారులతో సంప్రదింపులు జరుగుచున్నవి. దీని ద్వారా సత్యన్నారాయణపురం రైల్వే కాలనీ, లక్ష్మీ నగర్, శ్రీనగర్ వాసులకు ఎంతో ఉపయోగకరంగా వుంటుంది. అందువలన లక్ష్మీ నగర్, శ్రీనగర్ కూడలిని అభివృద్ధి పరచుటకు, ఖాళీగావున్న రైల్వే డిపార్టుమెంటుకు సంబంధించిన కొంత స్థలం అవసరం గనుక సదరు స్థలమును లీజుకు తీసుకొనుటకు అవసరమైన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించడమైనది.

శ్రీ బోయి సత్యబాబు, 37వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**59/132-** 37వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో పబ్లిక్ ట్యాపుల వద్ద, బోరింగ్ పంపులు వద్ద ప్లాట్‌ఫారంలు ఏర్పాటు చేయాలని, పాడైన ప్లాట్‌ఫారంలు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**60/133-** 37వ డివిజన్‌లో పాడైన రోడ్లు మరియు కల్వర్టులనకు వెంటనే రిపేర్లు (ప్యాచ్ వర్క్సు) చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కాశీనాధ్ దోనేపూడి, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**61/134-** 23వ డివిజన్‌లో వున్న వి.ఎం.ఆర్. యు.పి. స్కూలులో వున్న షెడ్‌లు బాగా దెబ్బతిని వర్షంవస్తే తరగతి గదులన్నీ జలమయమౌతున్నాయి. రిపేరు చేసినా ఫలితం వుండటం లేదు. కావున బిల్డింగ్ నిర్మించడం ద్వారా విద్యార్థినీ విద్యార్థులకు విద్యాభ్యాసానికి ఎలాంటి అంతరాయం కలుగకుండా చూడాల్సిందిగా కోరుచున్నాను. అదే విధముగా భవన నిర్మాణానికి ''సర్వ శిక్షా అభియాన్'' ఎడిషనల్ ప్రాజెక్టు కో-ఆర్డినేటర్ ద్వారా 'నిధి' సేకరణకున్న అవకాశాన్ని ఉపయోగించుకొంటూ, కొంత మొత్తం కార్పొరేషన్ బడ్జెట్ నుండి కేటాయించేందుకు తగు చర్యలు చేపట్టాల్సిందిగా కోరుతూ ప్రతిపాదించడమైనది.

**62/135-** విజయవాడ నగరపాలక సంస్థ వివిధ విభాగాలలో పనిచేయుచున్న ఎన్.ఎమ్.ఆర్. కార్మికుల వేతనాలు ప్రతి సంవత్సరం ఆయా సంవత్సరం నిర్ణయించిన స్టాండర్డు షెడ్యూలు ఆఫ్ రేట్ల ప్రకారం సవరించి అమలు జరుపుచున్నారు. అలాగే 2005-2006 సంవత్సరపు షెడ్యూలు ఆఫ్ రేట్లు ప్రకారం ఎన్.ఎమ్.ఆర్. కార్మికుల వేతనాలు ది.01-06-2005 నుండి సవరించి అమలు జరుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ పి.గౌతమ్ రెడ్డి, 44వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**63/136-** 2000 ఏప్రియల్ నుండి 2005 మార్చి అఖరుకు నగరపాలక సంస్థకు చట్టబద్ధంగా రాష్ట్ర ప్రభుత్వం నుండి రావలసిన గ్రాంట్లు, బకాయిలు పట్ల నగరపాలక సంస్థ తీవ్ర అందోళన చెందుతుంది. వినోదపు పన్ను, వృత్తి పన్ను , స్టాంపు డ్యూటీ సర్ చార్జ్ , తలసరి పన్ను , మోటారు వాహనాల పన్నుల పరిహారం , రోడ్ల ఆభివృద్ధి గ్రాంట్లు , రాష్ట్ర ప్రభుత్వ అస్తులపై చెల్లించవలసిన గ్రాంట్లు , 1వ, 2 వ రాష్ట్ర ఆర్థిక కమీషన్ గ్రాంట్లు , 10వ, 11వ, 12వ కేంద్ర ఫైనాన్స్ కమీషన్ గ్రాంట్లు ప్రతి 3 నెలలకు విధిగా చెల్లించవలసి వుండగా సంవత్సరాలు గడచినా అ గ్రాంట్లలో ఆత్యధిక భాగం నగరపాలక సంస్థకు రానందున, నేడు దాని అర్థిక పరిస్థితి దయనీయంగా వుంది. దాదాపు 80 కోట్ల రూపాయల వరకు ఋణగ్రస్థంగా తయారైంది. గత కౌన్సిల్ కాలంలోనే రాష్ట్ర ప్రభుత్వానికి అనేక విజ్ఞప్తులు పంపినా సరైన స్పంధన లేకపోవడం విచారకరం. స్థానిక సంస్థలను బలోపేతం చేస్తాం అని హామీలు గుప్పించిన ప్రభుత్వం నిరాదరణయే నగరపాలక సంస్థకు దుస్థితికి కారణమయింది.

కాంగ్రెస్ ప్రభుత్వం గూడా తగిన అర్థిక వనరులు , ఆధికారాలు యిచ్చి వాస్తవ స్వయం పాలనా సంస్థలుగా ప్రోత్సహిస్తామంటున్నారు. విజయవాడ నగరపాలక సంస్థ (క్లైం) చేస్తున్న వివిధ గ్రాంట్ల బకాయిలను తక్షణం చెల్లించుటకు చర్యలు తీసుకోవాలని, ప్రస్తుత అర్థిక దుస్తితి నుండి బయటపడి , నగరంలో ఆభివృద్ధి కార్యక్రమాలు చేపట్టుటకు దోహదం చేయాలని నగర పాలక సంస్థ సవినయ పూర్వకంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ఇంత భారీగా ఎందుకు బకాయిలు పెరిగాయో పురపాలక శాఖ కార్యదర్శి గారిచే విచారణ చేయించు నివేదికను కోరి , దాని అధారంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు అర్థిక శాఖామాత్యులు , పురపాలక శాఖామాత్యులను స్వయంగా కలుసుకొని రావలసిన గ్రాంట్ల బకాయిల గురించి చర్చించుటకు మేయరు గారి నాయకత్వంలో ఒక ఆఖిల పక్ష ప్రతినిధి వర్గం హైదరాబాద్ వెళ్ళాలని ప్రతిపాదన.

**64/137-** ప్రస్తుతం ఆమలులో వున్న కార్పొరేషన్ చట్టం 1955 లో ప్రవేశపెట్టబడింది. అనాడు రాష్ట్రంలో ఒకే ఒక కార్పొరేషన్ వుండడంతో హైదరాబాద్ కార్పొరేషన్ చట్టంగా రూపుదిద్దుకుంది. దరిమిలా 1979లో విశాఖపట్నం ; 1981లో విజయవాడ; 1994 లో గుంటూరు, వరంగల్, కర్నూలు వగైరా కార్పొరేషన్లు ఆవతరించినా, వాటి నిర్వహణకు మూలం హైదరాబాద్ కార్పొరేషన్ చట్టమే.

కాలం గడచిన కొద్దీ నగర పాలక సంస్థకు ఎన్నికైన ప్రజా ప్రతినిధులు, మేయర్లు ఆత్యధిక బాధ్యతలు నిర్వహించవలసి వచ్చినా వాస్తవాన్ని గుర్తించగలిగితే అ చట్టాన్ని నేటి ప్రజాస్వామ్య సూత్రాలకు

అణుగుణంగా సంస్కరించవలసిన ఆవశ్యకత ఏర్పడినది. ప్రభుత్వం నియమించిన కమీషనర్లకే ఆత్యధికారాలుండగా ప్రత్యక్షంగా / పరోక్షంగా ఎన్నికైన మేయరు పదవి అలంకార ప్రాయమైంది. కేంద్ర ప్రభుత్వానికి ప్రధాన మంత్రి , రాష్ట్ర ప్రభుత్వానికి ముఖ్యమంత్రి అధినేతలు కాగా నగర ప్రభుత్వానికి మేయరు అధినేత కాదా ? కాని కమీషనర్లే నగర అధినేతలుగా (సివిక్ ఛీఫ్) గుర్తించబడడం ప్రజాస్వామ్య విరుద్ధమే గాక మేయరు స్థాయిని పూర్తిగా కించపర్చటమే అవుతుంది. ఈ వాస్తవాన్ని గుర్తించిన రాష్ట్ర ప్రభుత్వం చట్టాన్ని మార్చాలని ప్రజా ప్రతినిధులకు నిజమైన అధికారాలు కల్పించాలంటూనే ఆ మార్పుల కొరకు ఎటువంటి చర్యలు సంవత్సరాల తరబడి తీసికోకపోవడం మిక్కిలి దురదృష్టకరం .

ప్రస్తుత ప్రభుత్వం ఇటీవల కాలం చేసిన స్వల్ప మార్పు – మేయరు స్థాయి సంఘ అధ్యక్షులుగా కూడా వ్యవహరిస్తారనే సవరణ ఎటువంటి సంతృప్తి కలిగించదు. దీనివల్ల మేయరుకు ఒక్క వీశం గూడా అధికారం లభించకపోవటమే గాక ఆచ్యున్నత మేయరు స్థాయి పరోక్షంగా దిగజార్చటమే కాగలదని నగర పాలక సంస్థ దృఢంగా భావిస్తుంది.

ఈ నెల **4** వ తేదీన శాసన సభలో పురపాలక శాఖా మంత్రి గారు మునిసిపాలిటీలలో సవరణ బిల్లులను ప్రవేశపెడుతూ కార్పొరేషన్‌కు **74** వ రాజ్యాంగ సవరణ స్ఫూర్తితో సర్వాధికారాలు కల్పించుటకు ప్రభుత్వం సిద్ధంగా వుందని ఉద్ఘాటించడం అహ్వానించదగినదే (**4-10-2005** వార్త). అదే విధంగా రాష్ట్ర ముఖ్యమంత్రి గారు ఈ నెల **3**వ తేదీన నూతనంగా ఎన్నికైన పురపాలక సంఘాల ఆధ్యక్షులకు వ్రాసిన లేఖలు కూడా అవసరమైతే స్థానిక సంస్థలకు అధికారాలు కల్పించటానికి ఉన్నత స్థాయి కమిటీని నియమించుతామని (Indian express of 3/10/2005) ప్రకటనమువడం కూడా హర్షనీయమే. అవసరమైతే అనడం సందేహాన్ని కల్గిస్తుంది. అందుచే అలాంటి ఉన్నత స్థాయి కమిటీని నియమించటం అత్యంత తక్షణ అవసరమని నగరపాలక సంస్థ భావించుతుంది. ఈ సందర్భములో దేశ వ్యాపితంగా వున్న నగరపాలక సంస్థలలో అత్యంత ప్రజాస్వామికంగా గుర్తించబడి గత **20** సంవత్సరాలుగా పశ్చిమ బెంగాల్‌లోనూ దరిమిలా మహా రాష్ట్ర మధ్య ప్రదేశ్‌లలో జయప్రదంగా అమలు పర్చబడుచున్న మేయర్-ఇన్-కౌన్సిల్ రాష్ట్ర మంత్రివర్గ నిర్మాణ నమూనాగా కార్పొరేషన్‌లో కూడా మేయరు అధ్యక్షతన అన్ని అధికారాలతో మంత్రివర్గం ఏర్పాటు విధానాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు జరపాలని దీర్ఘకాలంగా కోరుతూ నగరపాలక సంస్థలు తీర్మానాలు చేయడం, వినతి పత్రములు సమర్పించడం చేస్తున్నా, ఫలితం లేకుండా వుండటం పట్ల, విచారణ వ్యక్తం చేస్తూ, రాష్ట్రాన్ని నూతన మార్గములో నడిపించి దేశానికే మార్గదర్శకంగా పురోభివృద్ధి చెందాలని, అనేక సానుకూల మార్పులు చేస్తున్నా, మన రాష్ట్ర ప్రభుత్వం స్థానిక సంస్థల రంగంలోనూ, మార్గ దర్శకంగా వుండి చట్టాన్ని సమూలంగా సంస్కరించటానికి తగిన మార్పులు సూచించటానికి మాజీ మేయర్లు, మాజీ ఛైర్‌పర్సన్లు, పురపాలక శాఖలో దీర్ఘకాలంగా పనిచేసి, విశేష అనుభవం గడించిన మాజీ అధికారులు, వగైరాలతో తక్షణం ఉన్నత స్థాయి కమిటీని రాష్ట్ర ప్రభుత్వం నియమించి **3** నెలల్లో తమ నివేదికను ఇచ్చేలాగున ఏర్పాటు చేయాలని వాటి సిఫార్సుల ప్రకారం కార్పొరేషన్ చట్టాన్ని ప్రజారంజకంగా పూర్తి ప్రజాస్వామికంగా సంస్కరిస్తూ నగర కార్పొరేషన్‌ను వాస్తవ నగర ప్రభుత్వముగా వ్యవహరించే అధికారాలతో రాబోవు రాష్ట్ర శాసన సమావేశాలలో నూతన ఆంధ్రప్రదేశ్ నగరపాలక సంస్థ చట్టాన్ని ఆమోదించాలని, అందుకు అవసరమైన అన్ని తక్షణ చర్యలను కోరాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతున్నాం. చట్టం, రూల్సు, బైలాలు, జి.ఓ.లు, మెమోలు వగైరాలు అన్నీ తెలుగులోనే వుండాలని కోరుతున్నాం. ఈ ప్రతిపాదనను మన రాష్ట్రంలో అన్ని మున్సిపల్ కార్పొరేషన్‌ల మేయర్లకు పంపి వారిని కూడా ఇలాంటి తీర్మానాన్ని చేసి, రాష్ట్ర ప్రభుత్వమునకు వెంటనే పంపించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**65/138**- రాష్ట్ర ప్రభుత్వం నియమించిన రెండవ రాష్ట్ర ఆర్థిక కమీషన్-**2002** ఆగష్టులో యిచ్చిన నివేదిక ఆధారంగా రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించి వ్రాసిన ఒక అంశం – ఆయా నగరాలు, పట్టణాలలో వసూలు అయ్యే మోటారు వాహనాల పన్ను ఆదాయం నుండి నూటికి పది శాతం సొమ్ము, ఆయా నగరపాలక సంస్థలకు, పురపాలక సంఘాలకు చెల్లించాలని ఆదేశించి, యిప్పటికి **3** సంవత్సరాలు గడిచినా, స్థానిక ఆర్.టి.ఎ. నుండి **10%** రాబట్టబడలేదు. విజయవాడ ఆర్.టి.ఎ. యీ మూడు సంవత్సరాలలో విజయవాడకు చెందిన వివిధ రకాలైన వాహనాల నుండి షుమారు **100** కోట్ల రూపాయలు వసూలుచేసి వుంటుందని ఒక అంచనా. అంటే షుమారు **10** కోట్ల రూపాయలు నగరపాలక సంస్థకు రావాలి.

నగరపాలక సంస్థ కమీషనర్ గారు తక్షణం కృష్ణా జిల్లా ఆర్.టి.ఎ., నుండి గత 3 సంవత్సరముల పన్ను వసూలు వివరాలను సేకరించి, అందు నుండి 10% వాటాను రాబట్టడానికి తక్షణ చర్యలు తీసుకురావాలని కోరుతూ ప్రతిపాదన.

శ్రీ డి. దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

66/139- ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం యిచ్చిన ఉత్తర్వుల ప్రకారం నగరపాలక సంస్థ కార్యకలాపాలన్నీ తెలుగులోనే జరపాలి. ప్రభుత్వము చేసే ఉత్తర ప్రత్యుత్తరాలతో సహా కార్పొరేటర్లకు పంపే సమాచార, తదితర పత్రాలు ప్రజలతో జరిగే ఉత్తర ప్రత్యుత్తరాలు ఛార్జి మెమోలు, చార్జి షీట్లు వగైరా అన్ని వ్యవహారాలను ఖచ్చితంగా యిక నుండి తెలుగులోనే జరగాలని, ఆ విధంగా కమీషనర్ గారు అన్ని సెక్షన్లలో తగు ఏర్పాట్లు చేయాలని ప్రతిపాదించడమైనది.

శ్రీమతి పి.దుర్గా భవాని, 53వవార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

67/140- 2005 సెప్టెంబరు నెలలో నగరాన్ని అతలాకుతలం చేసిన భారీ వర్షాలు , కృష్ణా బుడమేరు వరదల్లో దాదాపు 40,000 కుటుంబాలలో 2 లక్షల మంది పౌరులు తీవ్ర కష్ట నష్టాలకు యిబ్బందులకు గురైనారు. స్థానిక మంత్రులే గాక, ముఖ్యమంత్రి గారు అ ప్రాంతాలకు అప్పుడే స్వల్పంగా బాధితులను పరామర్శించారు. నిబంధనల మేరకు సహాయం అందజేసేందుకు ఉత్తర్వులు యిచ్చారు. అ విధంగా బాధితులను సకాలంలో అదుకున్నందుకు ముఖ్యమంత్రి వై.యస్ . రాజశేఖర్ రెడ్డి గారికి, ప్రభుత్వ అధికారులకు ధన్యవాదాలు తెలియజేస్తున్నాను. ఆయితే అ వరదల వల్ల నగరపాలక సంస్థ మౌలిక వసతులు, రోడ్లు , డ్రయినులు, విద్యాలయాలు, విద్యుత్ మరియు ఇతర వసతులు దెబ్బతిన్నవి. దాంతోపాటు వాంబే కాలనీ, తదితర పల్లపు ప్రాంతాలలోనూ తీవ్ర నష్టం వాటిల్లింది. వాటినన్నింటిని సక్రమంగా పునరుద్ధరించటానికిగాను తక్షణ సహాయంగా 5 కోట్ల రూపాయలను ప్రత్యేక గ్రాంటుగా మంజూరుచేసి నిధులను విడుదల చేయవలసిందిగా విజయవాడ నగర పాలక సంస్థ రాష్ట్ర ముఖ్యమంత్రిని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

68/141- భారత డీ-లిమిటేషన్ కమీషనర్-2001 జనాభా లెక్కల ప్రాతిపదికగా దేశంలోని పార్లమెంటరీ, శాసన సభ నియోజక వర్గాల పునర్విభజన చేపట్టింది. విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో జనాభానుబట్టి మూడు శాసన సభ నియోజక వర్గాలుగా ప్రతిపాదించారు. అందుకు సమ్మతమే కాని నియోజక వర్గాల పేర్లను భవానీపురం, సత్యనారాయణపురం, పటమటలుగా ప్రతిపాదించినట్లు తెలుస్తుంది. విజయవాడ పేరును పూర్తిగా మినహాయించి నగరంలో కొన్ని ప్రాంతాలకున్న పేర్లను భవానీపురం, సత్యన్నారాయణపురం, పటమట నియోజక వర్గాల పేర్లుగా ప్రతిపాదించటంపట్ల విజయవాడ నగరపాలక సంస్థ తీవ్ర ఆక్షేపణను తెలియచేస్తుంది. ఇంతకు ముందు విజయవాడ పశ్చిమ, విజయవాడ తూర్పు కంకిపాడు నియోజక వర్గంలో (నగరంలోని కొన్ని భాగాలతో) వర్గంగా పిలువబడేవి. ఇప్పుడు ఏర్పర్చదలచిన 3 నియోజక వర్గాలను, విజయవాడ తూర్పు, విజయవాడ సెంట్రల్, విజయవాడ పశ్చిమంగా నామకరణం చేయటం సముచితంగా వుంటుందని భావిస్తూ, ఆ విధంగా పేర్లను ఖరారు చేయవలసిందిగా డీ-లిమిటేషన్ కమీషనర్‌ను కోరుతూ ప్రతిపాదన.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

69/142- విజయవాడ నగరపాలక సంస్థలో 213 మంది యన్.యం.ఆర్. ఉద్యోగులు జి.ఓ.యం.యస్.నెం.212నకు అనుగుణముగా ది.25-11-1993వ తేదీనకు ముందుగా నియమించబడి వివిధ క్యాటగిరీలలో వివిధ విద్యార్హతలు కల్గి గత 12 సం.ముల పైబడి పనిచేయుచున్నారు. జి.ఓ.యం.యస్.నెం.212, తేది:22-04-1994 ప్రకారము రాష్ట్రంలో యన్.యం.ఆర్స్ రిక్రూట్‌మెంట్‌పై ది.25-11-1993 నుండి బ్యాను కలదు. అందువలన, ప్రస్తుతము పనిచేయుచున్న యన్.యం.ఆర్. ఉద్యోగులందరూ నేటికి 12 నుండి 16 సం.ముల సర్వీసును కల్గియున్నారు.

ది: 11-08-2004న జరిగిన కౌన్సిల్ సమావేశము నందు తీర్మానము నెం.136 మరియు 140లందు విజయవాడ నగరపాలక సంస్థలోని యన్.యం.ఆర్. ఉద్యోగస్థులందరినీ రెగ్యులరైజ్ చేయాలని తీర్మానము చేయుట జరిగినది. కానీ నేటికీ వాళ్ళ యొక్క సర్వీసులు రెగ్యులరైజ్ కాబడలేదు. ప్రస్తుతము వాళ్ళకందరికీ

చెల్లించుచున్న వేతములకు, పర్మినెంటు చేసిన యెడల వారికి చెల్లించవలసిన జీతములతో పోల్చిచూసిన యెడల సంవత్సరమునకు షుమారు రూ.**10.00**లక్షలు మాత్రమే అదనపు భారము పడును. ఇందుకుగాను **2005-2006** సంవత్సరపు బడ్జెట్ నందు ప్రస్తుతము చెల్లించుచున్న వేతనములకు అదనముగా రెగ్యులరైజేషన్ నిమిత్తమై రూ.**20.00** లక్షలు కేటాయింపు చేయబడినది. కావున, **5** సం.ముల సర్వీసు నిండిన నాటి నుండి యన్.యం.ఆర్. ఉద్యోగస్థుల యొక్క సర్వీసులను వాళ్ళు చేస్తున్నటువంటి విధులలో వెంటనే రెగ్యులరైజ్ చేసి ప్రభుత్వమునకు ర్యాటిఫికేషన్ కొరకు పంపించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పి. గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**70/143-** **44**వ డివిజన్‌లోని గులాబీ తోట ప్రాంతానికి ఉత్తరం భాగాన సైడ్ డ్రైన్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**71/144-** **44**వ డివిజన్‌లోని గులాబీ తోటలోని పార్కు స్థలం నుండి పడమర వైపున వున్న **5** రోడ్లకు సిమెంటు రోడ్లు వేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**72/145-** స్థానిక భాను నగర్‌కు ఉత్తరం భాగాన సైడ్ డ్రైన్ నిర్మించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది మరియు భాను నగర్‌లోని **5** రోడ్లకు సిమెంట్ రోడ్లు వేయించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించడమైనది.

**73/146-** **44**వ డివిజన్‌లోని గులాబీ తోటలోని రైవస్ కాలువకు ఉత్తరం ప్రక్కన వున్న ప్రాంతానికి **80** అడుగుల రోడ్డు నిర్మించవలసినదిగాను, ఆ ప్రాంతంలో అక్కడ కూడా వున్న ఆక్రమణలను తొలగించి ప్రత్యామ్నాయం చూపించాలని కోరుచూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీ తాజ్‌నోత్ దాస్, **30**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-</u>

**74/147-** ఈ సంవత్సరం సెప్టెంబరులో తీవ్రంగా విజృంభించి విస్తారమైన నివాస ప్రాంతములకు మరల ఈ నెల **15, 16** తేదీలలో వరదల్లో ముంచి ఎంతో నష్టం, కష్టం కలిగించడమే గాక వేలాది యిండ్లను ముంచెత్తిన బుడమేరును శాశ్వతంగా అదుపులో పెట్టేందుకు వీలుగా అవసరమైన కరకట్ట నిర్మాణం తదితర చర్యలు తీసుకోవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదన.

**75/148-** **2001-2004** సం.ములలో కార్పొరేషన్ కౌన్సిల్ ఏకగ్రీవంగా వ్యతిరేకించినా తీర్మానాలను ప్రభుత్వ ఉత్తర్వులతో శానిటేషన్, విద్యుత్ దీపాలు, పార్కులు కళ్యాణ మండపాలను ప్రైయివేటు కాంట్రాక్టర్లకు అప్పగించగా కల్గిన చేదు అనుభవాలు, ప్రజా విమర్శలు, నిరసనలను పూర్తిగా విస్మరించి మేము మంచినీరు, భూగర్భ డ్రైనేజి వగైరా సర్వీసులను ప్రైవేటీకరించుటకు గత **6** నెలల కాలంలో తీసుకున్న అన్ని చర్యలను తిరస్కరిస్తూ, అన్ని సర్వీసులను కార్పొరేషన్ శాఖాపరంగానే నిర్వహించబడాలని ఇప్పటికే అలా ప్రైవేటు కాంట్రాక్టర్ల నిర్వహణలోని వాటిని తగిన నోటీసు ఇచ్చి రద్దుచేయాలని ప్రతిపాదన.

<u>శ్రీ ఎరుబోతు రమణారావు, **52**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-</u>

**76/149-** సింగ్‌నగర్ - ఎల్.బి.యస్. నగర్, సుందరయ్య నగర్, పాత రాజీవ్ నగర్, కొత్త రాజీవ్ నగర్ - కండ్రిక, ప్రకాష్ నగర్, శాంతి నగర్ మరియు ఇతర కొన్ని ప్రాంతములలో గత ప్రభుత్వం పేద వారందరికీ లబ్దిదారునికి గజానికి **15** రూపాయలు, కొనుగోలుదారునికి **30** రూపాయలు చొప్పున కార్పొరేషన్ వారు డబ్బులు కట్టించుకొని పట్టాలు మంజూరు చేసినారు. కాని ఈ నాటి ప్రభుత్వం - **18** నెలలు గడిచినా గతములో డబ్బులు కట్టిన వారికి ఇంకా మిగిలిన కుటుంబాల వారికి పట్టాలు ఇవ్వనందున వారు అనేక బాధలు పడుచున్నారు. వెంటనే వారందరికీ పట్టాలు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి కాశీనాథ్, 23వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన :-

**77/150-** జి.ఓ. ప్రకారం రూ.1200/-లకే రణదీవెనగర్ వాసులకు మంచినీటి కనెక్షన్ యివ్వాల్సి వుండగా 'మెయిన్ లైన్' లేదనే కారణంగా అధికారులు కనెక్షన్స్ యివ్వడం లేదు. అందువలన 23వ డివిజన్ బడ్జెట్ నుండి రణదీవె నగర్‌లో ''వాటర్ మెయిన్ లైను'' నిర్మించేందుకు తగు కేటాయింపులు చేయాల్సిందిగా ప్రతిపాదించడమైనది.

శ్రీమతి కాజా సరోజ, 19వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**78/151-** 19వ డివిజన్‌లో వివిధ ప్రాంతాలలో మంచినీటి సరఫరా సక్రమంగా లేకపోవడం వలన తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున 19వ డివిజన్‌లో 10 హ్యాండ్ డీప్ -బోర్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**79/152-** 19వ డివిజన్‌లోని కొన్ని రోడ్లలో వున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజి లైను చిన్నది ఏర్పాటు చేయడం, ఇప్పుడు జన సాంద్రత పెరగడం వలన తరచూ డ్రైనేజి పైపు లైన్లు బ్లాక్ అవుచున్నవి. కావున బ్రహ్మానంద రెడ్డి నగర్ 5, 6 అడ్డ రోడ్లు కాజా ముసలయ్య వీధిలో 2 అడ్డ రోడ్లు, మున్సిపల్ కాలనీలో డ్రైనేజి పైపు లైన్లు సామర్థ్యం పెంచి ఏర్పాటు చేయాలి. అలాగే ఇజ్జాడ అప్పల నాయుడు వీధి నుండి భద్రయ్య వీధి వరకు ఆరు అడ్డ రోడ్లలో మరియు కాట్రగడ్డ వెంకట నారాయణ వీధిలో కొంత భాగం డ్రైనేజి పైపు లైన్లు నూతనంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**80/153-** 19వ డివిజన్ నందు ఎక్కువ హాస్పిటల్, స్కూల్సు ఎక్కువగా ఉండినవి. డివిజన్‌లో ప్రతి రోజు ట్రాఫిక్ రద్దీగా ఉండే ప్రదేశాలలో ఉన్న కొన్ని వీధి రోడ్లు చాలా పల్లంగా ఉండుట వలన వర్షా కాలం వర్షం నీరు నిల్వ ఉండి స్థానిక ప్రజలతోపాటు వివిధ అవసరరీత్యా వచ్చే ప్రజానీకం తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఈ క్రింది తెల్పిన చిన్న చిన్న రోడ్లు మెరక చేయవలసి వున్నది :

1. నరసింహనాయుడు వీధి రోడ్డు,
2. చలమల వారి వీధి రోడ్డు,
3. గోవిందరాజులు నాయుడు వీధి రోడ్డు,
4. బోయపాటి వారి వీధి,
5. దాసరివారి వీధి,
6. కాళేశ్వర రావు వీధి క్రాస్ రోడ్డు,
7. కడియాల వారి వీధి చివర రోడ్డు పూర్తి చేయాలి.

పైన తెల్పిన రోడ్లు మెరకచేసి ఎత్తు పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**81/154-** 19వ డివిజన్ నగరంనకు మధ్య కూడలి ప్రాంతమైనది. ఎక్కువగా హాస్పిటల్స్, స్కూల్సు ఎక్కువగా వుండి నిత్యం ట్రాఫిక్ రద్దీగా వుంటుంది. కాని డివిజన్‌లో కొన్ని ప్రాంతాలలోని వీధి లైట్లు సక్రమంగా వెలగకపోవడం, ట్యూబు లైట్లు కాంతి సరిపోవడం లేదు. కావున, డివిజన్‌లో అవసరమైన కొన్ని ప్రాంతాలలో తక్షణమే యం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**82/155-** గతంలో నగర ప్రజలకు ఎంతో సేవలందించి ప్రజల మన్ననలు పొందిన బాల్వాడీ టీచర్స్, వాలంటరీ సోషల్ వర్కర్స్, కమ్యూనిటీ హెల్త్ వర్కర్స్ మరియు ఇతరులను ఒక కలం పోటుతో ఆనాటి అధికార యంత్రాంగం తొలగించివేసింది. అందువలన తొలగించిన వారినందరి సేవలు నగర ప్రజలకు అందుబాటులోనికి వచ్చే విధముగా తొలగించిన వారందరినీ పనిలోనికి తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**83/156-** విజయవాడ నగరంలో అక్రమ కట్టడాలు విపరీతంగా పెరిగిపోతున్నాయి. అనుమతులులేని నిర్మాణాలు, అనధికార ఫ్లోరులు, నిర్మాణాలతో నగర ప్లానింగ్ వ్యవస్థ చిన్నాభిన్నంగా తయారైంది. భవనాలు, ఇష్టమొచ్చిన పద్ధతిలో నిర్మాణాలు జరుగుట వలన వాటికి అవసరమైన సౌకర్యములు కల్పించటం నగరపాలక సంస్థకు పెనుభారంగా మారుతుంది. అక్రమ నిర్మాణాలలో ప్లాటులను కొనుగోలు చేసిన కొనుగోలుదారులు కార్పొరేషన్ అనుమతులు లేని విషయం సరిగా తెలియక బిల్డర్ల చేతిలో పలువురు మోసపోతున్నారు. అక్రమ నిర్మాణాల వలన నగరములోని ట్రాఫిక్ మరియు పార్కింగ్ సమస్యలు తలయెత్తుతున్నవి. అందువలన అక్రమ నిర్మాణాలను అరికట్టేందుకు నగర ప్రణాళికా విభాగాన్ని కమీషనర్ ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ప్రత్యక్షంగా

పరిశీలిస్తూ, నిబంధనలను ఉల్లంఘిస్తున్ననూ, అడ్డుకోవాలని తద్వారా ఒక మంచి సమగ్రమైన ప్రణాళికా విధానం అమలు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**84/157**– **49**వ డివిజన్ పాత రాజరాజేశ్వరిపేట, జ్యుడీషియల్ కాలనీ రెండు మెయిన్ రోడ్డులకు సి.సి. డ్రెయిన్స్ నిర్మాణం చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**85/158**– **49**వ డివిజన్ సాయిబాబా గుడి రోడ్డు నుండి అల్లు అప్పల నారాయణ నగర్ మెయిన్ రోడ్డు మీదుగా రైల్వే కల్వర్టును కలుపుతూ డ్రెయిన్ నిర్మాణము ఏర్పాటు చేయాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**86/159**– **49**వ డివిజన్ పాత రాజరాజేశ్వరి పేట, కంసాలి పేట లోపలికి వెళ్ళుటకు వీలుగా ఎర్ర కట్ట పైనుంచి ఇరువైపుల అప్రోచ్ మెట్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**87/160**– బుడమేరు వరద ప్రభావం వలన అల్లూరి సీతారామరాజు సొసైటీ భాగములో క్రాస్ రోడ్లు అన్ని పాడైపోయినవి. పాడైపోయిన రోడ్లన్నీ సి.సి. రోడ్లుగా నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**88/161**– **49**వ డివిజన్‌లోని సుబ్బరాజు కాలనీ, మహంకాళమ్మ గుడి రోడ్డు మెయిన్ రోడ్డును కలుపుతూ డ్రెయిన్ నిర్మాణం చేపట్టాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**89/162**– అల్లు అప్పల నారాయణ నగర్ ఉత్తరం వైపు అవుట్ ఫాల్ డ్రెయిన్ నిర్మాణం చేయాలని మరియు బీరువాల కంపెనీ రోడ్డు నుంచి మసీదు రోడ్డు వరకు గ్రావెల్ రోడ్డు నిర్మాణము కొరకు ప్రతిపాదించుచున్నాను.

**90/163**– పాత రాజ రాజేశ్వరి పేట, సుబ్బరాజు కాలనీ, జ్యుడీషియల్ కాలనీ, అల్లు అప్పలనారాయణ నగర్, అల్లూరి సీతారామరాజు సొసైటీ ప్రజల సౌకర్యార్థం సిటీ బస్సు వెళ్ళుటకు వీలుగా ఎర్రకట్ట నుంచి పాత రాజరాజేశ్వరీ పేట మెయిన్ రోడ్డు వెడల్పుచేసి, అభివృద్ధి పర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**91/164**– నగరములో పలు రోడ్లను వెడల్పుచేయు సందర్భములో యస్.వి. ల్యాంపులు, కొన్ని ఫిట్టింగ్స్‌ను తెప్పించి యున్నాము. వాటిని స్లమ్ ఏరియా అయిన **49**వ డివిజన్‌లో ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**92/165**– **49**వ డివిజన్‌లోని సుబ్బరాజు కాలనీలో రెండు పబ్లిక్ ట్యాపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**93/166**– **10** వేల మందికిపైగా ప్రజలు నివసించే **49**వ డివిజన్ రాజ రాజేశ్వరిపేటలో మహిళల సౌకర్యార్థం ప్రసూతి వైద్యశాలను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించుచున్నాను.

**94/167**– డ్వాక్రా, సి.యం.ఇ.వై., కాంట్రాక్టు కార్మికులకు ఎమెండ్‌మెంట్ నెం. క్యూ**1/5748/2002** (కాపీ జతపర్చటమైనది) ప్రకారము అనుమతిస్తూ ఎమెండ్‌మెంటును అమలుపర్చాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ పి.గౌతమ్ రెడ్డి, **44**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**95/168**– యు.సి.డి. విభాగములో బాల్వాడీ టీచర్లు, వాలంటరీ సోషల్ వర్కర్లు, హెల్త్ వర్కర్లు గత **14** సం.ములుగా పనిచేయుచున్న నేపథ్యంలో **10-04-2003**న ఆనాటి కమీషనర్ ఏ రకమైన నోటీసు లేకుండా నోటి మాట ద్వారా **420** మందిని చట్ట విరుద్ధముగా తొలగించినారు. అనేక సందర్భములలో కౌన్సిల్ తీర్మానము చేసి బడ్జెట్‌లో వేతనాల కొరకు కేటాయింపులు చేసినా గాని వారిని రోడ్లపాలు చేసినారు. కావున, ఇప్పటికైనా **420** మందిని విధులలోనికి తీసుకోవాలని ప్రతిపాదించుచున్నాను.

96/169– గత కొన్ని సంవత్సరములుగా మన నగరపాలక సంస్థలో పనిచేయుచున్న ఎన్.యం.ఆర్. ఉద్యోగులను 5 సం.ముల సర్వీసు పైబడిన వారిని పర్మినెంటు చేయాలని రాష్ట్ర ప్రభుత్వమును కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి వీర్ల వరలక్ష్మి, 57వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

97/170– 57వ డివిజన్‌లో లోగడ 21-09-2005 బుడమేరు వరదవచ్చి, మా డివిజన్‌కు రక్షణగా వేసిన కరకట్ట తెగిపోయి తీవ్ర నష్టము కలిగించింది. ఈ విషయము పై అధికారులకు తెలుసు. ఇప్పుడు ఈ కరకట్ట ఇరిగేషన్ వారిదని కొందరు, కాదు కార్పొరేషన్ వారిదని మరికొందరు అనుకొనుచున్నారు. ఇది ఏమైననూ ఈ విషయమై ప్రజలు చాలా ఆందోళనలు చెందియున్నారు. రోజూ నా కార్యాలయమునకు వచ్చి అడిగి వెళుచున్నారు. అందువల్ల ఈ కరకట్ట నిర్మాణమునకు తక్షణమే స్పందించి, కరకట్ట నిర్మించి ప్రజలను కాపాడవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

98/171– 57వ డివిజన్‌లో 21-09-2005వ తేదీన వచ్చిన వరద ముంపు వలన రోడ్లు, డ్రైయినేజి, కాలువలు చాలా బాగా పాడైనవి. తక్షణమే స్పందించి ఈ రోడ్లు, డ్రైయినేజి వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

99/172– తిరుమలశెట్టి కాంప్లెక్స్ నుండి పటేల్ నగర్ చివరి వరకు వున్న లక్ష్మీ నగర్‌లోని రోడ్డు సిమెంటు రోడ్డు, డ్రైయిన్‌లు, నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు, 6వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

100/173– 6వ డివిజన్‌లో అంతా కొండ ప్రాంతము అగుట వల్ల ఇప్పుడు భారీగా కురుస్తున్న వర్షాల వల్ల పై నుండి వచ్చే మట్టి వచ్చి, సైడు కాలువలు అన్ని పూడుకొనిపోయి నీరు పారుదల లేక దోమలు వృద్ధిచెంది మలేరియా, విష జ్వరములు వచ్చుచున్నవి. కావున, పై ప్రాంతాలకు ఒక స్లిట్ బ్యాచ్‌లను పెట్టి అన్ని సైడు కాల్వల్లో మట్టిని తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

101/174– 6వ డివిజన్‌లో అండర్ గ్రాండ్ డ్రైయినేజి పరిస్థితి ఏమీ బాగాలేదు. ఎక్కడ చూసినా మురికినీరు రోడ్లమీద పొంగుచున్నది. డ్రైయినేజి క్లీనింగ్ మిషన్‌లు రెండు అగుట వలన అన్ని డివిజన్‌లకు సరిపోక వారం రోజులకు ఒక పూట మాత్రమే ఒక డివిజన్‌కు కేటాయిస్తున్నారు. దాని వలన ఎక్కువగా కంప్లైయింట్‌లు వచ్చిన దగ్గర టైము సరిపోవడం లేదు. అదిగాక క్లీనింగ్ మిషన్‌లు అన్ని సందులకు వెళ్ళుటకు చాలా పెద్దవి అగుట వలన చాలా ఇబ్బందిగా వున్నది. అందుచే 10 అడుగుల రోడ్లలో కూడా క్లీనింగ్ చేయుటకు రెండు చిన్నవి డ్రైయినేజి క్లీనింగ్ మిషన్‌లు కొనుగోలు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:–

102/175– ఎంతో కాలంగా దేశ ప్రజలు ఎదురుచూస్తున్న సమాచార చట్టము –2005కి పార్లమెంటు ఆమోదించింది. అక్టోబర్ 12వ తేది నుంచి అమలులోకి వచ్చింది. పరిపాలనలో పారదర్శకతకి కల్పించేందుకు రూపొందించిన ఈ చట్టం గురించి సామాన్య ప్రజలందరికీ పూర్తిగా తెలియాల్సిన అవసరం వుంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వములు ఈ దిశగా కొన్ని ప్రయత్నాలు చేస్తున్నప్పటికీ విజయవాడ నగరపాలక సంస్థ కూడా తన వంతు ప్రయత్నాలు చేయవల్సిన అవసరం వుంది. నగరపాలక సంస్థకు సంబంధించి ఏ అంశాలను ఈ చట్టము క్రింద ప్రజలు తెలుసుకోవచ్చో, ఎలా పొంద వచ్చో, అనే అంశాలను తెలియజేస్తూ నగరములోని ముఖ్య సెంటర్లలో హోర్డింగ్‌లు ఏర్పాటు చేయాలి. కార్పొరేషన్ ప్రధాన కార్యాలయంలో మరియు సర్కిల్ కార్యాలయములలో కూడా చట్టములోని ముఖ్య అంశాలను పేర్కొంటూ శాశ్వముగా వుండే విధముగా బోర్డులను వ్రాయించాలి. చట్టం గురించి ప్రజా ప్రతినిధులకు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులకు, నగరములోని వివిధ అసోసియేషన్ల ప్రతినిధులకు నగరపాలక సంస్థ ఆధ్వర్యములో అవగాహన సదస్సు ఏర్పాటు చేయాలి. కార్పొరేషన్ పరంగా ఈ చట్టాన్ని ఎలా ఉపయోగించవచ్చో ఈ సదస్సులో అధికారులు బహిరంగంగా తెలియజేయాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చెరుకూరి కృష్ణ కుమార్, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:–

**103/176–** గత కౌన్సిల్ తరువాత కమీషనర్ గారి పాలనలో విజయవాడ నగరములో అటు బ్యారేజ్ రిపేరు సందర్భములో గేట్లు ఎత్తివేయడం వలన నీరు తగ్గి ఇటు ఎండా కాలము అగుట వలన నగర ప్రజలు నీటి ఎద్దడికి ఇబ్బంది పడుతుంటే కమీషనర్ గారి వత్తిడితో ఆఫీసర్లు మోటార్లు కట్ చేయమని, లేని యెడల వాటర్ కనెక్షన్లు కట్ చేయుట వలన వారిని భయ భ్రాంతులను చేయుట జరిగింది. నగరములో దాదాపు 90% కనెక్షన్స్‌కి మోటార్లు వున్నవి. కావున మోటర్లను తొలగించకుండా తగు జాగ్రతలు తీసుకోవలసినదిగా కమీషనర్ గార్ని కోరుతూ ప్రతిపాదించడమైనది.

శ్రీ కలపాల అంబేద్కర్, 3వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**104/177–** 3వ డివిజన్‌లో గల ఎల్.ఐ.సి., కాలనీ; ఫిలిం కాలనీ; వెటర్నరీ కాలనీలలో అండర్ గ్రౌండ్ డ్రైయినేజి లేదు. కావున వెంటనే ఎస్టిమేట్స్ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**105/178–** క్రీస్తురాజపురంలో ఆర్.సి.యం. ప్రక్కన 4 క్రాస్ రోడ్లు గతములో ఎస్టిమేట్స్ తయారు చేసినారు. కావున వెంటనే వర్క్ ఆర్డర్ యిప్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**106/179–** గంగిరెడ్డుల దిబ్బ ఏరియాలో కొండపైకి కరెంటు లేక స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున కరెంటు పోల్సు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**107/180–** 3వ డివిజన్‌లో క్రీస్తురాజపురం ఏరియా మరియు అరుల్ నగర్, గంగిరెడ్డుల దిబ్బలో వాటర్‌లేక స్థానిక ప్రజలు చాలా ఇబ్బందులు పడుచున్నారు. కావున ఆ ఏరియాలో బూస్టర్స్ శాంక్షన్ చేయవలసినదిగా ప్రతిపాదించు చున్నాను.

**108/181–** కొండపైన ఉన్న ఇళ్ళకు ఇంటి పన్ను వేయుట ఆపినారు. కావున కార్పొరేషన్ వారు కొండపైన వున్న ఇళ్ళకు ఇంటి పన్ను వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**109/182–** ఇటీవల కురిసిన భారీ వర్షాల వలన పాడైపోయిన రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**110/183–** పాత కౌన్సిల్ (2000 నుండి 2005) ఆఖరి సంవత్సరపు వార్డు బడ్జెట్ యొక్క పనులు వెంటనే చేపట్టి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**111/184–** వీధి వీధికీ వున్న చెత్త కుండీలను తొలగించి అక్కడ కూడా డంపర్ ప్లేసర్‌లను ఏర్పాటు చేసి, ఇంటింటికీ తిరిగి బ్యాస్కెట్ కలెక్షన్ చేస్తున్న శానిటేషన్ విధానాలలో ప్రజలకు చాలా అపోహలున్నాయి. కొన్ని చోట్ల పది రూపాయలు వసూలు చేస్తున్నారు. ఈ విషయములో సరియైన సమాచారము లేదు. కావున శానిటేషన్ విషయములో సమగ్రముగా చర్చించి సరియైన నిర్ణయము తీసుకొని ప్రజలకు అవగాహన కల్పించి, నగరములో శానిటేషన్ సమస్యకు పరిష్కారము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**112/185–** గురునానక్ కాలనీ రోడ్డు నుండి కరెన్సీ నగర్ వరకు గల పంట కాలువ నిర్మాణాన్ని వెంటనే చేపట్టి పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**113/186–** ఆటోనగర్‌లోని 6వ అడ్డ రోడ్డు, సుభాష్ చంద్రబోస్ రోడ్డు, యస్.ఆర్.యం.టి. వెనుక రోడ్డు, సాబూ ఆటోమొబైల్స్ ఎదురు రోడ్డు, టెలిఫోన్ ఎక్సేంజి వెనుక వైపు రోడ్డు మొదలైన ఏరియాలలో నివసించే పేద ప్రజలందరకూ మంచి నీటి పంపులు, కరెంటు సౌకర్యము కల్పించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

114/187–ఆటోనగర్ 'ఐలా' ఏరియాలో (2వ వార్డులో భాగం) అనేక సంవత్సరముల నుండి నివాసములు ఏర్పాటు చేసుకొని నివసించుచున్న పేద ప్రజల ఇళ్ళు తొలగించుటకు 'ఐలా' వారు చేస్తున్న చర్యలను ఆపాలని ఈ విషయములో రాష్ట్ర ప్రభుత్వము యొక్క ఆలోచనలు, ఆశయాలను ఆదేశాలను గౌరవించి ప్రత్యామ్నాయముగా వారికి పక్కా ఇళ్ళు నిర్మించి, రోడ్లు, మంచినీరు, డ్రెయినేజి, కరెంటు, మరుగుదొడ్లు, పాఠశాలలు, ఆసుపత్రులు మొదలైన సౌకర్యములు కల్పించిన తరువాత మాత్రమే వారిని అక్కడ నుండి తరలించాలని తీర్మానించి 'ఐలా' వారికి తెలియపర్చాలని ప్రతిపాదించుచున్నాను.

115/188–పాడైపోయిన మంచినీటి పైపు లైనుల స్థానములో ఏర్పాటుచేసిన క్రొత్త పైపు లైనుల నుండి కనెక్షన్లు మార్చుటకు ఏ విధమైన ఫీజులు వసూలు చేయకుండా లైను మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

116/189–పన్ను లేని ప్రతి ఇంటికీ పన్నులు వేసి డోర్ నెంబర్లు ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ మాగంటి వెంకట నరసింహారావు, 17వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

117/190–17వ డివిజన్‌లో గ్రీన్ ల్యాండ్ హోటల్ ప్రక్కన గల 134/5 ఎలక్ట్రికల్ పోలు వరకు గల అవుట్ ఫాల్ డ్రెయిన్‌ను రిపేరు చేసి, పాడైపోయిన శ్లాబులను మార్చవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

118/191–17వ డివిజన్ నందు పోలీస్ క్వార్టర్స్ క్యాంపస్‌లో మెయిన్ రోడ్డు మరియు అడ్డ రోడ్డులకు సిమెంటు రోడ్డులు వేసి డ్రెయినేజి నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

119/192–17వ డివిజన్ నందు మౌలీసాహెబ్ వీధికి సిమెంటు రోడ్డు వేసి, డ్రెయిన్ నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

120/193–17వ డివిజన్ నందు సామినేని విష్ణువర్ధన రావు గారి వీధికి సిమెంటు రోడ్డు వేసి, డ్రెయినేజి నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

121/194–17వ డివిజన్ నందు బుర్రి సునీత వీధికి (సిద్ధార్థ మహిళా కాలేజి రోడ్డు) సిమెంటు రోడ్డువేసి, డ్రెయినేజి నిర్మాణము చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ శిష్ట్లా రామలింగమూర్తి, 51వ మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

122/195–న్యూ అయోధ్య నగర్ నందలి మెయిన్ రోడ్డునకు రామలింగేశ్వరపేట మెయిన్ రోడ్డునకు మధ్య గల అడ్డ సందులన్నిటికీ తారు రోడ్లు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

123/196–న్యూ అయోధ్య నగర్ మెయిన్ రోడ్డునకు మరియు రామలింగేశ్వర పేట మెయిన్ రోడ్డులోని అన్ని కరెంటు స్థంభములకు ఎం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

124/197–శాంతి నగర్‌లోని పాత సిమెంట్ ఫ్యాక్టరీ వే బ్రిడ్జి గేటు వద్ద నుండి బసవతారక నగర్ గల మెయిన్ రోడ్డునకు యం.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

125/198-న్యూ అయోధ్య నగర్ మెయిన్ రోడ్డునకు బి.టి. రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

పై పనులన్నియు కార్పొరేషన్ 2005-2006 బడ్జెట్ నందు పొందుపర్చిన పాత 22వ డివిజన్ మరియు ప్రస్తుతపు 51వ డివిజన్ బడ్జెట్ నుండే భరించవచ్చును.

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

అందరు వార్డు మెంబర్లకు.

నకలు:-మేయరు గారికి,

,, ఎక్స్-అఫిషియో మెంబర్లకు.

,, డిప్యూటీ మేయరు గారికి,

,, కమీషనరు గారికి మరియు అదనపు కమీషనరు (జనరల్) గారికి,

,, ఎగ్జామినర్ గారికి మరియు అందరు అధికారులకు,

,, అందరు సూపరింటెండెంటులకు,

,, జోనల్ మేనేజర్ గారికి, ఇండస్ట్రియల్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ కార్పోరేషన్, ఇండస్ట్రియల్ ఎస్టేట్స్, విజయవాడ-10

,, నోటీసు బోర్డునకు.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన **1955** హైదరాబాద్ మునిసిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్–**88**(జె) ననుసరించి సప్లిమెంటరీ ఎజెండాలోని అదనపు అంశములు

శ్రీ మహాదేవు అప్పాజీరావు, 38వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

126/199- ఒన్ టౌన్ ప్రాంతము నందు గల అవుట్‌ఫాల్ డ్రెయిన్స్ నందు గల సిల్ట్ పేరుకుపోవడం కారణంగా గణపతిరావు రోడ్డు, గులాంమొహిద్దీన్ స్ట్రీట్, సుబ్బరామయ్య వీధి, డ్రెయిన్ వీధులు మరియు మహంతీపురం మరియు చిన్న వీధులలో వర్షపు నీరు ప్రజులకు తీవ్ర అసౌకర్యం కలుగుతున్నది. కావున తక్షణం అవుట్‌ఫాల్ డ్రయిన్ నందు గల సిల్ట్‌ను యుద్ధ ప్రాతిపదికన తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి అన్నే ప్రసన్న, 4వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

127/200- గుణదల 4వ డివిజనులో పడవల రేవు ప్రాంతమైన దేవినేని నగర్ కొండ ప్రాంతము రోడ్డు సరిగా లేక అక్కడ ప్రజలు 10 సంవత్సరముల నుండి ఇబ్బంది పడుచున్నారు. కావున రోడ్డు వేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

128/201- 4వ డివిజను మాచవరం ప్రాంతమైన అనగా మాచవరం డౌను నుండి పడవలరేవు సెంటరు వరకు ఏలూరు రోడ్డు విస్తరణ జరిగివున్నది. అప్రోచ్ రోడ్డు కలపకపోవుటచే ప్రజలు ట్రాఫిక్‌తో ఇబ్బంది పడుచున్నారు. కావున అప్రోచ్ రోడ్స్ కలుపవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

129/202- మాచవరం కార్మీక నగర్‌లో రోడ్డు నెం.1 కొండ ప్రాంతము పైన నివసిస్తున్న ప్రజలు పైకి వెళ్ళుటకు మెట్ల మార్గము పాడైపోయి వున్నది. సరియైన రోడ్డు, మెట్లు సరిగా లేకపోవుటచే ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున అక్కడ రోడ్డు, మెట్ల మార్గం డిస్టర్బ్‌చేసి నూతనంగా రోడ్డు నిర్మాణం చేయవలసి వున్నది. కావున త్వరగా రోడ్డు వేయవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చిగురుపాటి బాబూరావు, 55వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

130/203- నగరములో దోమల అదుపుకు, మలేరియా నివారణకు సమగ్రమైన చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

131/204- 55వ డివిజన్‌లోని శాంతినగర్‌లో దెబ్బతిన్న తారు రోడ్లు అన్నింటిని అభివృద్ధిపర్చుటకు తక్షణమే తగు చర్యలు తీసుకోవలసినదిగాను, 2006 ఫిబ్రవరి లోపు పూర్తి చేయుటకు చర్యలు గైకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

132/205- 55వ డివిజన్ ఆంధ్రప్రభ కాలనీ, వశిష్ట కాలనీ, కనకదుర్గా నగర్, ఆంధ్ర జ్యోతి, పత్రిక కాలనీలకు మంచి నీటి సరఫరా చేయుటకు నీటి సరఫరా లైన్లు ఏర్పాటు చేయవలసినదిగాను, నాలుగు నెలల్లోగా చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

133/206- 55వ డివిజన్ శాంతినగర్ ఏరియాలో రీడింగ్ రూము ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

134/207- 55వ డివిజన్‌లోని డ్రెయిన్ల రిపేర్లు చేయుటకు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

135/208- పాత 23వ డివిజన్ బడ్జెట్‌లో భాగంగా టెండర్లు పిలిచి రద్దుపరిచిన 104, 103, 109, 114, 138, 151, 143 (గ్రౌండ్) బ్లాకుల రోడ్లకు తిరిగి టెండర్లు పిలిచి 2006 జనవరిలోగా తారు రోడ్లను అభివృద్ధి పర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

136/209- పాయకాపురం ప్రాంతంలో (55,56,57,58,59 డివిజన్లు) జనన మరణ నమోదు కార్యాలయాన్ని ప్రత్యేకంగా ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

137/210- 55వ డివిజన్ శాంతి నగర్‌లో గల ప్రకాష్ నగర్ (సౌత్) నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను ప్రాథమికోన్నత పాఠశాలగా అప్‌గ్రేడ్ చేయుటకు చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ చెరుకూరి క్రిష్ణకుమార్, డిప్యూటీ మేయరు గారి ప్రతిపాదన:-

138/211-విజయవాడ నగరములో కమీషనరు పాలనలో నగరములోని అత్యవసర విభాగాలైన వాడ్ వాటర్ వర్క్సు, వీధి దీపాలు మరియు వెహికల్ డిపో, అండర్ గ్రౌండు డ్రైనేజీలను ప్రయివేటీకరించడం వలన అనేక నష్టాలున్నాయి. గతములో వీధి దీపాల విభాగాన్ని ప్రయివేటీకరించడంవల్ల లోపబూయిష్టముగా ప్రజల నుంచి కంప్లయింట్సు వ్యతిరేకత ఎక్కువైనది. ఈ ప్రయివేటీకరణ వలన ప్రజలకు మంచి కన్నా నష్టం చేర్చినట్లవుతుంది. కావున పైన పేర్కొన్న విభాగాల్ని ప్రయివేటీకరించే టెండర్లను రద్దు పర్చవల్సిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్, 50వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

139/212- కేదారేశ్వరి పేట నందు గల ఖుద్దూస్ నగర్, కె.సి.పి.కాలనీ 5, 6, 7 మరియు 8వ లైనులలో అండర్ గ్రౌండు డ్రైనేజి సిస్టమ్ మరియు వాటర్ పైపు లైన్సును ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

140/213-ఖుద్దూస్ నగర్, కె.సి.పి.కాలనీ నందు గల ఖాళీ స్థలము నందు మెటర్నిటీ హాస్పిటల్‌ను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కోనేరు రమాదేవి, 9వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

141/214- 9వ డివిజనులో గల మారుతీ కో-ఆపరేటీవ్ కాలనీ, విజయ నగర్ కాలనీ, ఆర్.ఆర్.గార్డెన్స్‌లో రోడ్లకు సైడు డ్రైన్స్ లేక పోవుట వలన వర్షపు నీరు అక్కడ నివసిస్తున్న గృహవాసులు వాడిన నీరు అంతా రోడ్డుమీద ఉండి పోవుచున్నది. కావున సైడు డ్రైన్లు నిర్మించునట్లు తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

142/215 - 9వ డివిజనులో గల హైస్కూల్ రోడ్డు చివర ఆర్.ఆర్.గార్డెన్స్ మెయిన్ రోడ్డు 80 అడుగుల రోడ్డులో ట్యూబ్‌లైట్సు ఉన్నాయి, అవి వెలుతురు చాలక రాత్రి సమయాల్లో మహిళల మెడలోని గొలుసుల దొంగతనాలు ఎక్కువగా జరుగుచున్నవి. కనుక ఆ రోడ్డులో యం.వి.ల్యాంప్ లైట్లు వేయునట్లు తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి, 47వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

143/216- 47వ డివిజను నందు గల తాడంకి వారి వీధిలోని తాడేపల్లి రాఘవ నారాయణ శాస్త్రి స్కూలు భవనం పూర్తిగా శిధిలావస్థకు చేరుకుని పడిపోవుటకు సిద్ధముగా ఉన్నది. అందువలన దానిని తిరిగి నిర్మాణము కొరకు ప్రతిపాదించుచున్నాను.

144/217- 47వ డివిజను నందు జి.యస్.రాజు రోడ్డులోని ఖర్మల భవనంలోని పడమర దిక్కున ఉన్న గదులు పూర్తిగా పాడై పోయినవి. ప్రజలకు అసౌకర్యముగా ఉన్నవి. కావున తక్షణం మరమ్మత్తులు చేయించవలసిందిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ మాగంటి వెంకట నరసింహా రావు, 17వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

145/218- గాంధీ కాలనీలో గల గ్రీన్ ల్యాండ్ హోటల్ వెనుక స్లమ్ ఏరియా నందు త్రాగు నీటి పైపు లైను మరియు వాటర్ ట్యాపులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

146/219- మహాత్మాగాంధీ రోడ్డు, ఎ.ఆర్.గ్రౌండ్స్ హెడ్ క్వార్టర్స్ నందు త్రాగు నీటి పైపు లైను మరియు వాటర్ ట్యాపులను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ కోగంటి విమలకుమారి, 13వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

147/220- 13వ డివిజను పరిధిలో గల నేషనల్ హైవే నుండి పటమటలంక వెళ్ళు మెయిన్ రోడ్డు పాడైపోయి చాలా అధ్వాన్న స్థితిలో ఉన్నది. ఆ ప్రాంత ప్రజలు చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున ఆ రోడ్డు బాగు చేయించి ఎత్తు పెంచి సైడు డ్రైనేజి నిర్మించి హాట్ మిక్చరుతో తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

148/221- 13వ డివిజన్ పరిధిలో గల మధర్ థెరిస్సా సర్కిల్ నుండి 10సి క్వార్టర్స్ రోడ్డు చాలా పాడైపోయినది. సైడు డ్రైనేజి కాలువ నిర్మించి హాట్ మిక్చర్‌తో తారు రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పి.దుర్గా భవాని, 53వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

149/222-స్థానిక 53వ డివిజనులోని ఈ క్రింది తెలియజేసిన రోడ్లు పాడైపోయి నివాసితులు ఇబ్బంది పడుచున్నారు.

1. రామకృష్ణాపురం పడమరవైపు (ఫ్లై-ఓవరుకు) మొదటి రోడ్డు, కళ్ళేపల్లి వారి వీధి, గొట్టిముక్కల వారి వీధి మరియు గొట్టుముక్కల వారి వీధి ప్రక్క వీధి సి.సి.రోడ్లు.
2. దేవినగర్ మొదటి రోడ్డు, మొదటి, రెండవ క్రాస్ రోడ్లు, 6,7 రోడ్లు- సి.సి.రోడ్లు
3. సింగ్‌నగర్ 1 నుండి 8 బ్లాకుల్లోని రోడ్లు - బి.టి.రోడ్లు.
4. సింగ్‌నగర్ 17 నుంచి 22, 29 మరియు 30 బ్లాకులో రోడ్లు - బి.టి.రోడ్లు.
5. రామకృష్ణాపురం గురుకుల విద్యాలయం రోడ్లు, క్రాస్ రోడ్లు మరియు అద్దంకి శ్రీరామ మూర్తి వీధి - సి.సి.రోడ్లు.

కావున పై రోడ్లను వెను వెంటనే వేయించవలసిందిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

శ్రీ ముసునూరి సుబ్బారావు, 2వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :-

**150/223**- రామవరప్పాడు రింగు రోడ్డు బాబూ జగజ్జీవన్‌రామ్ విగ్రహంకు ఉత్తరం వైపున నిర్మించ తలపెట్టిన ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నిర్మాణాన్ని నవంబరు **15, 2005**లోగా ఆపివేసి రోడ్డు నిర్మించాలని కోర్టు ఉత్తర్వులు వచ్చాయని తెలిసింది.

సదరు ఏరియాలో రోడ్డును మూసివేసి ట్రాఫిక్ పోలీసు స్టేషన్ కట్టడం వలన యాక్సిడెంట్స్ ఎక్కువగా జరుగుచున్నాయి. ఈ విషయాన్ని ఇంతకు ముందు అనేకసార్లు మన కౌన్సిల్‌లో చర్చించి అక్కడ రోడ్డు నిర్మించాలని తీర్మానాలు కూడా చేసినాము. కాని అధికారులు చర్యలు తీసుకోలేదు.

ఇప్పుడు కోర్టు ఆర్డరు కూడా వచ్చినందున అక్కడ వున్న అసంపూర్తి నిర్మాణాలను తొలగించి ఆర్.అండ్ బి వారికి స్థలాన్ని అప్పగించి రోడ్డు నిర్మాణం చేయు విధంగా తీర్మానించాలని, సదరు తీర్మానాన్ని ఛీఫ్ సెక్రటరీ గారికి; ఆర్.అండ్ బి. మంత్రి గారికి; ఆర్.అండ్ బి. సెక్రటరీ గారికి; మున్సిపల్ మంత్రి గారికి; మున్సిపల్ సెక్రటరీ గారికి; కృష్ణా జిల్లా కలెక్టరు గారికి; సబ్-కలెక్టర్ గారికి; పోలీసు కమీషనర్ గారికి పంపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**151/224** -2వ డివిజన్ వివిధ ఏరియాలలో **10** పబ్లిక్ ట్యాపులు, **10** డీప్-బోర్లు వేయగలందులకు ప్రతిపాదించుచున్నాను.

**152/225**- 2వ డివిజన్ శ్రీనివాస నగర్, బ్యాంక్ కాలనీ భారత్ నగర్, సి.టి.ఓ., కాలనీ, సుబ్బారావు కాలనీ, విజయలక్ష్మి కాలనీ, గురునానక్ కాలనీ, ఎ.పి.ఐ.ఐ.సి., కాలనీలలో ప్రతి నాలుగు రోడ్ల సెంటర్‌లలో ఒక యస్.వి. ల్యాంపును ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**153/226**- 2వ డివిజన్ శ్రీనివాస నగర్‌లో నిరుపయోగముగా వున్న ఖాళీ స్థలంలో (నగరపాలక సంస్థ యొక్క) జిమ్ బిల్డింగ్‌ను ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**154/227**- 2వ డివిజన్ బ్యాంకు కాలనీలో నగరపాలక సంస్థ యొక్క ఖాళీ స్థలం పల్లపు ప్రాంతంలో వున్నది. ఇక్కడ మురుగు నీరు నిలిచి దోమలు విపరీతముగా పెరుగుచున్నది. కావున సదరు స్థలాన్ని మెరకచేసి ''వాకర్స్ ట్రాకు'' ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**155/228**- 2వ డివిజన విజయనగర్ కాలనీ, మైత్రేయ నగర్, హరిజనవాడ, క్రిష్టియన్‌పేట తదితర ఏరియాలలో వీధి దీపాలు ఏర్పాటు చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**156/229**- 2వ డివిజన్ వెటర్నరీ కాలనీ, ఎన్.టి.ఆర్. కాలనీల నుండి గుణదల ఏలూరు రోడ్డు వరకూ గల ఏరియాలో మరియు మహానాడు రోడ్డు నుండి కరెన్సీ నగర్‌ల మద్య గల ఏరియాలో భూగర్భ డ్రైయినేజి సౌకర్యం కల్పించుటకు ప్రతిపాదించుచున్నాను.

**157/230**- 2వ డివిజన్ ఏరియాలో గల వివిధ కాలనీలలోని నగరపాలక సంస్థ యొక్క ఖాళీ స్థలాలను మెరకచేసి ప్రహరీ గోడలు కట్టి, మొక్కలునాటి ఉద్యానవనాలుగా తీర్చిదిద్దుటకు ప్రతిపాదించుచున్నాను.

**158/231**- 2వ డివిజన్ శ్రీనివాస నగర్, బ్యాంకు కాలనీలలో ఎన్.సి.సి., మెయిన్ రోడ్డు మరియు **8** అడ్డ రోడ్డులను తారు రోడ్లుగా వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**159/232**- 2వ డివిజన్ భారతీనగర్ మెయిన్ రోడ్డు చివర రోడ్డును బి.టి. రోడ్డుగా వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**160/233**- 2వ డివిజన్ విజయలక్ష్మి కాలనీలో మొత్తం తారు రోడ్లు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**161/234** -2వ డివిజన్ సుబ్బారావు కాలనీలో మొత్తం రోడ్లకు బి.టి. వేసి అభివృద్ధి చేయుటకు ప్రతిపాదించుచున్నాను.

**162/235–** 2వ డివిజన్ కామినేని నగర్‌లో రబ్బిష్ రోడ్లు చాలా అధ్వాన్న పరిస్థితిలో వున్నాయి. వర్షాలు వస్తే నడిచే పరిస్థితి లేదు. కావున అత్యవసరంగా తారు రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**163/236–** 2వ డివిజన్ సి.టి.ఓ. కాలనీలో రెండు కల్వర్టులు ఏర్పాటుచేసి తారు రోడ్లు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీ దాసరి దాస్ ప్రకాష్, 16వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–

**164/237–** 16వ డివిజన్‌లో గత 15 సంవత్సరములుగా కనకదుర్గ వారధి కట్ట హైవే పై నుండి దారికి గతంలో ర్యాంపు వుండేది. దాన్ని హైవే వారు కొండ రాళ్ళతో పేర్చివేశారు. స్థానిక ప్రజలు కట్ట ఎక్కటానికి చాలా యిబ్బందులు పడుతున్నారు. వృద్ధులు, పిల్లలు రాళ్ళ మీద నుండి కట్ట ఎక్కలేక చాలాసార్లు గాయాల పాలయ్యారు. దీని వలన ప్రజలకి తీవ్ర ఇబ్బందులు ఎదురవుతున్నాయి. అప్రోచ్ మెట్లు ఏర్పాటుచేస్తే స్కూలు పిల్లలు, వృద్ధులు, మహిళలు ప్రతి రోజు వేల మంది ఇదే మార్గం గుండా కట్ట ఎక్కుతారు (సిమెంటు గోడౌన్ భాగం కోరెనామయ్య వీధి హైవే రింగ్ సర్కిల్ దగ్గర). కావున, వెంటనే కట్ట పై నుంచి అప్రోచ్ మెట్లు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

**165/238–** 16వ డివిజన్‌లో స్థానిక ప్రజలు మంచినీటి సమస్యను తీవ్రంగా ఎదుర్కొంటున్నారు. ఇక్కడి ప్రజలు అంతా కూలి, ముఠా పనులు చేసుకొని జీవనం సాగిస్తున్నారు. ఇక్కడ షుమారు 12 వేల మంది జనాభా నివసిస్తున్నారు. వీరందరికీ సరిపడా మంచినీరు అందడం లేదు. కావున 16వ డివిజన్‌లో 20 డీప్–బోరులను ఏర్పాటుచేసి స్థానిక ప్రజలకి మంచినీటి సమస్యను నివారించగలరని ప్రతిపాదన.

శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్, 14వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు :–

**166/239–** కృష్ణా నది పరివాహక ప్రాంతమైన 14వ డివిజన్ రామలింగేశ్వర నగర్‌లో మంచినీటి సమస్య తీవ్రంగా వుంది. త్రాగునీటి కోసం ప్రజలు అనేక ఇబ్బందులకు గురియగుచున్నారు. 25 వేలకు పైగా జనాభా వున్న ప్రాంతం, విస్తీర్ణంరీత్యా 30 పబ్లిక్ ట్యాపులు మంజూరు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**167/240–** 14వ డివిజన్‌లో అండర్ గ్రౌండ్ డ్రైనేజి పరిస్థితి ''ఎక్కడ వేసిన గొంగళి'' అన్నట్లుగా వుంది. అండర్ గ్రౌండ్ డ్రైనేజికి సంబంధించి 30% పనులు మాత్రమే పూర్తి అయినవి. పూర్తి స్థాయిలో రోడ్ల నిర్మాణము పూర్తి గావించి, అండర్ గ్రౌండ్ డ్రైనేజి సౌకర్యాన్ని పూర్తి స్థాయిలో నిర్మాణము చేయాలని ప్రతిపాదించడమైనది.

**168/241–** 25 వేలకు పైబడి జనాభావున్న రామలింగేశ్వర నగర్ ప్రాంతంలో మధ్య తరగతి, పేద ప్రజలు ఎక్కువగా నివసిస్తున్నారు. వీరిలో అత్యధికులు మోటారు రంగమైన లారీ, ఆటో రంగంపైన ఆధారపడి జీవించేవారు వున్నారు. నిరక్షరాస్యత ఎక్కువగా ఉండుట వలన ఎయిడ్స్‌పట్ల అవగాహనలేక హెచ్.ఐ.వి.+విఇ కేసులు అనేకం బయల్పడినవి. అలాగే ఇతర ప్రాణాంతకమైన వ్యాధులైన టి.బి. మరియు విష జ్వరాలను అరికట్టేందుకు 14వ డివిజనులో మున్సిపల్ పబ్లిక్ హెల్త్ సెంటర్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

**169/242–** జాతీయ రహదారి (ఎన్.హెచ్.5) – మహాత్మా గాంధీ రోడ్డును కలుపుతూ స్క్రూ బ్రిడ్జి – నేతాజి సుభాస్ చంద్రబోస్ వంతెన మధ్య భాగములో రద్దీ పెరిగినరీత్యా ప్రజా సౌకర్యార్థం మరియొక వంతెనను నిర్మించాలని ప్రతిపాదించడమైనది.

**170/243–** 14వ డివిజన్‌లో ఇటీవల కురిసిన భారీ వర్షాలు, వరదల రీత్యా రోడ్లు, డ్రైన్స్, కల్వర్టులు అన్నీ పాడైపోయినవి. పాడైపోయినవన్నీ రిపేరులు చేయాలని ప్రతిపాదించడమైనది.

**171/244–** 14వ డివిజన్‌లో 10 సెంటర్స్‌లో యస్.వి. ల్యాంపులు వేయాలని ప్రతిపాదించడమైనది.

**172/245–** స్క్రూ బ్రిడ్జి సెంటర్‌లో (14వ డివిజన్) ట్రాఫిక్ రద్దీ రీత్యా హైమాస్ట్ లైటింగ్‌ను ఏర్పాటు చేయాలని ప్రతిపాదించడమైనది.

శ్రీ బుద్దా జగన్నాథం, 25వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

173/246- 25వ డివిజన్ నందు గల అడపా రాములు మునిసిపల్ స్కూల్‌నందు పిల్లలకు ఆట స్థలము లేక రోడ్లు మీద ఆడుకొనుచున్నారు. కావున ఎదురుగా ఉన్న గణపతిరావు పాత్రుడు పార్కు నందు సగభాగములు స్కూలు భవనం నిర్మించి మిగతా సగభాగము ఆట స్థలముగా ఉపయోగించుకొనవచ్చును. అదే విధంగా అడపా రాములు మునిసిపల్ స్కూల్ శిధిలావస్థలో ఉంది. కావున ఆ స్థలము నందు కమ్యూనిటిహాలు నిర్మించవలసినదిగా పత్రిపాదించుచున్నాను.

174/247- 25వ డివిజన్ మల్లిఖార్జునపేటలో గల ఉప్పరవాగు, ఆకులవారి వీధి తదితర ప్రాంతములలో శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానము నుండి వచ్చే వాడకపు నీరు, మురుగు, చెత్త పైన తెలిపిన ప్రాంతములలో ఇళ్ళకు వచ్చి తీవ్ర దుర్గంధము ఏర్పడుతున్నది. కావున కొంత ప్రాంతము వరకు నిర్మించి వదిలిన కాలువలను పూర్తిచేయగలరని ప్రతిపాదించుచున్నాను.

175/248- 25వ డివిజన్‌లో గల బుద్దా రాములు సందులో మరియు మల్లిఖార్జున వీధిలో గల మరుగుదొడ్లు ఇళ్ళ మధ్య కలవు. ఈ మరుగుదొడ్లు స్థానిక ప్రజలకు ఎవరికీ ఉపయోగపడకపోగా, తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. కావున మరుగుదొడ్లు తొలగించి ఆ స్థలమునందు గ్రంధాలయము మరియు రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేయగలరని ప్రతిపాదించుచున్నాను.

176/249- 25వ డివిజన్‌లో గల మొత్తము కాలువలకు, మెట్లకు మరమత్తులు మరియు కొండ ప్రాంతములోఉన్న రిటైనింగ్ వాల్స్ పున:నిర్మాణము చేపట్టగలరని ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్,18వ వార్డు మెంబరు గారి ప్రతిపానలు:-

177/250- 18వ డివిజన్ ఉడ్‌పేట ఆర్.సి.యం.చర్చి రోడ్డులో ఉత్తరం వైపున ఉన్న పబ్లిక్ కుళాయిలను ప్రజల సౌకర్యార్ధం సి.సి.రోడ్డు దక్షణం వైపు స్లమ్ ఏరియా వైపునకు, పై మూడు కళాయిలను మార్చవలసినదిగా మరియు జాన్ వీధి, జక్రయ్య వీధి, గంగానమ్మ వీధులలో(బాడవపేట) గల పబ్లిక్ కుళాయిలకు ప్లాట్‌పారంలను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

178/251- 18వ డివిజన్‌లో నెహ్రూ నగర్, చాట్రగడ్డ బాబూరావు వీధిలో ఇపఎటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ మరియు రోడ్డు వేసియుండలేదు. కనుక చాట్రగడ్డ బాబూరావు వీధి, తరగటూరి భాస్కరరావు ఇంటి వద్దనుండి సి.హెచ్.సుధాకర్ ఇంటి వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైప్‌లైన్ వేసి సి.సి.రోడ్డు నిర్మించి సైడ్ డ్రైన్స్ ప్రజల సౌకర్యార్ధం వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

179/252- 18వ డివిజన్‌లో గల దత్తి కనకారావు వీధిలో గతంలో వేసిన సిమెంట్ రోడ్డు, పల్లం అవుట వలన చిన్నపాటి వర్షం వచ్చినా ఆ రోడ్డుపై నీరు నిలుచుట వలన ప్రజలు నడుచుటకు తీవ్ర అసౌకర్యం కలుగుతుంది. కావున ఆ రోడ్డును రెండు అడుగులు ఎత్తుకుపెంచి డా.యం.ఎస్.రాజు గారి ఇంటి వద్ద నుండి యం.కె.గాంధీ పబ్లిక్ స్కూల్ మీదగా బాడవపేటలో జాన్‌వీధి, నాలుగురోడ్ల కూడలి వరకు ఎత్తు పెంచి సి.సి.రోడ్డు వేసి సైడ్ డ్రెయిన్లు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

180/253- 18వ డివిజన్ దున్న పున్నయ్య వీధిలో మొగల్‌రాజపురం డొంక రోడ్డు, ఎలిమెంటరీ స్కూల్ దగ్గర నుండి ఉడ్‌పేట, బాబూ జగజ్జీవన్‌రామ్ గ్రంధాలయం వరకు అండర్ గ్రౌండ్ డ్రైనేజీ పైపులు క్రొత్తగా నిర్మించి బి.టి.రోడ్డు పాడైపోయినందువల్ల సి.సి.రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

181/254- 18వ డివిజన్ ఉడ్‌పేట, మీసాలవారి వీధి మరియు తాళ్ళూరి యాకోబువారి వీధి, జర్రి పోతుల చిన ఏసువారి వీధులలో అండర్‌గ్రౌండ్ డ్రైనేజి పైపులు పూర్తిగా దెబ్బతినటంవల్ల మరియు నిత్యం డ్రెయిన్ వాటర్ రోడ్లపై ప్రవహించటం వలన ప్రజలకు తీవ్ర ఇబ్బందిగా ఉంటుంది. కావున డ్రైనేజి పైపులు చిన్నవి తీసివేసి పెద్ద పైపులు (12 అంగుళముల) ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

182/255- 18వ డివిజన్‌లో గల లబ్బీపేట, టి.వెంకటేశ్వరరావు వీధిలో సైడు డ్రెయిన్‌లు లేక పోవుటవలన సి.సి.రోడ్ల పైనే వర్షపునీరు నిలిచిపోవుట వలన ప్రజలకు తీవ్రమైన అసౌకర్యం కలుగుచున్నది. తక్షణం సైడ్ డ్రెయిన్‌లు నిర్మించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించటమైనది.

183/256- 18వ డివిజన్, న్యూ గిరిపురం, గిరిపురం, ఉడ్‌పేట, బాడవపేటలలో, ఇస్మాయిల్‌గారి వీధి, డిల్లి కోటమ్మగారి వీధి, బోడ్డు సుందరంగారి వీధి, కొడాలి ఇస్మాయిల్‌గారి వీధి, ఖమ్మంపాటి మోషగారి వీధి, జాన్ వీధి, జక్రయ్యగారి వీధి, గంగానమ్మగుడి వీధి, ఆర్.సి.యం.చర్చి వీధి, సెవెంత్ డే చర్చి వీధి, బాప్టిస్ట్ చర్చి వీధులలో సి.సి.రోడ్లు మరియు పిన్నమనేనివారి వీధి, మధుగార్డెన్ నుండి న్యూ గిరిపురం, కమ్యూనిటిహాల్ వరకు గోతుల రోడ్లు వల్ల వర్షపునీరు నిలుచుటవల్ల వాహన యజమానులు, ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురి అవుచున్నారు. వెంటనే పై రోడ్లను యుద్ధప్రాతిపదికన రోడ్లు, మరమ్మత్తులు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ బొడ్డు అప్పలనాయుడు, 15వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

184/257- 15వ డివిజన్‌లోని మురుగునీరు మొత్తం కృష్ణానదిలో కలిసే భూపేష్ గుప్తా నగర్‌లోని అవుట్‌పాల్ డ్రెయిన్‌కు గల <u>"గోడలు"</u> ఇటీవల వరదల కారణంగా పడిపోయి మట్టి కోతకు గురి అగుచున్నది మరింత ప్రమాదము జరుగకముందే తక్షణం యుద్దప్రాతిపదికన గోడలు నిర్మాణం జరుపవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

185/258- 14వ డివిజన్‌లోని గీతానగర్ కరకట్ట నుండి 15వ డివిజన్ భూపేష్ గుప్తా నగర్ స్వర్గపూరి ప్రక్కన వెళ్ళు దారిలో కరెంటు స్థంభములు కలవు, కాని లైట్లు లేక చీకటిగా ఉండి దొంగతనములు జరిగే అవకాశము ఉన్నందున యం.వి.ల్యాంపులు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

186/259- 15వ డివిజన్‌లో మార్కెట్ కాంప్లెక్సు ఉన్నందున నిత్యం వ్యాపారులు, కొనుగోలుదారులతో కిక్కిరిసి ఉండే ఈ ప్రాంతములో మూత్రశాలలు లేక ప్రజలు పలు ఇబ్బందులు పడుచున్నారు. కనుక వెంటనే ఐస్ ఫ్యాక్టరి గోడ వైపుగల స్థలములో మూడు లేక నాలుగు సీటర్ పబ్లిక్ మూత్రశాలను నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

187/260- 15వ డివిజన్‌లో శానిటరీ కార్యాలయము, మహిళల శిశు కేంద్రం, ఉప్పలపాటి రామచంద్రరాజు భవనం (రీడింగ్‌రూమ్)లు కలవు. ఈ కార్యాలయములచుట్టు ఉన్న ప్రహారిగోడ ఎత్తు లేక ఆకతాయిలు కార్యాలయములోనికి వచ్చి పలు అసాంఘిక కార్యాకలాపాలు చేయుట జరుగుచున్నది. కనుక గోడ ఎత్తును పెంచవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ( ఈ గోడ ఎత్తు పెంచుటకు గత కార్పోరేటర్ బడ్జెట్ నుండి ఆమోదం కూడ లభించినది.)

శ్రీ గోగుల రమణారావు, 54వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

188/261-గత సెప్టెంబరు నెలలో వచ్చిన వరదలకు బుడమేరు పొంగి, అజిత్‌సింగ్‌నగర్, పాయకాపురం మొదలగు ప్రాంతములలో చాలా ఇళ్ళు మునిగి పదిరోజులపాటు ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొన్నారు. వారికి రాష్ట్ర ప్రభుత్వము ఆర్థిక సహాయం ఇస్తామని చెప్పి కొంత మందికి మాత్రమే ఇచ్చి, మిగిలినవారికి ఈరోజు, రేపు అని తిప్పుచున్నారు. మిగిలిన వారికి కూడా వెంటనే ఆర్థిక సహాయం అందచేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వానికి తీర్మానించవలసినదిగా కోరుచూ ప్రతిపాదించుచున్నాను.

189/262- 54వ డివిజన్ అంతా పల్లపు ప్రాంతమై యున్నది. చుట్టుప్రక్కల గడ్డి పెరుగుతున్నందువలన దోమలు విపరీతముగా పెరిగిపోయి, ప్రజలకు నిద్రలేక మలేరియా, టైఫాయిడ్ మొదలగు వ్యాధులతో తీవ్ర అనారోగ్యానికి గురౌచున్నారు. యుద్ధ ప్రాతిపదికపై దోమల నివారణా చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

190/263- 54వ డివిజన్‌లో మునిసిపల్ కార్పోరేషన్ సీవేజ్ ట్రీట్‌మెంటు పొలము నందు గతంలో గడ్డి కోసుకొనుటకు కార్పోరేషన్ వారు వేలం పాటలు పెట్టియున్నారు. ప్రస్తుతం వేలం పాట లేనట్టుగా తెలిసింది. వేలం వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

191/264- విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో స్థల రిజిస్ట్రేషన్ ద్వారా రాష్ట్ర ప్రభుత్వానికి వచ్చే ఆదాయములో కార్పోరేషన్ వారికి 25% యివ్వవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుచూ తీర్మానించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను. ఈ ఆదాయము ద్వారా విజయవాడ నగరములో ఫ్లై ఓవర్ నిర్మాణాలను చేపట్లవలసినదిగా కోరుచున్నాను.

శ్రీ పి.గౌతమ్‌రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

192/265- కార్పోరేషన్ న్యాయ వివాదాలు ఆసంఖ్యాకంగా పెరుగుతున్నాయి. లక్షలాది రూపాయలు వ్యయం అవుతుంది. ఈ నాటికీ కార్పోరేషన్ పైన వ్యక్తులు, వివిధ సంస్థలు, వివిధ కోర్టులలో వేసిన దావాలు ఆలాగే కార్పోరేషన్ వ్యక్తులపై, సంస్థలు వేసిన దావాలు వగైరా న్యాయసంబంధమైన అన్ని వివరాలను క్షుణ్ణంగా పరిశీలించి దావాలు ఎందుకు విఫలమవుతున్నాయో, ఏ ఏ దశలలో ఆసాధారణ అలస్యం జరుగుతోందో ఈ సెక్షనును మరింతగా పటిష్టంగా నిర్వహించటానికి ఏ ఏ చర్యలు చేపట్టాలో సూచించటానికి కార్పోరేషన్ సభలలోని న్యాయవాదులతో కూడిన అందులో (ఒకరు కన్వీనరుగా) ఒక హడ్‌హాక్ కమిటీని నియమించాలని, ఆ కమిటీ రెండు నెలలల్లోగా తమ అభిప్రాయాలను కార్పోరేషన్ ముందుంచాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

193/266- నగరములో పలు ప్రాంతాల్లో గృహాలకు నెంబర్లు లేవని, వేల కొలది గృహాలకు అస్తిపన్ను విధంచలేదని, గృహ యజమానులు కోరుతున్నా, స్పందన లేదని తెలుస్తోంది. అదేవిధంగా మంచినీటి కుళాయిలు, మురుగునీరు కనెక్షన్లు అనధికారంగా కొనసాగుతున్నాయని మంచినీటి కనెక్షన్లు గృహోపయోగానికి కాకుండా గృహేతర అవసరాలకు వినియోగిస్తున్నారని పలు ఫిర్యాదులు వున్నాయి. ఈ లోటుపాట్లను ఖచ్చితంగా తనిఖీ చేసి వాటినన్నింటిని చట్టబద్ధంగా చేయుటానికి ఒక నెల రోజుల్లో అన్ని సర్కిల్సులోను ముమ్మర తనిఖీలు నిర్వహించాలని అందుకుగాను కమీషనరుగారు ప్రత్యేక దళాలను నియమించి ఆదాయాన్ని పెంచటానికి ఖచ్చితమైన చర్యలు తీసుకోవాలని ఈ చర్యల ఫలితాలను డిసెంబరులో జరుగు కార్పోరేషన్ సమావేశానికి కమీషనరుగారు సమర్పించాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి.గౌతమ్‌రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

194/267- కార్పోరేషన్ వ్యయంలో గణనీయమైన, మొత్తం నివారించదగిన దుర్వినియోగంగా గత కౌన్సిల్ నిర్విరామంగా చేసి 503 పైగా అంశములలో పొదుపు చేయడం తీర్మానింపబడినది. అయితే ఆ నిర్ణయం దాదాపు అమలు జరగలేదని భావించాలి. బడ్జెటులో చూపించిన కంటింజెన్సీ (అవసరపు ఖర్చులు) తో సహా మిగతా వివిధ వర్కులు జరుగుతున్న దుర్వినియోగం గురించి, దానిని నివారించుటకు తగు ఆచరణయోగ్యమైన చర్యలను కార్పోరోషన్ ఆమోదానికి నివేదికలను పంపించాలని సెక్షన్ 99 ననుసరించి ఐదుగురు సభ్యులను(అందులో ఒకరిని కన్వీనరుగా) ఒక హడహాక్ కమిటీని నియమించాలని ఈ కమిటీ రెండు నెలల్లోగా క్షుణ్ణంగా పరిశీలించి, తన నివేదికను కార్పోరేషన్‌కు సమర్పించాలని ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ దోనేపూడి శంకర్,49వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

195/268- నగరపాలక సంస్థలో భాగంగా వున్న జవహర్ ఆటోనగర్‌ను స్వతంత్ర సంస్థగా ప్రభుత్వం ప్రకటించింది. అయితే అక్కడ అస్థి పన్నులు, లైసెన్సు రుసుములు వగైరా వసూళ్ళు ఆ సంస్థ చేయాలి. అందులో నుండి ప్రతి సంవత్సరం 30% నగరపాలక సంస్థకు ఆ సంస్థ చెల్లించాలి. ఏమైన చెల్లించారో లేదో తెలియదు. నగరపాలక సంస్థ కమీషనరుగారు ఈ విషయం పరిశీలించి వారి నుండి రావలసిన వాటా సొమ్మును తక్షణం రాబట్టుటకు చర్యలు తీసుకోవలసిందిగా ప్రతిపాదిస్తున్నాను.

శ్రీ పి.గౌతమ్‌రెడ్డి, 44వ వార్డు మెంబరు గారి ప్రతిపాదన:-

196/269- నగరంలో కొన్ని వాణిజ్య సముదాయాల్లో మార్కెట్లలో వ్యాపార వసతి పూర్తిగా వినియోగం కావటంలేదు. అందుచేత కార్పోరేషన్ ఆదాయానికి నష్టం కలుగుతుంది. ముఖ్యంగా కాళేశ్వరరావు మార్కెట్టు, బ్రహ్మానందరెడ్డి నగర్ కాంప్లెక్సు, ఆన్సారీ పార్కు భూగర్భ షాపింగ్ సదుపాయం, గాంధీనగర్‌లో కాశీనాధుని నాగేశ్వరరావు షాపుల సముదాయం (ఇది కోర్టుకేసులో చిక్కుకుంది) తదితర మార్కెట్లలో గల ఖాళీలను గుర్తించి ఎందువల్ల ఇవి ఖాళీగా ఉంటున్నాయి? సద్వినియోగం చేయటానికి చట్టాలు తీసుకోవాలి అనే అంశాలను లోతుగా ఆధ్యయనం చేసి వాటి నుంచి ఆదాయం రాబట్టడానికి ఏ చర్యలు చేపట్టాలో రూపొందించి కార్పోరేషన్ సమావేశానికి రెండు నెలల్లోగా నివేదించుటకు కార్పోరేషన్ చట్టంలోని సెక్షన్ 99 క్రింద ఐదుగురు సభ్యులతో(అందులో ఒకరు కన్వీనరుగా) ఒక అడ్‌హాక్ కమిటీని నియమించాలని ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి, 41 వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

197/270- 41వ డివిజనులోని ఈ వీధుల డ్రైన్స్‌లలో సిల్ట్‌ను తీయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను:
1. పింగళిస్వామి వీధి, 2. లక్ష్మిణరావు వీధి, 3. కౌతా సుబ్బారావు వీధి, 4. బేగ్ వీధి,
5. కర్ల పాలెం వీధి, 6. జోసఫ్ వీధి, 7. సంజీవరావు వీధి

198/271- 41వ డివిజన్ నందు గల సిమెంట్ రోడ్లు మరియు తారు రోడ్లకు వర్షకాలములో పడిన గుంటలను పూడ్చి తక్షణం ప్యాచ్ వర్క్సు చేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

199/272- 41వ డివిజన్ నందు గల కౌతా సుబ్బారావు రోడ్డు నుండి పింగళి స్వామ్మి వీధి కలిసే మెసానికి లాడ్జి, విక్రం హోటల్ ప్రక్కన గల రోడ్డును సి.సి.రోడ్డుగా వేసి సైడు కాలువలు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

200/273- 41వ డివిజన్ నందు గల కల్వర్టులు రిపేర్లు మరియు క్రొత్త స్లాబులు:- డేవిడ్ వీధి రోడ్డు నందు క్రాస్ రోడ్డుకు, బొర్రా బాలయ్య వీధి, చర్చి వీధి, హాస్పిటల్ వీధి, స్కూల్ వీధి, పూనూరివారి వీధి, కత్తి రామయ్య వీధి మరియు ఫిలిమ్ గోడౌన్ వీధి, పీటర్ వీధి క్రాస్ వద్ద గల వాటిని బాగు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

201/274- ఈ క్రింది తెలియపర్చిన క్రొత్త కల్వర్టులు నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1. సంజీవరావు వీధి - లక్ష్మణరావు వీధి సెంటర్,
2. జోసఫ్ వీధి - బేగ్ వీధి జంక్షన్
3. కౌతా సుబ్బారావు వీధి - కర్ల పాలెంవారి వీధి జంక్షన్
4. గంటివారి వీధి - కర్ల పాలెంవారి వీధి జంక్షన్

202/275- 41వ డివిజన్ నందు గల పింగళి స్వామ్మి వీధి చివర నుండి సి.కె.రెడ్డి రోడ్డు, కౌతా సుబ్బారావు వీధి, లక్ష్మణరావు వీధి, గంటివారి వీధి, సామా పద్మనాభం వీధి, డేవిడ్ వీధి, ఖాదర్ వీధి, జోసఫ్ వీధి, కర్ల పాలెంవారి వీధుల నందు మంచినీటి పైపులు పాతవి కావడంవలన లీకేజిలు అవుతు మంచినీటి నందు డ్రైనేజి వాటరు కలసి కలుషితము అవుచున్నవి. కావున ప్రజల ఆరోగ్యం దృష్టిలో ఉంచుకొని తక్షణం పైపు లైనులను మార్చి క్రొత్త పైపు లైనులను వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

203/276- 41వ డివిజన్ నందు గల మంచినీటి పైపులకు సక్రమముగా నీరు సరఫరా అవుటకు కేదారేశ్వరిపేట, 4వ వీధి నందు గల మెయిన్ వాటర్ పైపు నుండి డేవిడ్ వీధి నుండి కర్ల పాలెంవారి వీధి వరకు పైపు లైను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

204/277- విజయవాడ పాయకాపురం ఫైర్ స్టేషన్ నుండి రాజీవ్‌నగర్ మెయిన్ రోడ్డు పూర్తిగా చెడిపోవడం వలన స్థానికులు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే బి.టి.రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

205/278- 58వ డివిజన్ సుందరయ్య నగర్ రామాలయం నుండి కండ్రిక వరకు మెయిన్ రోడ్డు పూర్తిగా చెడిపోయినది. కావున వెంటనే బి.టి.రోడ్డు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

206/279- 58వ డివిజన్ యల్.బి.యస్. నగర్ నుండి రాజీవ్ నగర్ వరకు ఉన్న కరకట్ట బుడమేరు వరదలకి పూర్తిగా చెడిపోయినది. అందువలన వర్షం నీరు ప్రవేశించకుండా వెంటనే కరకట్ట నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

207/280- 58వ డివిజన్ పాత రాజీవ్ నగర్‌లోని రాజీవ్‌గాంధీ నగరపాలక సంస్థ ప్రాథమిక పాఠశాలను వెంటనే అప్ గ్రేడ్ చేసి హై స్కూలుగా మార్పు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

208/281- 58వ డివిజన్ నందు ఎక్కువ నిరుపేద ప్రజలు మంచి నీటికి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నాను. కావున వెంటనే డివిజన్ ప్రజల అవసరీత్యా 20 హ్యాండ్ బోరింగ్ పంపులు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

209/282- విజయవాడ 58వ డివిజన్ నందు ఉన్న ఉడా కాలనీని నగరపాలక సంస్థ నందు విలీనం చేయవలసినదిగా తగిన చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

210/283- విజయవాడ 58వ డివిజన్ సుందరయ్య నగర్ మసీదు ప్రక్క నందు నివసించుచున్న నిరుపేద ప్రజలు వర్షాలకి నీరు నిల్వ ఉండి తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే పక్కా గృహాలు నిర్మించి వారికి కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

211/284- విజయవాడ 58వ డివిజన్ నందు ఉన్న సైడు డ్రైయిన్లు పాడైపోవుడం వలన మురుగు నీరు సక్రమంగా ప్రవహించక మురుగు నీరు రోడ్లపై ప్రవహించి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే డివిజన్‌లోని వివిధ రోడ్ల ప్రక్క, పాడైపోయిన సైడు డ్రైయిన్లు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

212/285- విజయవాడ పాయకాపురములో రాధా నగర్ నందు ఉన్న నిరుపేదల పూరిపాకలు కాలిపోవడం వలన వారు నిరాశ్రయులైనారు. వర్షాకాలం వర్షాలకి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున రాధా నగర్‌లోని నిరాశ్రయులైన ప్రతి ఒక్కరికి పక్కా గృహాలు నిర్మించి వారికి కేటాయించాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

213/286- విజయవాడ పాయకాపురం 58వ డివిజన్‌లొ ఉన్న సుందరయ్య నగర్‌లొ రామాలయం ఎదురు ఖాళీగా ఉన్న నగరపాలక సంస్థ స్థలములో (పార్కు) ఉద్యాన వనం ఏర్పాటుచేసి అభివృద్ధి పర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ రామాయణపు శ్రీనివాస రావు, 11వ వార్డు మెంబర్ ప్రతిపాదనలు:-

**214/287-** 11వ డివిజన్‌లో గల రామాయణపు వారి వీధిలో మరియు శివ శంకర్ నగర్‌కు అండర్ గ్రౌండ్ డ్రైనేజి లేదు. కావున ఎస్టిమేట్ వేయించి వెంటనే వర్క్ ఆర్డర్ ఇవ్వగలరు.

**215/288 -** ఎలక్ట్రిసిటీ కాలనీలోని 7వ నెం. రోడ్డు సి.సి. రోడ్డు వేయగలరు.

**216/289 -** ఎలక్ట్రిసిటీ కాలనీలోని 9వ నెం. రోడ్డులో సి.సి. రోడ్డు, ఓపెన్ డ్రైన్ వేయగలరు.

శ్రీ నడకుదిటి సుబ్బరాజు, 12వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**217/290-** 12వ డివిజన్‌లోని వివిధ ప్రాంతాలలో పబ్లిక్ ట్యాపుల వద్ద, ఫ్లాట్‌ఫారంలు ఏర్పాటు చేయాలని, పాడైన ఫ్లాట్‌ఫారంలు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**218/291-** 12వ డివిజన్‌లో వున్న వి.యం.సి. హైస్కూల్ లో వున్న టాయిలెట్స్ పాడైపోయినవి మరియు టాయిలెట్ బావి నిండి పైన మూత కూడా సరి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**219/292-** 12వ డివిజన్‌లోని కాలువ కట్టల ఇండ్లకు మరియు మురికివాడలలోని ఇండ్లకు ఇంటి పన్ను వేయించి, కొత్త డోర్ నెంబర్లు ఇవ్వగలందులకు ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి పెన్మెత్స దుర్గా భవాని, 53వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**220/293-** 53వ డివిజన్ ప్రాంతవాసులకు కొంత మందికి, నివాసముంటున్న ఇళ్ళకు ఇంటి పన్నులు వేయలేదు. అందువలన వారు కరెంటు కనెక్షన్‌లకు, కుళాయి కనెక్షన్‌లకు, రేషన్ కార్డులు తీసుకొనుటకు పన్ను కాగితములు లేక ఇబ్బంది పడుచున్నారు. కావున 53వ డివిజన్ ప్రాంతవాసులకు ఇంటి పన్నులు వేయని వారికి ఇంటి పన్నులు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**221/294-** 53వ డివిజన్ నందు వున్న కె.ఎల్. రావు కాలనీ, విజయదుర్గా నగర్ ప్రజలు, ఏలూరు కాలువ ప్రక్క నివసించు చున్నారు. ఇక్కడ దోమలు విపరీతముగా వున్నవి. అందువలన ఇక్కడి ప్రజలు తరచుగా దోమల బారినపడి వ్యాధులకు గురియగుచున్నారు. అందువలన వారికి ఈ ప్రాంతములో ''ప్రాథమిక ఆరోగ్య కేంద్రము'' ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

222/295– 53వ డివిజన్ పరిధిలోని కె.ఎల్.రావు కాలనీ, విజయదుర్గా నగర్ ప్రాంతములో యువకులు, విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. కావున వారికి ''రీడింగ్ రూము'' ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

223/296 – రామకృష్ణాపురం, దేవీనగర్ ఈ రెండు ప్రాంతములు బుడమేరు ప్రక్కన ఉన్నవి. ఈ సంవత్సరం సెప్టెంబర్ నెలలో వచ్చిన బుడమేరు వరద కారణంగా ఈ రెండు ప్రాంతములు తీవ్రముగా వరద ముంపునకు గురియైనవి. ప్రతిసారీ వరద సమయములో ఈ ప్రాంత ప్రజలకు తీవ్రంగా నష్టం కలుగుచున్నది. రాబోవు కాలములో ఈ ప్రాంతములు వరద ముంపునకు గురి కాకుండా ''కరకట్ట'' వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

224/297– 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం, దేవీనగర్ ప్రాంతములలో డ్రైనేజీ వ్యవస్థ అస్తవ్యస్థముగా నున్నది. కావున ఈ ప్రాంత ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురిఅవుచున్నారు. అందువలన ''అండర్ గ్రౌండ్ డ్రైనేజీ'' వ్యవస్థను ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

225/298 – 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం, దేవీనగర్ చివరి వరకు రైల్వే ట్రాక్ ప్రక్కన ''రోడ్ ప్రపోజల్'' వున్నది. రోడ్డు లేకపోవుట వలన ఇక్కడ ట్రాక్ ప్రక్కన పరిసర ప్రాంతములో చెత్త, మురుగునీరు, గడ్డి, పిచ్చిచెట్లు విపరీతంగా ఉన్నవి. నాటి నుంచి దోమలు, పాములు విష కీటకాలు ప్రభలి ఇక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులకు గురియగుచున్నారు. అందువలన ఈ ప్రాంతములో రోడ్డును వేసి ప్రజలకు సౌకర్యవంతంగా ఉండేలా చేయమని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

226/299 – 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం, దేవినగర్ ప్రాంతములలో యువకులు, విద్యార్థులు ఎక్కువగా ఉన్నారు. అందువలన వారికి ''వ్యాయామ శాల'' మరియు చెస్, క్యారమ్స్ వంటి ''ఇండోర్'' గేమ్స్ అడుకోవడాన్కి ఒక ''క్రీడా శాల''ను ఏర్పాటు చేయవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

227/300 – 53వ డివిజన్ పరిధిలోని రామకృష్ణాపురం నందు రోడ్లు అస్తవ్యస్థముగా నున్నవి. సెప్టెంబరులో వచ్చిన వరద వలన అవి ఇంకా అధ్వాన్నంగామారి అసౌకర్యముగా నున్నవి అందువలన క్రింద సూచించిన ప్రాంతములలో రోడ్లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

1) కోడూరు రాజు గారి వీధి రిపేరు చేయించాలి.
2) కళ్ళేపల్లి వారి వీధి, గొట్టుముక్కల వారి వీధి, మరియు గొట్టు ముక్కల వారి వీధి ఎక్స్‌టెన్షన్ రోడ్డులకు సిమెంటు రోడ్డులు వేయించాలి.
3) రిలయన్స్ టవర్ రోడ్డు నుంచి, నెమలికంటి సీతాదేవి రోడ్డు వరకు సిమెంటు రోడ్డు వేయించవలెను.
4) రామకృష్ణాపురం మెయిన్ రోడ్డు వేయించాలి.
5) రామకృష్ణాపురం పోస్టాఫీస్ రోడ్డు మరియు రామకృష్ణాపురం 1, 2, 3, 4 రోడ్డులకు సిమెంటు రోడ్డు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

228/301 – 1) 53వ డివిజన్ పరిధిలో రామకృష్ణాపురంలోని నెమలికంటి సీతాదేవి రోడ్డు నందు వున్న వాటర్ పంపింగ్ స్టేషన్ దగ్గర ఒక మంచినీటి కుళాయి వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.
2) రామకృష్ణాపురంలోని గురుకుల విద్యాలయం రోడ్డులో మంచినీటి కుళాయి వేయించవలెను.
3) బోయి బంద సూపర్‌రాజు వీధిలో మంచినీటి కుళాయి వేయించవలెను.

పైన తెల్పిన వీధులలో మంచినీటి కుళాయిలు వేసి ప్రజల మంచినీటి సమస్య తీర్చగలరని ఆశిస్తూ ప్రతిపాదించుచున్నాను.

229/302 – 53వ డివిజన్ పరిధిలోని కళ్ళేపల్లి శేషంరాజు గ్రంధాలయం ఎక్స్‌టెన్షన్ చేయాలి. మరియు ప్రక్కనే ఆనుకొని వున్న ట్రాన్స్‌ఫారంను మార్చవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**230/303** – **53**వ డివిజన్ పరిధిలోని దేవినగర్‌లో ఈ క్రింది సూచించిన ప్రాంతములలో రోడ్లు వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**1)** దేవినగర్ **1**వ రోడ్డులో **3**వ, **5**వ అడ్డ రోడ్డులు సిమెంటు రోడ్లు వేయవలెను.
చివరి క్రాస్ రోడ్డు కూడా సిమెంటు రోడ్లువేసి సైడ్ కాలువలు రెండు ప్రక్కలా వేయాలి.

**2)** స్వరూప్ వారి వీధిలో రెండవ క్రాస్ రోడ్డు సిమెంటు రోడ్డు వేయించవలెను.

**3)** దేవీ నగర్ **1**వ రోడ్డు, **2**వ రోడ్డు కలిపే రోడ్డుకు సిమెంటు రోడ్డు కంప్లీట్ చేయాలి.
రెండవ రోడ్డు చివర ఎక్స్‌టెన్షన్ రోడ్డులో మైనర్ రిపేర్స్ చేయించాలి.

**4)** దేవీ నగర్ నందలి ఆరవ, ఏడవ రోడ్ల నందలి క్రాస్ రోడ్స్ అన్నింటికి సిమెంటు రోడ్లు వేయించవలెను.
దేవీ నగర్ నందలి పై తెల్పిన వీధులను సిమెంటు రోడ్లు వేయవలసినదిగా ప్రతిపాదన.

**231/304** – **53**వ డివిజన్ పరిధిలోని దేవినగర్ ప్రాంతములో నాల్గవ అడ్డ రోడ్డు నందు చివర మంచినీటి కుళాయి వేయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**232/305** – **53**వ డివిజన్ పరిధిలోని అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో క్రింది తెలిపిన బ్లాకులలో సిమెంటు రోడ్లు వేయించవలసినదిగా కోరుతున్నాను.

**1)** **7, 8, 16, 17, 25, 26, 27, 19, 28, 29, 30** బ్లాకులలో వున్న రోడ్లను సిమెంటు రోడ్లు వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

**233/306** – **53**వ డివిజన్ పరిధి నందలి అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో దిగువ తెలిపిన ప్రాంతములలో తారు రోడ్లు **(**బి.టి**)** వేయించవలసినదిగా కోరుతున్నాను.

**1)** లూనా సెంటర్ నుండి – రైలు కట్ట వైపు **9**వ బ్లాకు

**2)** ఎం.కె. బేగ్ స్కూలు ఎదురు సందు **40** అడుగుల రోడ్డు – చల్లగాలి ఐజయ్య గారి వీధి.

**3)** లెనిన్ సెంటర్ నుండి రైలు కట్ట వైపు – **22**వ బ్లాకు.

**4)** ఎక్సెల్ ప్లాంట్ సగం వరకు ఆగిపోయిన రోడ్డు, ఎంట్రన్స్ గేట్ వరకు.

**5)** రైల్వే గేట్ వద్ద దక్షిణ భాగం మొదలు సూయజ్‌ఫామ్ గేటు వాంబే కాలనీకి వెళ్ళే రోడ్డు వరకు బి.టి.రోడ్డు వేయించవలసినదిగా కోరుతూ ప్రతిపాదన.

**234/307**– **53**వ డివిజన్ పరిధి నందలి అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో దిగువ తెలిపిన ప్రాంతములలో పార్కులు ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**1)** **1**వ బ్లాక్, **8**వ బ్లాక్ మధ్యలో వున్న పార్కును అభివృద్ధిచేసి ''జిమ్, ఆట వస్తువులు'' ఏర్పాటు చేయాలి.

**2)** ఇమ్మానియేలు బాప్టిస్ట్ చర్చి ప్రక్కన పార్కు స్థలం అభివృద్ధిచేసి కమ్యూనిటీ హాలు మరమ్మత్తు చేయించాలి. ''రీడింగ్ రూమ్'' ఏర్పాటు చేయాలి.

**3)** **19**బి–బ్లాకు నందు పాత పంపింగ్ హౌస్ స్థలము పార్కుగా అభివృద్ధి చేయాలి.

పైన తెలిపిన ప్రాంతములలో పార్కులు అభివృద్ధి, ఏర్పాటు కావించి వినియోగంలోకి తేవలసినదిగా కోరుతూ ప్రతిపాదిస్తున్నాను.

**235/308**– **53**వ డివిజన్ పరిధిలోని అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో ఈ క్రింద తెలిపిన బ్లాకులలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయించవలసినదిగా కోరుతున్నాను.

**10, 22, 16, 17, 25, 26, 27, 8** బ్లాకులలో మంచినీటి కుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**236/309** – **53**వ డివిజన్ పరిధిలోని అజిత్‌సింగ్ నగర్ ప్రాంతములో గల ''ప్లై ఓవర్'' బ్రిడ్జి క్రింది స్థలం పార్కుగా ఏర్పాటు చేయాలి. రైల్వే ట్రాక్ ప్రక్కన వున్న రైల్వే స్థలములో చెత్తను తొలగించి అవుట్ ఫాల్ డ్రెయిన్ రివిట్‌మెంట్ కట్టాలి. దోమల నివారణకు చర్యలు తీసుకోవాలని కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

**237/310-** యం.కె. బేగ్ స్కూలు కాంప్లెక్స్‌లో ప్రజల అవసరార్థము రీడింగ్ రూమ్ ఏర్పాటు చేయాలి.
గ్రౌండ్ మరమ్మత్తు చేయించాలి. పాడైన షెడ్‌లను మరమ్మత్తు చేయించాలి.
యం.కె. బేగ్ స్కూల్‌లో విద్యార్థులకు బెంచ్‌లు, ఫ్యాన్స్, టాయ్‌లెట్స్ ఏర్పాటు చేయించాలి.
మంచినీరు ఏర్పాటు చేయించాలని కోరుతూ ప్రతిపాదించడమైనది.

<u>శ్రీమతి వీరమాచనేని లలిత, 43వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

238/311- 43వ డివిజన్‌నందు ఈ క్రింది రోడ్లు అన్నియు క్రొత్తగా వేసిన డ్రైనేజి కొరకు త్రవ్వి, గుంటలు పడి వాడకమునకు ఇబ్బందికరముగా వున్నాయి:
1. రజక వీధి, 2. ఫౌండ్రీ వీధి, 3. విఘ్నేశ్వర ఆలయం వీధి, 4. శ్రీశైలం వీధి,
5. నందమూరి నరసింహారావు వీధి, 6. గణపతిరావు వీధి, 7. ఈడ్పుగంటి లక్ష్మణరావు వీధి,
8. రాజీవ్‌గాంధీ వీధి, 9. సుందరనగర్‌లో మున్నంగి వెంకటేశ్వరరాజు వీధి,
10. నంద్యాల వెంకటస్వామి వీధి, 11. తొట్టెంపూడి రాఘవయ్య వీధి,
12. దేవరపల్లి దేవసహాయం వీధి, 13. రంగారావు వీధి, 14. విజయ నర్సింగ్ హోమ్ వీధి,
15. బావాజీపేట 3వ వీధి, 16. బావాజీపేట 5వ వీధులలో సి.సి.రోడ్లు.
43వ డివిజన్‌లో పైన పేర్కొన్న వీధులలో సిమెంట్ రోడ్లు వేయుటకు ప్రతిపాదించుచున్నాను.

239/312 -43వ డివిజన్‌లో ప్రజానీకం డ్రైనేజీ పన్ను చెల్లించకుండా, చెల్లించలేని స్థితిలోనున్నవారు అనగా దారిద్ర్యమును అనుభవించుచూ, కాయకష్టం చేసుకొని పొట్టగడవని వారిని గురించి విచారించి, వారికి డ్రైనేజీకి విధించేటటువంటి పన్నును కొంత మేరకు తగ్గించుటకు ప్రతిపాదించుచున్నాను.
డ్రైనేజికి కట్టవలసిన పన్నును దఫాల వారీగా ఇంటి పన్నుతో కలిపి చెల్లించుకొనుటకు 3 సంవత్సరములు కాల పరిమితి విధించి, దానిలోని దామాషా ప్రకారం పన్ను విధించియున్న సదరు పన్నును డివిజన్ ప్రజలందరి ఆమోదముతో కట్టించుటకు తగు చర్యలు తీసుకొని వెంటనే డివిజన్ ప్రజలందరు కనెక్షన్ తీసుకొనుటకు సౌకర్యము కలుగజేయుటకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి చెన్నూరి సుభాషిణి, 36వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

240/313- 36వ డివిజన్ పించేపేట పెద్ద మసీదు సెంటరు చుట్టుప్రక్కల ప్రాంతాలలోని సైడు డ్రైయిన్లు మురుగు నీరు సక్రమంగా ప్రవహించకపోవడం వలన చిన్న వర్షం పడినా నీరు డ్రైయిన్లు పొంగి మసీదులోనికి, ఇతర నివాస గృహాలలోనికి ప్రవేసిస్తున్నది. కావున వెంటనే ఆయా ప్రాంతాలలోని సైడు డ్రైయిన్లు మరియు కల్వర్టు రైజింగ్‌చేసి మురుగునీరు, వర్షం నీరు సక్రమముగా ప్రవహించు విధంగా తగిన చర్యలు చేపట్టవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

241/314- 36వ డివిజన్‌లో పాడైన సి.సి.రోడ్లు మరియు బి.టి.రోడ్లకు వెంటనే ప్యాచ్ వర్కు (రిపేర్లు) చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-</u>

242/315- 59వ డివిజన్ కండ్రిక పాత గ్రామం నందు రీడింగ్ రూమ్ ఉన్నప్పటికి ప్రజల వినియోగంలోనికి తీసుకురాలేదు. కావున, తక్షణమే రీడింగ్ రూమునకు అవసరమైన ఫర్నిచరు, న్యూస్ పేపర్లు వెంటనే సప్లయిచేసి ప్రజా వినియోగంలోనికి చేపట్టే చర్యలు త్వరగా పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

243/316- 59వ డివిజన్‌లో ముస్లిం కుటుంబాలు అత్యధికముగా నివసిస్తున్నందున ముస్లిం విద్యార్థులు ఉర్దూ పాఠశాల లేకపోవడము వలన ఇబ్బందిపడుచున్నారు. కావున బి.వి.సుబ్బారెడ్డి ఎలిమెంటరీ స్కూల్ మరియు హై స్కూల్ నందు వెంటనే ఉర్దూ సెక్షన్ల బోధనను చేపట్లవలసినదిగా కోరుతూ ప్రతిపాదించుచున్నాను.

244/317- 59వ డివిజన్‌లో ఉన్న అనేక రోడ్లు మరియు సైడు డ్రైయిన్లు చెడిపోయినవి. స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎరుర్కొనుచున్నారు. కావున పాడైన రోడ్లు మరియు సైడు డ్రైయిన్లను వెంటనే తగిన రిపేరు ప్యాచ్ వర్కులు పూర్తి చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

245/318- 59వ డివిజన్ కుందావారి కండ్రిక పాత గ్రామంలో కృష్ణానది నీటిని సప్లయి చేయుటకు పైపు లైన్లు లేకపోవడం వలన వాటర్ సప్లయి ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే పైపు లైన్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

246/319- 59వ డివిజన్‌లో మంచినీరులేక స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే 20 హ్యాండ్ బోర్లు ఏర్పాటు చేయవలసినదిగాను, పాడైన బోర్లు తక్షణమే రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

247/320- 59వ డివిజన్ నందు కుందావారి కండ్రిక పాత గ్రామం నున్న సరిహద్దు వరకు ఉన్న ప్రాంతములో వీధి లైట్లు లేకపోవడం వలన స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే క్రొత్త కరెంటు స్తంభాలు మరియు లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

248/321- 59వ డివిజన్ ముఖ్య కూడలి ప్రాంతాలలో ట్యూబ్ లైట్లు వెలుతురు సరిపోకపోవడం వలన తరచూ ప్రమాదాలు జరుగుచున్నవి. కావున వెంటనే ముఖ్య కూడలి ప్రాంతాలన్నింటి వద్ద సోడియం వేపర్ లైట్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను

249/322- కుందావారి కండ్రిక పాత గ్రామములో రోడ్లు పూర్తిగా చెడిపోయి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే సైడు డ్రైయిన్లు మరియు బి.టి.రోడ్లు నిర్మించవలసినదిగా అలాగే 20 అడుగులలోపు ఉన్న చిన్న రోడ్లు సిమెంట్ రోడ్లు నిర్మాణం చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

250/323- యన్.యస్.సి.బోస్ నగర్ నుండి రాజీవ్ నగర్‌కు వెళ్ళే రోడ్డు పూర్తిగా చెడిపోయినది. కావున స్థానిక ప్రజల ఇబ్బందుల నివారణకై వెంటనే బి.టి.రోడ్డు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

251/324- యన్.యస్.సి.బోస్ నగర్ నందు కేర్ అండ్ షేర్ బిల్డింగ్‌కు దగ్గరలో ఉన్న మట్టి రోడ్డు గుంటలు ఏర్పడి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున వెంటనే తారు రోడ్లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

252/325- 59వ డివిజన్ నందు ప్రజాశక్తి నగర్, నేలాజీ సుభాష్ చంద్రబోస్ నగర్ తదితర ప్రాంతాలలో ఈ క్రింది కరెంట్ స్తంభాలు కల్గిన ప్రాంతాల దగ్గరలో క్రొత్త కరెంట్ స్తంభాలు ఏర్పాటు చేయవలసి ఉన్నది. గతములో ఉన్న కరెంట్ స్తంభాలు చాలా దూరంగా ఏర్పాటు చేసినారు. కావున ఈ క్రింది తెల్పిన ప్రాంతాలలో క్రొత్త స్తంభాలు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ప్రజాశక్తి నగర్:-
కరెంట్ స్తంభాల నెంబర్లు: 146/55; 146/54; 146/105.

యన్.యస్.సి.బోస్ నగర్:-
కరెంట్ స్తంభాల నెంబర్లు:152/1, 152/55, 152/88, 152/111, 153/16,153/35.

పైన తెల్పిన ప్రాంతాలలో క్రొత్త స్తంభాలు మరియు లైట్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి కొప్పరపు శ్రీదేవి, 59వ వార్డు మరియు
శ్రీమతి మురిపాల సత్యవతి, 58వ వార్డు మెంబర్ గార్ల ప్రతిపాదన:-

253/326- నేతాజీ సుభాష్ చంద్రబోస్ నగర్‌లో పునరావాస నిమిత్తం కేటాయించి ఇచ్చిన ఇళ్ళు శ్లాబులు వర్షానికి లీకుల ద్వారా వర్షం నీరు కారి స్థానిక ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. కావున ఇళ్ళ రిపేర్లు నిమిత్తం వారికి తగిన రుణాలు మంజూరు చేయవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ ప్రతిపాదించుచున్నాము.

శ్రీ పత్తి నాగేశ్వరరావు, 28వ వార్డు మెంబరు గారి ప్రతిపాదనలు:-

254/327- 28వ డివిజన్‌లో శివాలయం నుండి బైపాస్ రోడ్డు చర్చి వరకు అవుట్ ఫాల్ డ్రైయిన్ సింగిల్ డ్రైయిన్ అయినందు వలన కొద్దిపాటి వర్షం కురిసిన, లలితానగర్, టెలిఫోన్ కాలనీ, టీచర్స్ కాలనీ, ప్రియదర్శినీ కాలనీ వరద ముంపుకు గురి అవుతుంది. కావున వెంటనే ఆ రెండు వైపుల అవుట్‌ఫాల్ డ్రైయిను నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

255/328 - ప్రియదర్శిని కాలనీ నగరపాలక సంస్థ కేటాయించిన ప్లాటుదారులకు రిజిస్ట్రేషన్లు లేక చాలా ఇబ్బంది పడుచున్నారు. కావున వెంటనే రిజిస్ట్రేషన్‌లకు అవకాశం ఇవ్వవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ డి.వి.రమణ బాబు, 31వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

256/329 - 31వ డివిజన్‌లోని సిండికేట్ బ్యాంక్ కాలనీ కోళ్ళ ఫారమ్ వద్ద కచ్చా రోడ్డు పూర్తిగా దెబ్బతిని అధ్వాన్నంగా వుంది. వర్షం వచ్చినప్పుడు రోడ్డు మీద స్థానిక ప్రజలు నడవటానికి వీలు లేని కారణముగా చాలా అవస్థలు పడుతున్నారు. కావున కోళ్ళఫారమ్ రోడ్డును సిమెంటు రోడ్డు మరియు డ్రైన్‌లు నిర్మించి, ఆ ప్రాంత ప్రజలు ఇబ్బందులను తొలగించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

257/330 - 31వ డివిజన్ కె.యల్.రావు నగర్‌లో పరకాల ఆదాము గారి ఇంటి నుండి పోలిపిల్లి గురుమూర్తి ఇంటి వరకు సిమెంటు రోడ్డు మరియు డ్రైన్‌లు నిర్మించుట కొరకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

258/331- 31వ డివిజన్‌లోని కె.ఎల్. రావు నగర్, దీనదయాళ్ నగర్ మరియు అంబేద్కర్ నగర్‌లలోని స్థానిక పేద ప్రజలు త్రాగు నీటి కొరకు చాలా అవస్థలు పడుతున్నారు. కావున పైన తెల్పిన ప్రాంత ప్రజలకు మంచినీటి సౌకర్యార్థం 5 వీధి కుళాయిలు ఏర్పాటు కొరకు తక్షణ చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**259/332–** 31వ డివిజన్‌లోని టేనర్‌పేట, కె.ఎల్.రావు నగర్ మరియు దీనదయాళ్ నగర్‌లలో మంచినీటి సమస్య తీవ్రముగా వున్న కారణముగా స్థానిక ప్రజలు, వాడకం నీరు వినియోగించుటకు చాలా ఇబ్బందులు పడుతున్నారు. కావున, పై తెల్పిన వీధులలో 5 హేండ్ బోరింగ్ పంపులు ఏర్పాటు కొరకు ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీమతి కోళ్ల సుధారాణి, 32వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

**260/333 –** 32వ డివిజన్‌లోని టేనరుపేట రామచంద్రరాజు వీధిలో గల తమ్మిన పోతరాజు కళ్యాణ మండపమునకు పడమర భాగమున గోడలేనందున దొంగతనాలు జరుగుచున్నవి. అదే విధముగా రామచంద్రరాజు వీధికి ఉత్తర భాగమున 20 సం.ముల క్రితం నిర్మించిన డ్రైన్ పూర్తిగా దెబ్బతిని నీటిపారుదలకు ఆటంకముగా ఉన్నది.

కావున పరిశీలించి, తమ్మిన పోతరాజు కళ్యాణ మండపమునకు పడమర వైపున రక్షణగా గోడగాని, ఐరన్ మెష్ గాని, ఏర్పాటుకు మరియు రామచంద్రరాజు వీధికి ఉత్తర భాగమున గల దెబ్బతిన్న పాత డ్రైన్‌ను పునః నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**261/334–** 32వ డివిజన్‌లోని ఆంజనేయవాగు వీధి టి.పి. విగ్రహం నుండి బ్రహ్మంగారి మఠం వాటర్ పంపింగ్ స్టేషన్ వరకు గల 15 సం.ముల క్రితం నిర్మించిన తారు రోడ్డు శిథిలావస్థకు చేరుకొని స్థానిక ప్రజలు నడవటానికి కూడా చాలా ఇబ్బందులు పడుతున్నారు. డ్రైన్‌లుకూడ దెబ్బతిని ఉన్నాయి.

కావున సదరు రోడ్డును సిమెంటు రోడ్డుగా నిర్మించుట కొరకు తక్షణం తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**262/335–** 32వ డివిజన్‌లోని ఆంజనేయవాగు ఏరియా, బ్రహ్మంగారి మఠం ఏరియాలలోని పలు వీధులలో కొండ భాగము మరియు దిగువ భాగములలో గల డ్రైన్‌లు, ల్యాండింగ్‌లు మెట్లు శిథిలావస్థలో వున్న కారణముగా పారిశుద్ధ్యం క్షీణించి ఉన్నది.

కావున పరిశీలించి పైన తెల్పిన ఏరియాలలోని డ్రైన్‌లు, ల్యాండింగ్‌లు, మెట్లు నిర్మించుట కొరకు వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**263/336 –** 32వ డివిజన్ నందు మంచినీటి సరఫరా సక్రమంగా రానందున స్థానిక ప్రజలు తీవ్రంగా ఇబ్బందులు ఎదుర్కొనుచున్నారు. డివిజన్‌లో ఎక్కువ భాగం కొండ ప్రాంతము కావడం వలన నీటి కొరత తీవ్రంగా వుంది.

కావున నీటి సమస్యలు నివారించుట కొరకు 5 హ్యాండ్ డీప్–బోర్లు మరియు 5 పబ్లిక్ ట్యాప్‌లు ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**264/337 –** 32వ డివిజన్‌లో వివిధ ప్రాంతములలో పబ్లిక్ ట్యాప్‌ల వద్ద, బోరింగ్ పంపుల వద్ద ఫ్లాట్‌ఫారంలు ఏర్పాటు చేయాలని, పాడైన ఫ్లాట్‌ఫారములు రిపేర్లు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

<u>శ్రీ దోనేపూడి శంకర్, 49వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:–</u>

265/338- విజయవాడ నగరపాలక సంస్థ ఏటా నిర్వహించే ప్రతిష్ఠాత్మకమైన రాష్ట్ర స్థాయి యువజనోత్సవాలను (2005-2006) జనవరి నెలలో నిర్వహించాలని ప్రతిపాదించుచున్నాను.

**266/339 –** నగరపాలక సంస్థ అధికార యంత్రాంగం అమలుచేస్తున్న ప్రైవేటీకరణ విధానాల వలన నగరపాలక సంస్థ ఆదాయం మెరుగుపడిన దాఖలాలు కన్పించడంలేదు. గతంలో ప్రజాభిప్రాయంతో సంబంధం లేకుండా పార్కుల ప్రైవేటీకరణ, కళ్యాణ మండపాల ప్రైవేటీకరణ, వీధి దీపాల ప్రైవేటీకరణ ఆచరణలో వచ్చిన అనుభవం చూస్తే అర్థమవుతుంది. ఆచరణలో వైఫల్యం చెందాయి. విజయవాడ నగరంలో వందల సంఖ్యలో పెయింటర్లకూ, వర్కర్లకూ, యాడ్ ఎగ్జిక్యూటివ్‌లకు, ఏజెన్సీలకు ఉపాధి కల్పిస్తున్న అవుట్ డోర్ అడ్వర్‌టైజ్‌మెంట్ విభాగాన్ని ప్రైవేటీకరణ చేశారు. దీని వలన అనేక మంది వందల సంఖ్యలో ఉపాధి కోల్పోయారు. తక్కువ రేట్లతో తమ అవుట్ డోర్ యాడ్స్ వేయించుకునే వ్యక్తులు, సంస్థలు, ప్రైవేటీకరణ అనంతరం 5, 6 రెట్లు ఎక్కువ

ఖర్చు చెల్లించి అవుట్ డోర్ యాడ్స్ వేయించుకోవలసి వస్తుంది. కార్పోరేషన్ సార్వ భౌమాధికారాన్ని కాంట్రాక్టరుకు ధారాదత్తం చేయడం కార్పోరేషన్ అధికారాలను "తుంగలో తొక్కడమే" అవుతుంది. ప్రైవేటు సంస్థకు ఏకంగా ఐదేళ్ళ కాలానికి లీజు ఇవ్వడం నిబంధనలకు విరుద్ధముగా వుంది. లీజుదారుగా మారిన మెసర్స్ సుప్రాయాడ్స్ కాంట్రాక్టులోని నిబంధనలను ఉల్లంఘిస్తున్నట్లుగా ఆరోపణలు ఉన్నాయి. కౌన్సిల్‌గా ప్రైవేటీకరణను వ్యతిరేకిస్తున్నందున, లీజును రద్దు చేయాల్సిన అవసరముందని భావిస్తున్నాను. లీజు ఒప్పందములోని అంశాలను లీజుదారుడు ఉల్లంఘిస్తున్నదీ, లేనిదీ పరిశీలన చేయటానికి గౌరవ మేయరు మరియు గౌరవ సభ్యులతో అడ్‌హక్ కమిటీనివేసి విచారణ చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్, **18**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**267/340-** **18**వ డివిజన్ గిరిపురములో బొంగరాల మోషి వీధిలో ఇప్పటి వరకు సైడు కాలువలు (సైడు డ్రైయిన్లు) నిర్మించనందున ప్రజలకు చాలా ఇబ్బందిగా వున్నందు వలన, సైడు కాలువలు నిర్మించి కొత్తగా సి.సి. రోడ్లను నిర్మించి ప్రజల అవసరాలను తీర్చవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి యిద్దిపిల్లి శైలజ (సుకమంచి), **34**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదన:-

**268/341-** **1)** నరసింహాచారి రిజర్వాయరు వద్ద వున్న కొండ చరియలు పడిపోకుండా కాంపౌండు వాలు గేటు, వాచ్‌మెన్ షెడ్డు, రిటర్నింగ్ వాలు నిర్మించాలి మరియు అక్కడ వాచ్‌మెన్‌ను కూడా నియమించాలని ప్రతిపాదన.

**2)** **34**వ డివిజన్ రాజగిరివారి సందు, డోర్ నెం.**9-26-10** ఇండ్ల యందు రోడ్లు, మెట్లు మరియు కాలువలు నిర్మించాలని ప్రతిపాదన.

**3)** లేబర్ కాంగ్రెస్ ఆఫీస్ కొండ భాగము నందు రాయన చిట్టిబాబు సందులో, డోర్ నెం.**9-37-11/2** నందు వాటర్ ట్యాంకు పైపు లైను గురించి రోడ్డు, కాలువలు, మెట్లు పగులగొట్టియున్నారు. కావున అక్కడ రోడ్లు, మెట్లు కట్టించవలసినదిగా ప్రతిపాదన.

**4)** ఆంజనేయవాగు పోతిన ఆధియ్య సందులో, డోర్ నెం.**9-41-4** ఇంటి వద్ద కల్వర్టు నిర్మించాలని ప్రతిపాదన.

**5)** ఆంజనేయవాగు పోతిన ఆధియ్య వీధిలో రెండవ సందులో మెట్లు, కాలువలు నిర్మించాలని ప్రతిపాదన.

**6)** పోతిన ఆధియ్య వీధిలో పోలీస్ స్టేషన్ పై భాగములో రోడ్డు నిర్మించాలని ప్రతిపాదన.

**7)** సాకారాము సందులో రావి చెట్టు సెంటర్‌లో గల సింహాచలం, తొత్తడి గాంధీ ఇంటి వద్ద గల మెట్లు, కాలువలు, మొత్తం నిర్మించాలని ప్రతిపాదన.

**8)** ఆంజనేయవాగు లోపల గల భాగమున దండుగుల చిన్న వీధి వాగు సందులో పై భాగము కరెంటు స్థంభములు రెండు మరియు లైట్లు ఏర్పాటు చేయాలని ప్రతిపాదన.

శ్రీ కలపాల అంబేద్కర్, **3**వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

**269/342-** **3**వ డివిజన్‌లో గల అరుల్ నగర్ ఏరియాలో స్థానికులకు సైకిళ్ళు, స్కూటర్లు పెట్టుకొనుటకు స్థలములేక రోడ్డుమీదే పెట్టుకొంటున్నారు. కావున ఆ ఏరియాలో వున్న లయోలా కాలేజి గోడ ప్రక్కన ఖాళీ స్థలము వున్నది. అక్కడ సైకిళ్లు పెట్టుకొనుటకు తగిన సెక్యూరిటీ లేదు, కావున కార్పొరేషన్ ద్వారా ఒక వాచ్‌మెన్ కేటాయించ వలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**270/343-** **3**వ డివిజన్‌లో వున్న శానిటరీ వర్కర్స్ చాలా దూరము నుండి వస్తున్నారు. కావున వాళ్ళను మార్చి లోకల్‌లో వున్న వర్కర్స్‌ని కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**271/344-** **3**వ డివిజన్‌లో (ఐరన్ డంపర్స్) ఐరన్ డస్ట్ బిన్స్ క్రొత్తగా పది కేటాయించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

**272/345-** **3**వ డివిజన్‌లో గల సున్నపు బట్టీల ఏరియా నుండి లూర్దు నగర్ వరకు ప్రస్తుతము వున్న వాటర్ పైపు లైన్స్ అన్నీ లీకులు అగుచున్నవి. కావున పాత పైపు లైనులు అన్నీ మార్చి కొత్త పైపు లైన్లు వేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీ అడపా శేషగిరి, 22వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

273/346 -22వ డివిజన్‌లో కర్మలు చేసుకొనుటకు తగు సదుపాయములు లేవు. కావున ఈ డివిజన్‌లోని కాల్వగట్టు ప్రాంతము నందు కర్మల్ భవనము నిర్మించవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

274/347- 22వ డివిజన్ నందు గల ఎ.పి.ఎస్.ఆర్.యం. హైస్కూలు నందు నిర్మించబడుచున్న సెంట్రల్ వాటర్ రిజర్వాయరు (వాటర్ పంపు) అది నిర్మాణములోనే వుంది. దీని కారణముగా హైస్కూలునకు ఆనుకొని వున్న మెయిన్ రోడ్డు మరియు ఆ చుట్టూ వున్న ఇళ్ళకి ప్రమాదం సంభవించే పరిస్థితి వున్నది. కావున ఈ నిర్మాణానికి ఇంకా ఎంత టైం పడుతుంది, అసలు కార్పొరేషన్ వారు ఇచ్చిన టైం ఎంత, అది త్వరితగతిన పూర్తి అయ్యే మార్గం వుందా. అది త్వరితగతిన పూర్తి చేయమని ప్రతిపాదించుచున్నాను.

275/348 - 22వ డివిజన్ నందు గల ఎ.పి.ఎస్.ఆర్.యం. హైస్కూలు నందు ఒక ప్రక్క డివిజన్ ప్రజలకు ఉపయోగపడే విధంగా ''జిమ్'' ఏర్పాటు చేయవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

శ్రీమతి మాలికా బేగం, 40వ వార్డు మెంబర్ గారి ప్రతిపాదనలు:-

276/349- 40వ డివిజన్ నందు గల ''కాయగూరల మార్కెట్టు'' వ్యాపారస్థుల సంస్థలు చెత్తా చెదారమును, వ్యాపార సంస్థలే డంపింగ్ ప్రాంతమునకు తరలించాలనే ఆజ్ఞలను అధికారులు జారీ చేయడం సమంజసమైన విషయము కాదు. కావున దీనిపై సమగ్రముగా చర్చించి చర్యలు తీసుకొనవలసినదిగా ప్రతిపాదించుచున్నాను.

ది.27-10-2005 గురువారము ఉదయము గం.10.30 ని॥ లకు జరుగు సాధారణ సర్వ సభ్య సమావేశములో కమీషనరు గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశము

277/350- విజయవాడ నగరపాలక సంస్థకు అన్వయించబడిన హైదరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ చట్టములోని సెక్షన్-8(ఎ) చదవటమైనది. సదరు సెక్షన్ ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు గల 59 వార్డుల నుండి 5 వార్డు కమిటీలు స్థాపించవలసి యున్నది. ప్రతి వార్డు కమిటీ 10 వార్డులకు తగ్గకుండా భౌగోళిక పరిస్థితులను బట్టి సాధ్యమైనంత వరకు వరుస క్రమముగా యుండవలయును. ది.18-03-1995వ తేది గల జి.ఓ. ఎం.యస్. నెం.142 ఎం.ఏ., లో మున్సిపల్ కార్పొరేషన్ వార్డు కమిటీల స్థాపన, ఛైర్‌పర్సన్ ఎన్నిక అధికారములు మరియు విధులు రూల్సు 1995లో జారీ చేసియున్నారు.

సెక్షన్ 8(ఎ) ప్రకారము జి.ఓ. నెం.142లోని రూల్సు ప్రకారము విజయవాడ నగరపాలక సంస్థకు నగర భౌగోళిక పరిస్థితులనుబట్టి వార్డులు వరుస క్రమముగా ఈ క్రింది విధముగా 5 వార్డు కమిటీలను ప్రతిపాదించడమైనది.

| | | |
|---|---|---|
| వార్డు కమిటీ నెం.1 | - | 1 నుండి 12 వార్డులు (12) |
| వార్డు కమిటీ నెం.2 | - | 13 నుండి 24 వార్డులు (12) |
| వార్డు కమిటీ నెం.3 | - | 25 నుండి 36 వార్డులు (12) |
| వార్డు కమిటీ నెం.4 | - | 37 నుండి 48 వార్డులు (12) |
| వార్డు కమిటీ నెం.5 | - | 49 నుండి 59 వార్డులు (11) |

జి.ఓ. యం.ఎస్. నెం.142లో రూలు 3లో నిర్దేశించిన ప్రకారము సదరు వార్డు కమిటీల ప్రతిపాదనలు కార్పొరేషన్ ద్వారా ప్రభుత్వము వారి అనుమతికి పంపవలసియున్నది. కాన పైన తెల్పిన ప్రకారము వార్డు కమిటీల (5) ప్రతిపాదనను ఆమోదించి, ప్రభుత్వము వారికి పంపుటకు కౌన్సిల్ వారి ఆమోదము కోరిన ఆఫీసు సూచన చదవటమైనది. (ఆర్.సి.యమ్.1-51080/2005).

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

విజయవాడ నగరపాలక సంస్థకు అనువర్తించబడిన 1955 హైదరాబాద్ మున్సిపల్ కార్పోరేషన్ చట్టములోని సెక్షన్-88 (కె) ననుసరించి కమీషనర్ గారిచే ప్రవేశపెట్టబడిన అదనపు అంశములు

278/351 - విజయవాడ నగరపాలక సంస్థ పరిధిలో గల 19వ డివిజన్ మున్సిపల్ కాలనీ కస్తూరి బాయి పేటలో 11 మంది అలాటీలు స్థలము ఖరీదు చెల్లించి రిజిస్ట్రేషను కోరియున్నారు. అందుగల టెన్‌మెంట్స్ అన్నియు 1977వ సంవత్సరములో నగరపాలక సంస్థచే నిర్మించబడియున్నవి. సదరు ఒక్కొక్క ఇంటి నిర్మాణమునకు అయిన ఖర్చు రూ.6844/- లు, స్థలము ఖరీదు చెల్లించని వారి వద్ద నుండి స్థలము ఖరీదు మరియు సదరు ఇంటి అద్దెలు యీ రోజు వరకు అలాటీల నుండి వసూలు చేయుటకుగాను కౌన్సిలు వారి ఆమోదము కోరుచున్న ఆఫీసు సూచన ఆమోదమునకు యుంచడమైనది.
(G2-24578/2004)

279/352 - కమీషనరు మరియు డైరెక్టర్ ఆఫ్ మునిసిపల్ ఎడ్మినిస్ట్రేషన్ వారు లేఖ నెం.21034/2004/ MSU, తేది. 20-08-2005 నందు ఈ విధముగా తెలిపియున్నారు.

మన రాష్ట్రములో ఈ సంవత్సరములో అధిక వర్షపాతం వలన పురపాలక సంఘాలు / నగరపాలక సంస్థలలో సరియైన డ్రైనేజి వ్యవస్థ లేకపోవుటచే వర్షపు నీరు రోడ్లపై కుంగి పొర్లుచున్నది. ఈ డ్రైనేజి వ్యవస్థను బాగుచేయకపోతే భవిష్యత్తులో ఈ పరిస్థితి మరింత విషమిస్తుందని తెలపినారు. ఈ సమస్యను అధగమించాలంటే పురపాలక సంఘాలు/ నగరపాలక సంస్థలలో స్టార్మ్ వాటర్ డ్రయిన్స్ మరియు భూగర్భ డ్రయిన్ వ్యవస్థను మెరుగుపరచి దీనితో పాటు మంచినీటి వ్యవస్థను కూడా మెరుగుపరచాలి అని కోరినారు. గౌరవనీయులైన రాష్ట్ర ముఖ్యమంత్రిగారు కూడా ఈ విషయముపై సమీక్ష జరిపి పురపాలక సంఘములలో డ్రైనేజి మరియు మంచినీటి పథకములు కోసం సమగ్రమైన అంచనాలు తయారుచేయమని ఆదేశించినారు.

ఈ పథకములను A.P.U.R.M.S. ప్రాజెక్టు ఫేజ్-2 క్రింద పురపాలక సంఘాలు / నగరపాలక సంస్థలకు మంజూరు చేయుటకు వీలగునని తెలిపినారు. అందుపై విజయవాడ నగరపాలక సంస్థ నందు డ్రైనేజి మరియు మంచి నీటి వ్యవస్థలను మెరుగు పరచుటకు సంబంధిత పనులు చేపట్టుటకు ఈ క్రింది తెలిపిన విధముగా సొమ్ము కావలసి వచ్చును.

| | | | |
|---|---|---|---|
| 1. | స్టార్మ్ వాటర్ డ్రయిన్స్ | - | రూ.4108.00 లక్షలు. |
| 2. | మంచి నీటి పథకము | - | రూ.3082.00 లక్షలు |
| 3. | భూగర్భ డ్రైనేజి | - | రూ.3564.00 లక్షలు |
| | మొత్తం | - | రూ.10754.00 లక్షలు |

పై వ్యవస్థలను మెరుగు పరచుటకు ప్రభుత్వం వారిని రూ.10754.00 లక్షలు A.P.U.R.M.S ప్రాజెక్టు ఫేజ్-2 పథకము ద్వారా విజయవాడ నగరపాలక సంస్థకు మంజూరు చేయవలసినదిగా కోరుచూ ఆఫీసు వారి సూచనను చదవడమైనది.
(S.E.16165/2005)

280/353 - కృష్ణాజిల్లా విద్యా శాఖ అధికారి, మచిలీపట్నం వారు తమ లేఖ ఆర్.సి.నెం.1 (A6)/ D-62002, తేది.1-03-2005 లేఖ ద్వారా చిలకలపూడిలో గల ఎ.యు.పి.ఎయిడెడ్ స్కూలులో అదనముగా వున్న టీచరులను ప్రభుత్వ ఉత్తర్వులు జి.వో.ఆర్.టి.1131, తేది.18-10-2004 మరియు డైరెక్టరు, స్కూల్ ఎడ్యూకేషను వారి ప్రొసీడింగ్స్ నెం.95/B1-2/04, తేది.10-12-2004 జిల్లాలోని లోకల్ బాడి స్కూలులకు బదిలీ చేయుటకు నిర్ణయించి సదరు స్కూలులో ఎస్.జి.టి.గా పనిచేస్తున్న శ్రీమతి సి.బి.ఆర్. స్వరూపా గారిని పోస్టుతో సహా విజయవాడ నగరపాలక సంస్థకు బదిలీ చేయుటకు నిర్ణయించారనియు తెలుపుతూ ఈ విషయముపై తదుపరి చర్యను తీసుకొనవలసినదిగా కోరినారు.

సదరు లేఖను అనుసరించి డైరెక్టరు ఆఫ్ స్కూలు ఎడ్యూకేషనువారికి సదరు టీచరును పోస్టుతో విజయవాడ మునిసిపల్ కార్పోరేషన్‌లో విలీనము చేయుటకు ప్రభుత్వము వారి నియమ నిబంధనలను తెలుపవలసినదిగా ఈ ఆఫీసు వారి లేఖ తేది.14-03-2005 ద్వారా కోరడమైనది.

ఈ లేఖపై డైరెక్టరు ఆఫ్ స్కూలు ఎడ్యూకేషను వారు, ప్రభుత్వము సదరు టీచరులను లోకల్ బాడి స్కూలులకు బదిలీ చేయుటకు అనుమతిని జారీ చేసిందనియు సదరు స్కూలులో పని చేసిన శ్రీమతి సి.బి.ఆర్.స్వరూపా, సెకండరి గ్రేడ్ టీచరును ఈ కార్పోరేషనులో విలీనము చేసుకొను విషయముపై తగు నిర్ణయము తీసుకొని కృష్ణాజిల్లా విద్యాశాఖాధికారికి తెలియచేయవలసినదిగా కోరియున్నారు.

సదరు విషయముపై కార్పోరేషను వారి నిర్ణయమును కోరగా, వారు తమ తీర్మానము నెం.3/16, తేది.30-6-2005 ద్వారా ఈ ప్రతిపాదనను తిరస్కరించియున్నారు. జి.వోను అనుసరించి సదరు స్కూలులో గల మిగిలిన టీచరులను వేరు వేరు స్కూలులో విలీనము చేసియున్నట్లుగా తెలియవచ్చినది.

కావున, సి.ఆర్.సి.నెం.3/16, తేది.30-6-2005 ద్వారా తిరిస్కరించబడిన ఆఫీసు వారి సూచనను పున: పరిశీలించవలసినదిగా కోరుతూ కార్పోరేషను వారికి వ్రాయబడిన ఆఫీసు సూచనపై తగు నిర్ణయము చేయవలసినదిగా కోరుతూ సదరు సూచనను చదవడమైనది.

(Rc.No.K3-30742/2005)

సెక్రటరీ ఇన్‌ఛార్జి, 27/10/1

విజయవాడ నగరపాలక సంస్థ.

దీ.27-10-2005 గురువారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన
విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సంతాప తీర్మానములు :-

1) ఈ మధ్య కాలములో ఆంధ్రప్రదేశ్ నందు వరద ముంపునకు గురియై మరణించిన వారి ఆత్మ శాంతించాలని కోరుచూ మరియు వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని ఈ కౌన్సిల్ తెలియపర్చుచున్నది.



2) 1987- 1992 మధ్య కాలము నందు కార్పొరేటర్‌గా శ్రీ మంగపట్ల సత్యనారాయణ రాజు గారి అకాల మరణానికి ఈ కౌన్సిల్ వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియపర్చుచున్నది.

1/74 - ప్రశ్నలు - జవాబులు

2/75 - రికార్డు చేయుచూ ప్రభుత్వ ఉత్తర్వులు అమలుపర్చుటకు తీర్మానించడమైనది.

3/76, 75/148, 138/211- ఈ అంశముపై ఇంతకు క్రితము పిలచిన టెండర్స్‌ను నిలుపుదల చేయవలసినదిగా తీర్మానిస్తూ, ప్రజలకు మెరుగైన సౌకర్యములు కల్పించేందుకుగాను తగిన సూచనలు చేయుటకు ఈ క్రింది సభ్యులతో అడ్‌హక్ కమిటీని నియమించటమైనది : మేయరు గారు కన్వీనరుగా; డిప్యూటీ మేయరు, అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లు మరియు శ్రీ సామంతపూడి నరసరాజు, శ్రీ వెంకట సత్యన్నారాయణ, శ్రీ దోనేపూడి కాశీనాథ్, శ్రీ దోనేపూడి శంకర్, శ్రీమతి అన్నే ప్రసన్న, శ్రీ మీసాల రాజేశ్వర రావు, శ్రీ మహదేవు అప్పాజీ రావు గార్లను మెంబర్లుగా నియమించడమైనది.

4/77, 44/117, 111/184- ఏ విధమైనటువంటి 'రుసుము' వసూలు చేయకుండా ఇంటింటికీ తిరిగి చెత్తను సేకరించుటకు తగు ఏర్పాట్లు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

5/78 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

6/79 - ప్రతిపాదనను ఉపసంహరించుకొనడమైనదని తీర్మానించడమైనది.

7/80 - రాష్ట్ర ప్రభుత్వం పేద ప్రజలకు రూ.1200/-లకు మంచినీటి కనెక్షన్ పథకంను ఎటువంటి జాప్యం చేయకుండా రణదీవె నగర్ వాసులకు నిబంధనల ప్రకారం తక్షణమే మంచినీటి కనెక్షన్ ఇచ్చుటకు అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

8/81 - ట్రాన్స్‌కో వారిని వెంటనే తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

9/82 - ప్రతిపాదన ఆమోదించడమైనది.

10/83 - వాంబే కాలనీలో ఇండ్ల నిర్మాణంలో నాణ్యత లోపించినటువంటి వాటిని గుర్తించి తగు రిపేర్లు చేయవలసినదిగా ఎ.పి. హౌసింగ్ కార్పొరేషన్ వారిని కోరుతూ తీర్మానించడమైనది.

11/84 - 2005-2006 ఆర్థిక సంవత్సరములో రూపొందించనటువంటి బడ్జెట్‌లో 50 డివిజన్‌లకు కార్పొరేటర్స్ చూపించినటువంటి అభివృద్ధి పనులకు 13 కోట్ల 10 లక్షలు కేటాయించుట జరిగినది.

ప్రస్తుతం నగరంలో 59 డివిజన్‌లు వున్నందు వలన ఈ ఆర్థిక సంవత్సరములో మిగిలిన షుమారు 5 మాసములకు ప్రతి డివిజన్‌కు 20 లక్షల రూపాయల చొప్పున కేటాయించుచూ ఈ మొత్తమును ఆ డివిజన్ కార్పొరేటర్లు సూచించిన అభివృద్ధి పనులకు వినియోగించ వలసినదిగా తీర్మానించడమైనది.

**12/85** – నగరములో వివిధ ప్రాంతములలో పబ్లిక్ కుళాయిల తొలగింపును నిలుపుదల చేయవలసినది గాను, తొలగించిన ప్రాంతములో మురికివాడలు పేద వర్గాలు నివసిస్తున్న ప్రాంతాలలో పునరుద్ధరించుటకు నిర్ణయించుచూ తీర్మానించడమైనది.



**13/86, 26/99, 30/103, 33/106, 41/114, 55/128, 78/151, 92/165, 151/224, 165/238, 166/239, 208/281, 228/301, 231/304, 235/308, 246/319, 258/331, 259/332, 263/336** –
త్రాగు నీటి కొరత నివారించుటకు ప్రతి డివిజన్‌లో అవసరమున్నచోట 2 నుంచి 5 పబ్లిక్ కుళాయిలు ఏర్పాటు చేయవలసినదిగాను, మంచినీటి సరఫరాలేని ప్రాంతములో '2' బోరు పంపులు వేయుటకు నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**14/87** – బుడమేరు వరదల వలన దెబ్బతిన్న రోడ్లను వెంటనే మరమ్మత్తులు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**15/88** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**16/89** – సదరు ప్రాంతములలో ''భూగర్భ డ్రైనేజి నిర్మాణము'' నకు ప్రాజెక్టు రిపోర్టును వీలైనంత త్వరగా తయారుచేసి సభ ముందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**17/90, 27/100** – నగరంలో పాడైపోయిన బోర్లకు మరమ్మత్తులు చేయవలసినదిగా రిపేరుకు వీలులేని చోట బోర్లు వేయవలసినదిగా తీర్మానించడమైనది.

**18/91** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**19/92** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**20/93** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**21/94** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**22/95** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**23/96** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**24/97** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**25/98** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**28/101** – తక్షణమే అధికారులు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**29/102 –** ఈ అంశముపై తగు చర్యలు తీసుకోవలసినదిగా ఎ.పి. ట్రాన్స్‌కో వారిని కోరుతూ తీర్మానించడమైనది.

**31/104 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**32/105 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**34/107 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.



**35/108 –** గతంలో వున్నటువంటి కుట్టు మిషన్ల శిక్షణా కేంద్రములను పునరుద్ధరించుటకు, సదరు శిక్షణా కేంద్రాలులేని డివిజన్‌లలో క్రొత్తగా ఏర్పాటు చేయుటకు తగు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

**36/109 –** ఐ.సి.డి.యస్. ప్రాజెక్టు వారిని తగు చర్యలు తీసుకోవలసినదిగా కోరుచూ తీర్మానించడమైనది.

**37/110 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**38/111 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**39/112 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**40/113 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**42/115 –** విజయవాడ నగరపాలక సంస్థలో గల డ్రైనేజి పంపింగ్ స్టేషన్ల యందు శక్తివంతమైన మోటార్లు అమర్చవలసినదిగా తీర్మానించడమైనది.

**43/116 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**45/118 –** ప్రజా ఇబ్బందులు గమనించి కృష్ణా బ్యారేజ్‌పై లైటు వెహికల్స్‌ను తిరుగుటకు అనుమతించిన ప్రభుత్వ నిర్ణయమునకు ధన్యవాదములు తెలియజేస్తూ, ఈ అంశముపై మరో తీర్మానము అవసరములేదని నిర్ణయిస్తూ తీర్మానించడమైనది.

**46/119 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**47/120, 67/140 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**48/121 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**49/122, –** వ్యక్తిగతమైనటువంటి గృహ నివాసములకు మీటర్లు బిగించే విధానమును విడనాడాలని తీర్మానించడమైనది.

**50/123 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**51/124 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**52/125** – డివిజన్ బడ్జెట్ నుండి సదరు పనులు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**53/126** – డివిజన్ బడ్జెట్ నుండి సదరు పనులు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**54/127** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

:: 5 ::

**56/129, 81/154, 91/164, 152/225, 171/244, 248/321** –
59 డివిజన్లలో ప్రజా అవసరములను దృష్టి నందుంచుకొని **'5'** ఎస్.వి. ల్యాంపులు ఏర్పాటు చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**57/130** – ఆమోదించుతూ తక్షణ చర్యలు చేపట్టవలసినదిగా అవసరమైన యెడల రాష్ట్ర ప్రభుత్వ అనుమతి కొరకు పంపవలసినదిగా నిర్ణయిస్తూ, నగరంలో సీలింగ్ భూములలో సొసైటీలుగా ఏర్పడి ఇళ్ళు నిర్మించుకొని వున్న వారి నుండి ఫీజు వసూలు చేసిన ఇళ్ళకు కూడా రిజిస్ట్రేషన్ చేయాలని తీర్మానించడమైనది.

**58/131** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**59/132** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**60/133** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**61/134** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**62/135** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**63/136** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**64/137** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**65/138** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**66/139** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**67/140** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**68/141** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**69/142, 96/169** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

సభ్యుల ఆమోదముతో సభాధ్యక్షుల వారు సభను
ది.**28-10-2005** శుక్రవారము ఉదయము గం.**10.30**ని॥లకు వాయిదా వేసినారు.

★★★

దిి.27-10-2005 గురువారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన సాధారణ సర్వ సభ్య సమావేశము వాయిదా అనంతరము, దిి.28-10-2005 శుక్రవారము ఉదయము గం.10.30 ని॥లకు జరిగిన విజయవాడ నగరపాలక సంస్థ సాధారణ సర్వ సభ్య సమావేశపు ప్రొసీడింగ్స్

సభ్యుల హాజరు

1. శ్రీమతి తాడి శకుంతల, మేయరు మరియు సభాధ్యక్షులు
2. శ్రీ చెరుకూరి కృష్ణకుమార్, డిప్యూటీ మేయరు
3. శ్రీ వెంకట సత్యన్నారాయణ
4. శ్రీ ముసునూరి సుబ్బారావు
5. శ్రీ కలపాల అంబేద్కర్
6. శ్రీమతి అన్నే ప్రసన్న
7. శ్రీ ఇజ్జాడ అప్పలనాయుడు
8. శ్రీమతి నల్లూరు ఉషారాణి
9. శ్రీమతి కోనేరు రమాదేవి
10. శ్రీ పొట్లూరి శివ సాయి ప్రసాద్
11. శ్రీ రామాయణపు శ్రీనివాస రావు
12. శ్రీ నడకుదిటి సుబ్బరాజు
13. శ్రీమతి కోగంటి విమలకుమారి
14. శ్రీ ఉమ్మడిశెట్టి బహదూర్
15. శ్రీ బొడ్డు అప్పలనాయుడు
16. శ్రీ దాసరి దాస్ ప్రకాష్
17. శ్రీ మాగంటి వెంకట నరసింహరావు
18. శ్రీ సిరిపురపు ఫిలిప్స్ గ్రిటన్
19. శ్రీమతి కాజ సరోజ
20. శ్రీమతి ఆఫ్రీన్ సుల్తానా
21. శ్రీమతి ముత్తంశెట్టి వెంకట రత్న బిందు
22. శ్రీ అడపా శేషగిరి
23. శ్రీ దోనేపూడి కాశీనాథ్
24. శ్రీ కోరాడ రామ్మోహన రావు
25. శ్రీ బుద్దా జగన్నాధం
26. శ్రీ యలకల చలపతి రావు
27. శ్రీ ఖాదర్
28. శ్రీ పత్తి నాగేశ్వర రావు
29. శ్రీ గుమ్మడిదల కోటేశ్వర రావు
30. శ్రీ తాజ్‌నోత్ దాసు
31. శ్రీ ధూళిపూడి వెంకట రమణ బాబు
32. శ్రీమతి కోళ్ల సుధారాణి
33. శ్రీ షేక్ కరిముల్లా
34. శ్రీమతి సుఖమంచి శైలజ
35. శ్రీమతి చిలకా సలోమి
36. శ్రీమతి చెన్నూరి సుభాషిణి
37. శ్రీ బోయ సత్యబాబు
38. శ్రీ మహదేవు అప్పాజీరావు
39. శ్రీ నూకల నాగేశ్వర రావు
40. శ్రీమతి మల్లికా బేగం
41. శ్రీమతి దుట్టా వెంకట మహాలక్ష్మి
42. శ్రీ కునుకు రాజశేఖర్
43. శ్రీమతి వీరమాచినేని లలిత
44. శ్రీ పూనూరు గౌతమ్ రెడ్డి
45. శ్రీమతి పిల్లి లక్ష్మి తులసి
46. శ్రీ సామంతపూడి నరసరాజు
47. శ్రీమతి తాడికొండ దుర్గా వెంకట నాగలక్ష్మి
48. శ్రీ మీసాల రాజేశ్వర రావు
49. శ్రీ దోనేపూడి శంకర్
50. శ్రీ ఆకుల వెంకట కిరణ్ కుమార్
51. శ్రీ శిష్ట్లా రామలింగ మూర్తి
52. శ్రీ ఎరుబోతు రమణారావు
53. శ్రీమతి పెన్మత్స దుర్గా భవాని
54. శ్రీ గోగుల రమణారావు
55. శ్రీ భీమిరెడ్డి శివ వెంకట జానారెడ్డి
56. శ్రీమతి వీర్ల వరలక్ష్మి
57. శ్రీమతి మురిపాల సత్యవతి
58. శ్రీమతి కొప్పురపు శ్రీదేవి

సభకు మేయరు శ్రీమతి తాడి శకుంతల గారు అధ్యక్షత వహించిరి.

**70/143** – ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**71/144** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**72/145** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.



**73/146** – ఆఫీసు వారి రిమార్కులతో తదుపరి సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**74/147** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**76/149** – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

**77/150** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**79/152** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**80/153** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**82/155, 95/168** – ఈ అంశముపై తగు చర్యలు తీసుకొనవలసినదిగా రాష్ట్ర ప్రభుత్వము వారిని కోరుతూ తీర్మానించడమైనది.

**83/156** – ప్రతిపాదన ఆమోదించడమైనది.

**84/157** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**85/158** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**86/159** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**87/160** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**88/161** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**89/162** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**90/163** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**93/166** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**94/167** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

పై అంశము నందు సి.పి.ఐ.(యం) సభ్యులు సభ నుండి వాకౌట్ చేసినారు, చర్చ ముగియక ముందే తిరిగి సభలో పాల్గొన్నారు.

97/170 – ఆఫీసు వారి రిమార్క్సులు కోరుతూ తీర్మానించడమైనది.

98/171 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

99/172 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

100/173 – ప్రతిపాదన ఆమోదించడమైనది.



101/174 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

102/175 – ''సమాచార చట్టము-2005''ను కార్పొరేషన్ లో అమలుపర్చుటకు చర్యలు తీసుకోవలసినదిగా తీర్మానించడమైనది.

103/176 – మంచినీటి సరఫరా సరిగా లేకపోవుట వలన నగరములో చాలా ప్రాంతాల్లో మోటార్లు ఉపయోగించుట జరుగుతుంది, మంచినీటి సరఫరా మెరుగుపర్చుటకు తగు చర్యలు అధికార్లు చేపట్టాలని కోరుతూ తీర్మానించడమైనది.

104/177– ఆఫీసు వారి రిమార్క్సులు కోరడమైనది.

105/178 – ఆఫీసు వారి రిమార్క్సులు కోరడమైనది.

106/179 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

107/180 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

108/181 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

109/182 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

110/183 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

112/185 – ఆఫీసు వారి రిమార్క్సులు కోరుతూ తీర్మానించడమైనది.

113/186 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

114/187 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

115/188 – ఆఫీసు వారి రిమార్క్సులు కోరుతూ తీర్మానించడమైనది.

116/189 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

117/190 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

118/191 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

119/192 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

120/193 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

121/194 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.



122/195 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

123/196 – ముఖ్యమైన రోడ్ల కూడలిలో ఎం.వి. ల్యాంపులు వేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

124/197 – ముఖ్యమైన రోడ్ల కూడలిలో ఎం.వి. ల్యాంపులు వేయుటకు తగు చర్యలు తీసుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

125/198 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనులు పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

126/199 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

127/200 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

128/201 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

129/202 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

130/203 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

131/204 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

132/205 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

133/206 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

134/207 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

135/208 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

136/209 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

137/210 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

139/212 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

140/213 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

141/214 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

142/215 – ప్రతిపాదనను ఆమోదించడమైనది.

:: 10 ::

143/216 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

144/217 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

145/218 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

146/219 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

147/220 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

148/221 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

149/222 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

150/223 – వెంటనే అసంపూర్తి నిర్మాణాలను తొలగించి 'ఆర్ అండ్ బి' వారికి ఆ స్థలాన్ని స్వాధీనపర్చి, రోడ్డు నిర్మాణం చేయవలసినదిగా తీర్మానించడమైనది.

సదరు తీర్మానం నకలును మున్సిపల్ మంత్రివర్యులకు, ఆర్. అండ్ బి. మంత్రి వర్యులకు, చీఫ్ సెక్రటరీ గారికి, ఆర్. అండ్ బి సెక్రటరీ గారికి, మున్సిపల్ సెక్రటరీ గారికి, క్రిష్ణా జిల్లా కలెక్టర్ గారికి, పోలీసు కమీషనర్ మొ॥ వారికి పంపవలసినదిగా కోరడమైనది.

153/226 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

154/227 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

155/228 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

156/229 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

157/230 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

158/231 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

159/232 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

160/233 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

161/234 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

162/235 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

163/236 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

164/237 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.



165/238 – 13వ అంశములో చర్చించడమైనది.

166/239 – 13వ అంశములో చర్చించడమైనది.

167/240 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

168/241 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

169/242 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

170/243 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

171/244 – 56వ అంశములో చర్చించటమైనది.

172/245 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

173/246 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

174/247 – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

175/248 – మరుగుదొడ్లు తొలగించుటకు నిర్ణయించుచూ రీడింగ్ రూము నిర్మాణం వార్డు బడ్జెట్ నుండి కేటాయించుచూ తీర్మానించడమైనది.

176/249 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

177/250 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

178/251 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

179/252 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

180/253 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

181/254 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

182/255 –వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

183/256 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

184/257 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

185/258– ప్రతిపాదన ఆమోదించడమైనది.



186/259 – ప్రజల అవసరాలను దృష్టిలో వుంచుకొని ట్రాఫిక్‌నకు అంతరాయం లేకుండా మూత్రశాలను వార్డు బడ్జెట్ నుండి నిర్మించవలసినదిగా తీర్మానించడమైనది.

187/260 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

188/261 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

189/262 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

190/263 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

191/264 – ఈ అంశముపై తీర్మానము అవసరములేదని భావించడమైనది.

192/265 – ఈ అంశముపై సమగ్రమైన రిపోర్టు తయారుచేసి ఆఫీసువారిని ''స్థాయి సంఘ'' సమావేశమందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

193/266 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

194/267 – ప్రతిపాదన ఆమోదించుచూ మేయరుగారు కన్వీనరుగా, డిప్యూటీ మేయరు గారు మరియు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో ఒక అడ్‌హక్ కమిటీ వేయుటకు తీర్మానించడమైనది.

195/268 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

196/269 – పూర్తి సమాచారముతో ఆఫీసు వారిని తదుపరి సమావేశము నందు వుంచవలసినదిగా తీర్మానించడమైనది.

197/270 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

198/271 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

199/272 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

200/273 – ప్రతిపాదన ఆమోదించడమైనది.

201/274 – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

202/275 – మంచినీరు కలుషితం కాకుండా తగు చర్యలు వెంటనే చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**203/276 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**204/277 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**205/278 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.



**206/279 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**207/280 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**208/281 – 13**వ అంశములో చర్చించుటమైనది.

**209/282 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**210/283 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**211/284 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**212/285 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**213/286–** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**214/287 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**215/288 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**216/289 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**217/290 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**218/291 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**219/292 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**220/293 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**221/294 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**222/295 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**223/296 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**224/297 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**225/298 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**226/299 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.



**227/300 – 1**వ పనిని ఆమోదించుచూ, **2, 3, 4, 5**వ పనులను వార్డు బడ్జెట్ నుండి చేపట్టవలసినదిగా తీర్మానించడమైనది.

**228/301 – 13**వ అంశములో చర్చించటమైనది.

**229/302 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**230/303 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**231/304 – 13**వ అంశములో చర్చించడమైనది.

**232/305 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**233/306 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**234/307 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**235/308 – 13**వ అంశములో చర్చించడమైనది.

**236/309 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**237/310 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**238/311 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**239/312 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**240/313 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**241/314 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**242/315 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**243/316 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**244/317 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**245/318 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**246/319 – 13**వ అంశములో చర్చించటమైనది.

**247/320 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.



**248/321 – 56**వ అంశములో చర్చించడమైనది.

**249/322 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**250/323 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**251/324 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**252/325 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**253/326 –** రిపేర్లు నిమిత్తం ఋణం మంజూరుచేసే అవకాశం లేకపోవుట వలన ఈ ప్రతిపాదన తిరస్కరించడమైనది.

**254/327 –** ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**255/328 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**256/329 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**257/330 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**258/331 – 13**వ అంశములో చర్చించటమైనది.

**259/332 – 13**వ అంశములో చర్చించటమైనది.

**260/333 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**261/334 –** వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**262/335 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**263/336 – 13**వ అంశములో చర్చించటమైనది.

**264/337 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**265/338 –** ప్రతిపాదన ఆమోదించడమైనది.

**266/339** – 3వ అంశములో నియమించిన అడ్‌హక్ కమిటీతో చర్చించవలసినదిగా తీర్మానించడమైనది.

**267/340** – వార్డు బడ్జెట్ నుండి సదరు పనిని పూర్తి చేయవలసినదిగా తీర్మానించడమైనది.

**268/341** – 1వ పని నిమిత్తం ఆఫీసు రిమార్కులు కోరుతూ 2, 3, 4, 5, 6, 7వ పనులను
వార్డు బడ్జెట్ నుండి పూర్తి చేయవలసినదిగా 8వ పనిని ఆమోదించుచూ తీర్మానించడమైనది.



**269/342** – ప్రతిపాదనను ఉపసంహరించుకొనవలసినదిగా తీర్మానించడమైనది.

**270/343** – శానిటేషన్ సక్రమముగా నిర్వహించుటకు స్థానికముగా వున్నటువంటి వర్కర్సనకు
ప్రాధాన్యత ఇవ్వవలసినదిగా తీర్మానించడమైనది.

**271/344** – అవసరమైనచోట డస్ట్ బిన్స్ ఏర్పాటు చేయవలసినదిగా అధికారులను కోరుతూ
తీర్మానించడమైనది.

**272/345** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**273/346** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.
**274/347** – ప్రతిపాదన ఆమోదించడమైనది.
**275/348** – ఆఫీసు వారి రిమార్కులు కోరుతూ తీర్మానించడమైనది.

**276/349** – నగరపాలక సంస్థ నందలి వాణిజ్య సముదాయములలో లీజుదారులు కార్పొరేషన్ నిర్ణయించిన గుడ్‌విల్ మరియు అద్దెలు సక్రమముగా చెల్లిస్తున్నందువలన వారికి తగు సౌకర్యము కల్పించవలసిన బాధ్యత నగరపాలక సంస్థపై వున్నది. అలా కాకుండా సదరు మార్కెట్టు ప్రాంగణముల యందు చెత్తను 'వ్యాపారస్థులే తొలగించాలనే నిర్ణయము' సమంజసము కాదు.
ఈ అంశముపై చర్చించి తగు నిర్ణయము తీసుకొనుటకు మేయరు, డిప్యూటీ మేయరు అన్ని పార్టీల ఫ్లోర్ లీడర్లతో మరియు వ్యాపార వర్గాలతో సమావేశము ఏర్పాటుచేసి చర్చించుటకు మరియు ఆ తీర్మానాన్ని తదుపరి కౌన్సిల్ సమావేశమునందుంచవలసినదిగా తీర్మానించడమైనది.

**277/350** – ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.
**278/351** – పరిశీలనార్థము వాయిదా వేయడమైనది.
**279/352** – ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.
పై అంశముపై శ్రీ దోనేపూడి కాశీనాథ్ గారు తన అసమ్మతిని తెలియజేసినారు.

**280/353** – ప్రస్తుత సీనియారిటీ లిస్టులో అందరికంటే జూనియర్‌గా పరిగణించుచూ
ఆఫీసు సూచనను ఆమోదించడమైనది.

మేయరు గారి ప్రకటనతో సభ ముగిసినది.

(సం.) ఇ.అశోక్ మౌర్య,
సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.

(సం.) తాడి శకుంతల,
మేయరు మరియు సభాధ్యక్షులు,
విజయవాడ నగరపాలక సంస్థ.

//నకలు//

సెక్రటరీ ఇన్‌ఛార్జి,
విజయవాడ నగరపాలక సంస్థ.